www.manatelangana.news

Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 7 | సంచిక: 210 | ఆదివారం | 20 జనవరి, 2019

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 12 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00

అభివృద్ధి సంక్షేమాల్లో రాష్ట్రం నం.1

ఎన్నికల హామీల అమలుపై ప్రత్యేక దృష్టి పెడతాం

- మార్చి చివరికల్లా ప్రతి ఇంటికీ భగీరథ
- నిరుద్యోగభృతి అమలుకు చర్యలు తీసుకుంటున్నాం
- త్వరలో పెన్షన్ల పెంపు, 57ఏళ్ల నుంచి అమలు
- ప్రాజెక్టులకు రూ. 1.17లక్షల కోట్లు ఖర్చుపెడతాం
- 20,171 చెరువుల పునరుద్ధరణ జరిగింది
- సోలార్‌లో దేశంలోనే రెండో స్థానం
- రైతుబంధు రోల్‌మోడల్
- జిఎస్‌టి వసూళ్లలో మనమే టాప్
- టిఎస్ ఐపాస్‌తో 5,570 భారీ ఖాయిలా పరిశ్రమలు పునరుద్ధరించాం
- రాష్ట్రానికి రూ. 1,32,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- 8.37లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి
- చేనేతను ప్రోత్సహిస్తున్నాం
- బిసిల కోసం మరి 119 గురుకులాలు

ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ నరసింహన్



మన తెలంగాణ/హైదరాబాద్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల జీవితాల్లో మెరుగుదలను తీసుకువచ్చాయని గవర్నర్ ఇఎస్‌ఎల్ నరసింహన్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలనతో దేశంలోనే అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై తమ పెద్ద ఎత్తున విశ్వాసాన్ని ఓట్ల రూపంలో ప్రకటించారన్నారు. ఉభయ సభలనుద్దేశించి శనివారం చేసిన ప్రసంగంలో గవర్నర్‌పై విధంగా వ్యాఖ్యానించారు. ఎన్నికల హామీ మేరకు ఆసరా పెన్షన్‌లను రూ.2,016లకు, దివ్యాంగులకు రూ.3,016లకు పెంచనున్నట్లు గవర్నర్ తెలిపారు. వృద్ధాప్య పెన్షన్‌ను 57 సంవత్సరాలు నిండిన వారందరికీ అందించబోతున్నట్లు వివరించారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3,016 రూపాయల భృతి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సొంత స్థలం ఉన్న అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు అందించనున్నట్లు తెలిపారు. రైతులకు రూ. 1 లక్ష వరకున్న పంట రుణాలను మాఫీ చేస్తామన్నారు. రైతుబంధు సాయాన్ని ఏడాదికి రూ. 10వేలకు పెంచడమే కాకుండా రైతు సమన్వయ సమితి సభ్యులకు గౌరవ భృతి అందిస్తామన్నారు. చట్ట సభల్లో బిసిలకు 33 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం ప్రభుత్వం కృషి తరువాయి 6లో



బాటలు అద్దాల్లా



ప్రతి పంచాయతీకి తారు రోడ్లు

- 12,751 పంచాయతీలకు డాంబర్ రోడ్లు వేయాలి
- రోడ్లకు వెంటవెంటనే మరమ్మతులు
- ఇరుకు వంతెనలను వెడల్పు చేయాలి
- సమీక్షలో సిఎం ఆదేశాలు

మన తెలంగాణ/హైదరాబాద్

రాబోయే రెండేళ్లలో తెలంగాణలోని అన్ని రహదారులూ అద్దంలా మారాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత ప్రభుత్వం రహదారులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటైన పంచాయతీలతో సహా, రాష్ట్రంలోనే మొత్తం 12,751 తరువాయి 6లో

- ఫిబ్రవరి తొలి వారంలో ఆదివాసీ ఎంఎల్‌ఎలతో సిఎం భేటీ
- పోడు భూముల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం
- అభివృద్ధి ప్రణాళికకు రూపకల్పన



2

రైతుబంధు దీపస్తంభం

చిమ్మ చీకటిలో దారి చూపే లాంతరు, దేశానికే ఆదర్శం : అన్నాహజారే

మన తెలంగాణ/హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు పథకంతో రైతులకు మేలు జరుగుతుందని సామాజిక కార్యకర్త అన్నాహజారే పేర్కొన్నారు. 'గాంధేయమార్గంలో సుస్థిర అభివృద్ధి ఆవిష్కరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న 'అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు' హెచ్‌ఐసిసిలోని నోవాటెల్ హోటల్‌లో శనివారం జరిగింది. ఈ తరువాయి 6లో



జాగృతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సులో పాల్గొని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అన్నాహజారే

కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే

అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సులో భాగంగా జరిగిన వాక్‌దటాక్‌లో అసదుద్దీన్ ఒవైసీ

కష్టపడితేనే మహిళలు రాజకీయాల్లో రాణిస్తారు : కవిత



మన తెలంగాణ/హైదరాబాద్


జమ్మూ కాశ్మీర్ కూడా ఇండియాలో అంతర్భాగమేనని హైదరాబాద్ ఎంపి, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో 'గాంధేయ మార్గంలో సుస్థిర అభివృద్ధి ఆవిష్కరణలు' తరువాయి 6లో

2

రేపే మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

ముగిసిన ప్రచారం

కుంచెపోటు





మేకిన్ ఇండియాతో దేశ భద్రత

- గుజరాత్‌లో వజ్ర గన్స్‌యూనిట్‌ను ప్రారంభిస్తూ ప్రధాని

హజీరా: భారతదేశ రక్షణ పాటవ దిశలో కె – 9 వజ్ర స్వయం చలిత హోవిట్జర్ ట్యాంకర్ గన్స్ తయారీ మైలురాయి అని ప్రధాని నరేంద్ర మోడీ కొనియాడారు. శనివారం ప్ర ధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో లార్సన్ అండ్ టూబ్రో ప్రైవేటు సంస్థ కు చెందిన హోవిట్జర్ ట్యాంకర్ గన్స్ తయారీ విభాగానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ విభాగం పూర్తి స్థాయి ఆయుధ వ్యవస్థల నిర్మాణ కేంద్రంగా తరువాయి 6లో

అది ప్రజా వ్యతిరేక కూటమి - మోడీ

12

పిసిసి పదవి నుంచి ఉత్తమ్ వైదొలగాలి

పార్టీ ఓటమికి బాధ్యత వహించాలి

సర్వే సత్యనారాయణ డిమాండ్



2



మోడీ సర్కార్ హఠావో

గద్దె దించడమే లక్ష్యం : కలకత్తా ర్యాలీలో ప్రతిపక్ష నేతలు 12

జెఇఇ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

3

పార్లమెంటు ఎన్నికలపై కసరత్తు షురూ

- సిఎస్, డిజిపిలతో సిఇఒ రజత్ కుమార్ భేటీ
- 21 నుంచి మూడు రోజుల పాటు కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్సు

మన తెలంగాణ / హైదరాబాద్ : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపైనా, ఎన్నికల ఏర్పాట్లపైనా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, డిజిపి మహేందర్‌రెడ్డిలతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్ సచివాలయంలో శనివారం సాయంత్రం భేటీ అయ్యారు. అన్ని జిల్లాల్లో ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అవసరమైన యంత్రాంగం, ఎన్నికల సిబ్బంది లభ్యత, వివిధ పాఠ్యాంశాల వార్షిక పరీక్షలు, పోలీసు బలగాల అవసరం తదితరాలపై చర్చించారు. అన్ని జిల్లాల్లో పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టడంపై ఈ సమావేశంలో చర్చించిన అధికారులు అన్ని జిల్లాల అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి తగిన ఆదేశాలు ఇవ్వాలని నిర్ణయించారు. భేటీ అనంతరం సిఇఓ రజత్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై ఈ నెల 21, 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల కమిషనర్లు అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధానాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారని, ఆయా రాష్ట్రాల్లోని ఎన్నికల సన్నద్ధతపై వివరాలు తీసుకుంటారని, తెలంగాణకు సంబంధించిన వివరాలను తెలియజేయాల్సి ఉంటుందని, వాటిపైన సిఎస్, డిజిపిలతో చర్చించానని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం శాంతి భద్రతలు, ఎన్నికల విధులలో ఎంత మంది ఉద్యోగులు అవసరమవుతారు తదితర అంశాలను ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శాంతి భద్రతలపై సిఎస్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారని, పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఉద్యోగుల బదిలీలు జరిగాయని, పార్లమెంటు ఎన్నికలకు మళ్ళీ ఎన్నికల సిబ్బంది అవసరం ఉంటుందని, పోలీసు శాఖ నుంచి కూడా అదనపు బలగాలు అవసరం ఉంటాయని... ఈ అన్ని అంశాలపై సిఎస్, డిజిపిలతో చర్చించానని, ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్సు సందర్భంగా వీటిని వివరించి అదనపు బలగాలను కూడా అవసరాన్ని బట్టి అడుగుతామని వివరించారు. ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియ ప్రస్తుతం జరుగుతోందని, ఎన్నికల కమిషన్ తొలుత నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఈ నెల 25 వరకు గడువు ఉందని, కానీ తాము ఫిబ్రవరి4 వరకు ఆ గడువును పొడిగించాల్సిందిగా కోరామని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఇప్పటివరకు 13 లక్షల పై చిలుకు అభ్యంతరాలు, కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తులు వచ్చాయని ఒక ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు. ఇప్పటివరకు ఓటర్లకు 40 లక్షల పోస్టుకార్డులను రాశామని, పండుగ నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల కోసం గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ ఇంకా రాలేదని, దానికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

ఉత్తమ్ స్వచ్ఛందంగా తప్పుకో

సర్వే సత్యనారాయణ డిమాండ్



మన తెలంగాణ / హైదరాబాద్ : తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోడానికి కారణం రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి కారణమని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఓటమికి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక పైన కూడా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఆయన కొనసాగితే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ఓటమి తప్పదని వ్యాఖ్యానించారు. పార్టీ అధిష్టానం వెంటనే ఆయనను ఆ బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతగా మల్లు భట్టి విక్రమార్కను ఖరారు చేసిన సందర్భంగా సర్వే సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానించారు. సిఎల్‌పి ఎంపికపై పార్టీ అధిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయాన్ని తీసుకుందని అభిప్రాయపడ్డారు. సీనియర్ నాయకుడైన మల్లు భట్టి విక్రమార్క ఆ పదవికి అన్ని విధాలా అర్హులని, అప్పజెప్పిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారన్న నమ్మకం ఉందన్నారు. సిఎల్‌పి నేతగా ఆయనను ఎంపిక చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీనవర్గాలవారికి అండగా ఉంటుందని భరోసా కల్పించిందన్నారు. తెలంగాణ ఏర్పడితే సామాజిక న్యాయం లభించి సామాజిక తెలంగాణ ఆవిర్భవిస్తుందని ఆనాడు కాంగ్రెస్ హైకమాండ్‌కు నచ్చచెప్పి ఒప్పించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ గెలిచినట్లయితే దళిత వ్యక్తే ముఖ్యమంత్రి అయ్యి ఉండేవారని అన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి పార్టీని భ్రష్టు పట్టించారన్న వాస్తవాన్ని హైకమాండ్ గుర్తించినందువల్లనే సిఎల్‌పి నేతగా ఆయనకు బదులుగా మల్లు భట్టి విక్రమార్కను ఎంపిక చేసిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా పిసిసిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తాను ఓడిపోవడానికి కూడా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కారణమని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉన్న ఆర్‌సి కుంటియాపైనా, పిసిసి చీఫ్‌గా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపైనా తాను పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని, సిఎల్‌పిగా ఉత్తమ్‌ను ఎంపిక చేయకపోవడాన్ని చూస్తుంటే తాను చేసిన ఫిర్యాదుపై అధిష్టానం సానుకూలంగా స్పందించి ఉంటుందన్న అభిప్రాయం కలుగుతోందన్నారు. ఇప్పటికైనా ఉత్తమ్ నైతికంగా పిసిసి అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకుంటే మంచిదని సూచించారు.

గవర్నర్ ప్రసంగంపై కాంగ్రెస్ నేతల అసంతృప్తి

గవర్నర్ ప్రసంగంలో రానున్న కాలానికి ప్రభుత్వం చేయనున్న కార్యాచరణపై స్పష్టత లేదని, నిరుద్యోగులు ఎదురుచూస్తున్న ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లకు నిర్దిష్ట గడువు అంశం లేదని కాంగ్రెస్ శాసనసభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో కొత్తదనమేదీ లేదని, బహిరంగ సభలో మాట్లాడినట్లుగా ఉందని, గడచిన నాలుగేళ్ళుగా ప్రస్తావిస్తున్న అంశాలనే మరోమారు ఉదహరించారని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సిఎల్‌పి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, నాలుగేళ్ల హామీలనే మరోమారు తన ప్రసంగంలో గవర్నర్ ప్రస్తావించారు తప్ప పింఛన్లు, నిరుద్యోగులకు హామీలపై స్పష్టత లేదన్నారు. ఉద్యోగాల కల్పనలో వాస్తవాలను చెప్పి ఉంటే బాగుండేదన్నారు. ప్రతిపక్షంగా తమ బాధ్యతను నిర్వర్తిస్తామని, నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామన్నారు. గత ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ మానిఫెస్టోలోని అంశాలనే ఇప్పుడు కూడా గవర్నర్ ప్రస్తావించారని, మిగులు విద్యుత్ గణాంకాలపై అవాస్తవాలను చెప్పారని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆరోపించారు. గత ప్రభుత్వాలు తప్పులే చేశాయని వ్యాఖ్యానించడం సరైంది కాదని, విద్యుత్ రంగంలో గత ప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణల వల్లనే ఇప్పుడు మిగులు విద్యుత్ సాధ్యమైందన్నారు. రైతుల రుణమాఫీపై గవర్నర్ ప్రసంగంలో స్పష్టత లేదని, ప్రభుత్వం ఒకేసారి మాఫీ చేస్తుందా లేదా అనేదానిపై స్పష్టత ఇవ్వలేదని గండ్ర వెంకటరమణారెడ్డి వ్యాఖ్యానించారు. రైతుబంధు సాయం ఇప్పటికీ చాలా మంది రైతులకు అందలేదన్నారు.

సిఎల్‌పిగా మల్లు భట్టి ఎంపిక నిర్ణయం సరైందే : రాజగోపాల్ రెడ్డి

కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత పదవిని తాను కూడా ఆశించానని, తనతో పాటు మరో నలుగురు కూడా కోరుకున్నారని, కానీ అధిష్టానం చివరకు మల్లు భట్టి విక్రమార్క పేరును ఖరారు చేసిందని, సంతోషమని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ పదవికి తాను న్యాయం చేయగలుగుతానన్న ఉద్దేశంతోనే తాను ఆశించానని అన్నారు. భట్టి విక్రమార్క ఆ పదవికి సరైన వ్యక్తి అని, గతంలో ఎంఎల్‌సిగా, ఎంఎల్‌ఏగా, డిప్యూటీ స్పీకర్‌గా, చీఫ్ విప్‌గా పనిచేసిన అనుభవంతో ఇప్పుడు సిఎల్‌పి నేతగా కూడా రాణిస్తారని అన్నారు. పలు విషయాలపై లోతైన అవగాహన ఉందని, చర్చల్లో పాల్గొనడానికి ముందే అంశాల గురించి అధ్యయనం చేస్తారని గుర్తుచేశారు. కాంగ్రెస్ శాసనసభ్యులంతా సహకరిస్తారని, అధికార పార్టీలోకి చాలా మంది వెళ్ళిపోతున్నారంటూ వస్తున్న వార్తలు అబద్ధమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సభ్యులు ఎలాంటి ప్రలోభాలకూ లొంగరని అన్నారు.

వచ్చే నెలలో ఆదివాసీ ఎంఎల్‌ఎలతో భేటీ

- పోడు భూముల సమస్యలకు సత్వర పరిష్కారం
- అభివృద్ధి ప్రణాళికకు రూపకల్పన

మన తెలంగాణ / హైదరాబాద్ : ఆదివాసీలు నివసించే అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లోని పోడు భూముల సమస్యలకు సత్వరం పరిష్కారం కల్పించే విధంగా వచ్చే నెల మొదటివారంలో రాష్ట్రంలోని ఆదివాసీ శాసనసభ్యులతో ముఖ్యమంత్రి కెసిఆర్ భేటీ కానున్నారు. పోడు భూముల విషయంలో అటవీశాఖతో తలెత్తుతున్న ఇబ్బందులను లోతుగా చర్చించి, శాసనసభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అక్కడికక్కడే పరిష్కారం కనుగొని, పట్టాలు ఇచ్చే విషయమై నిర్ణయం తీసుకుందామని ఆదివాసీ శాసనసభ్యులకు సిఎం కెసిఆర్ హామీఇచ్చా రు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత తనను కలిసిన ఆదివాసీ శాసనసభ్యులకు ముఖ్యమంత్రి కెసిఆర్ పై విధంగా స్పష్టత ఇచ్చారు. ఆదివాసీ ఎంఎల్‌ఏలు ఆత్రం సక్కు, పోడెం వీరయ్య, సీతక్క తదితర పలువురు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలి సి ఏజెన్సీ, అటవీ ప్రాంతాల్లో ఆదివాసీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీర్ఘకాలంగా పోడు సేద్యం చేసుకుంటున్న ఆదివాసీ రైతులకు భూమిపై హక్కు లేకుండా పోయిందని, తరచూ అటవీ సిబ్బందితో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని సిఎంకు వివరించారు. హరితహారం ప్రాజెక్టులో భాగంగా అటవీ శాఖ అధికారులు పోడు వ్యవసాయ భూముల్లో ట్రెంచీలు తవ్వి ఆదివాసులకు ప్రవేశం లేకుండా చేశారని, వెఆ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఆదివాసీ రైతులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. వీరి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చే నె ల తొలివారంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఆదివాసీ శాసనసభ్యులతో సమావేశాన్ని నిర్వహించి సమస్యల ను లోతుగా చర్చించి అక్కడికక్కడే నిర్ణ యం తీసుకుని అటవీ శాఖకు స్పష్టమైన ఆదేశా లు జారీ చేసేలా ఆలోచిద్దామంటూ సిఎం తమ కు హామీ ఇచ్చారని ములుగు నియోజకవర్గ శాసనసభ్యురాలు సీతక్క మీడియాకు వివరించారు. అటవీ ప్రాంతాల్లోని వాగులు, వంకల గుం డా ప్రవహించే నీటిని నిల్వ చేసుకునే వీలు లేకపోవడంతో కరువుకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని సిఎంకు వివరించామని, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై హామీ ఇచ్చారని తెలిపారు.

నర్సింగ్ ఫలితాల వెల్లడి

మనతెలంగాణ/హైదరాబాద్ : బిఎస్‌సి నర్సింగ్, పోస్ట్ బేసిక్ నర్సింగ్ మొదటి, ద్వితీయ ఫలితాలను కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసింది. అక్టోబర్, నవంబర్ 2018లో బిఎస్‌సి నర్సింగ్, పోస్ట్ బేసిక్ నర్సింగ్ మొదటి, ద్వితీయ ఏడాది రెగ్యులర్, రిఫర్డ్ బ్యాచ్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. బిఎస్‌సి నర్సింగ్ మొదటి ఏడాది రెగ్యులర్ విద్యార్థులతో 115 డిస్టిక్షన్, 858 ఫస్ట్‌క్లాస్, 306 సెకండ్ క్లాస్ కాగా సెకండ్ ఇయర్‌లో 90 డిస్టిక్షన్, 742 ఫస్ట్‌క్లాస్, 267 సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారు. పోస్ట్‌బేసిక్ నర్సింగ్ మొదటి ఏడాది రెగ్యులర్ విద్యార్థులలో 02 డిస్టిక్షన్, 38 ఫస్ట్‌క్లాస్, 22మంది సెకండ్ క్లాస్‌లో, సెకండియర్‌లో 01 డిస్టిక్షన్, 22 మంది ఫస్ట్‌క్లాస్, 11 మం ది సెకండ్ క్లాస్‌లో పాసయ్యారు. ఫలితాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చామని, మార్కుల జాబితా కళాశాలలకు పంపుతామని రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు.

బ్యాంకుకు పునర్ వైభవం

తీసుకురావాలని సిబ్బందికి ఓరియంటల్ బ్యాంకు ఇడి సూచన



మన తెలంగాణ / హైదరాబాద్ : ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ బ్యాంకుకు మళ్ళీ పాత వైభవాన్ని తీసుకురావాలని సిబ్బందికి ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలకృష్ణ పిలుపునిచ్చారు. హైదరాబాద్, విజయవాడ సర్కిళ్ళకు చెందిన సిబ్బందితో నగరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, మొండి బకాయిలను వసూలు చేస్తూ సమిష్టి కృషి ప్రాధాన్యతను గుర్తించి సిబ్బంది తమ వంతు శక్తిని వెచ్చించి మళ్ళీ బ్యాంకుకు గత వైభవాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకు ఆవిర్భావం మొదలు ఏయే దశలో ఎలాంటి ప్రగతిని సాధించిందో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సిబ్బందికి ఆయన వివరించారు. సమిష్టి కృషితో సాధించలేనిది ఏమీ లేదని, బ్యాంకు ప్రగతితోనే ఉద్యోగుల వృద్ధి ముడిపడి ఉందనే అంశాన్ని గుర్తించాలన్నారు. ఖాతాదారులకు మంచి సేవలు అందిస్తూ వారి విశ్వాసాన్ని చూరగొనాలని, ఖాతాదారుల సంతృప్తి స్థాయిని పెంచాలని కోరారు. ఉత్తమ కృషి చేసిన పలువురు బ్రాంచ్ మేనేజర్లను ఆయన సన్మానించారు.

గవర్నర్ ప్రసంగం బాగా లేదు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్ : గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ఊసే లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్‌సి, రిటైర్‌మెంట్ వయస్సును 61 సంవత్సరాలకు పెంచడం వంటి హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పలేదన్నారు. భూ ప్రక్షాళన తప్పుల తడకగా మారిందని, దాదాపు 94 శాతం భూముల యాజమాన్యాలకు హక్కులు వచ్చాయని అనడం పచ్చి అబద్ధమన్నారు. రెవెన్యూ చట్టాల్లో మార్పు లేకుండా భూ ప్రక్షాళన అసాధ్యమన్నారు. కార్పొరేట్ ధరల నియంత్రణపై సూచన చేయలేదన్నారు.

పర్యాటకులకు భారీ డిస్కౌంట్లు

17 నుంచి మొదలైన ఆర్‌వి ట్రావెల్స్ ఎక్స్‌పో

మనతెలంగాణ/కేపీహెచ్‌బికాలనీ: దేశ, విదేశాల్లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించాలని భావించే ప్రయాణికుల కోసం ఆర్ వి ట్రావెల్స్ ఈ నెల 17నుంచి 'ఆర్‌వి ట్రావెల్స్ ఎక్స్‌పో 2019' ను ప్రారంభించింది. ఈ ట్రావెల్ ఎక్స్‌పోలో బుక్ చేసుకున్నవారికి లక్కీకూపన్‌ను ప్రకటించింది. ఈ ట్రావెల్స్ ఎక్స్‌పోలోభాగంగా దేశీయంగా 35 రకాల ప్యాకేజీలపైన, అంతర్జాతీయంగా 25 దేశాలకు ప్యాకేజీలను ఏర్పాటుచేసింది. ప్యాకేజీ బుకింగ్ చేసుకునే వారికి భారీ డిస్కౌంట్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఆర్‌వి ట్రావెల్స్ ఎండీ ఆర్‌వి రమణ కూకట్‌పల్లిలోని సంస్థ కార్యాయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వెల్లడించారు. ఆర్ వి ట్రావెల్స్ ఎక్స్‌పో 19 ఏకకాలంలో హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్నం, నెల్లూరు, ప్రొద్దుటూరు పట్టణాలలో జరుగుతుందని వివరించారు. ట్రావెల్స్ ఎక్స్‌పోను సందర్శించి బుకింగ్ చేసుకునే ప్రతి ఒక్కరికి లక్కీకూపన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లక్కీ కూపన్ ద్వారా ఎంపిక అయిన వారికి సింగపూర్, దుబాయి, ప్యాకేజీలను ఉచితంగా పొందే అవకాశాన్ని ఆర్ వి ట్రావెల్స్ సంస్థ కల్పిస్తుందని చెప్పారు. పర్యాటక రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని అతి తక్కువ ధరలకే ప్యాకేజీలను ఏర్పాటు చేసుకునే సౌలభ్యం అందరికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కావునా ప్రతి ఒక్కరూ ట్రావెల్స్ ఎక్స్‌ఫో 2019 సందర్శించి భారీ డిస్కౌంట్ పొందుతూ తమకు నచ్చిన ప్యాకేజీలను పొందవలసిందిగా తెలియజేశారు. ఈ నెల 17నుంచి 31 వరకు ఎక్స్‌పో ఉంటుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ప్రయాగ్ లో జరిగే కుంభమేళాను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్యాకేజీలను కూడా ట్రావెల్ ఎక్స్‌ఫోలో బుకింగ్‌చేసుకునే అవకాశాన్ని సంస్థ కల్పిస్తుందని ట్రావెల్స్ ఎండీ ఆర్.వి రమణ వెల్లడించారు. ఎక్స్‌పోను పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాయితీలు కల్పిస్తున్న యాత్రలు కాశీ, గుజరాత్, చాధామ్, అమర్‌నాథ్, కర్నాటక, తమిళనాడు, సిమ్లా, డార్జిలింగ్, ముక్తినాథ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక యాత్రలు ఉన్నాయి. అంతర్జాతీయంగా డిస్కౌంట్‌ను కల్పిస్తున్న యాత్రలు సింగపూర్– మలేషియా– థాయ్‌లాండ్, కంబోడియా– వియత్నాం, హాంగ్‌కాంగ్– మకావ్, థాయ్‌లాండ్, భూటాన్, మల్దీవ్స్, శ్రీలంక, యూరప్, బాకు, చైనా, నేపాల్, అల్మటి వంటివి



ఉన్నాయి. వీరు ఏర్పాటు చేసిన ట్రావెల్స్ ఎక్స్‌పో సమయంలో యాత్రలను బుక్ చేసుకున్నవారికి సదావకాశమని రమణ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు9100090871, 9100090875లను సంప్రదించాలని కోరుతున్నారు.

అగ్రవర్ణ రిజర్వేషన్లపై దేశవ్యాప్త ఆందోళన

బిసి సంఘాల నిర్ణయం

మన తెలంగాణ / హైదరాబాద్ : అగ్రవర్ణ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని బిసి సంఘాలు నిర్ణయించినట్లు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. దీనికి సంబంధించి ఈ నెల 22వ తేదీన ఓబిసిల ఆధ్వర్యంలో ఢిల్లీలో జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజ్యాంగానికి విరుద్ధంగా, రాజ్యాంగ లక్ష్యాన్ని నీరుగార్చేడానికే అగ్రవర్ణాలకు కేంద్రం పది శాతం రిజర్వేషన్లను కల్పిస్తోందని తెలిపారు. జాతీయ స్థాయిలో బిసి సంఘాలన్నీ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు రిజర్వేషన్ల కేటాయించేలా చట్టం చేయడం అనైతికమన్నారు. నగరంలోని బిసి భవన్‌లో జరిగిన శనివారం బిసి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ తెలంగాణలో బిసిల రిజర్వేషన్లు తగ్గించడాన్ని నిరసిస్తూ దేశంలోని 29 రాష్ట్రాలకు చెందిన ఓబిసి ప్రతినిధులతో కలిసి జాతీయ సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దేశంలో 56 శాతంగా ఉన్న బిసిల ప్రయోజనాలను తాకట్టు పెట్టి పది శాతంగా ఉన్న అగ్రవర్ణాల ప్రయోజనాలను కాపాడేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ రక్షణ – దేశ సంరక్షణ నినాదంతో దేశవ్యాప్తంగా ఓబిసిలంతా ఢిల్లీలో భారీ ప్రదర్శనతో పాటు సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి మొదటివారంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. బిసి ఓట్లతో గెలిచిన పార్లమెంట్ సభ్యులను రానున్న ఎన్నికల్లో ఓడించి తమ సత్తాను చాటుతామని చెప్పారు. రాజ్యాంగ రక్షణ దేశ సంరక్షణ నినాదంపై దేశవ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో అవగాహన కల్పించి త్వరలోనే హైదరాబాద్‌లో కూడా ఒక బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని వివరించారు.

మొదటి విడతకు ముగిసిన ప్రచారం

- రేపు 3701 పంచాయతీలకు, 70,094 వార్డులకు పోలింగ్
- మూడో విడత పంచాయతీలకు 26,106 నామినేషన్లు



యాదాద్రి జిల్లా వంగపల్లిలో మొదటి వార్డులో టిఆర్‌ఎస్ అభ్యర్థి అశ్విని రాజీవ్‌గౌడ్ ప్రచారం

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే పంచాయతీలకు శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. దీంతో 3701 పంచాయతీలకు, 70,094 వార్డులకు సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని సిద్ధం చేసుకుంది. పోలింగ్ అధికారులకు ఇప్పటికే శిక్షణ ఇవ్వగా, మండల కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచుకున్నారు. వాస్తవానికి మొదటి విడతలో మొత్తం 4479 పంచాయతీలకు ఈ నెల 7వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వగా, అందులో 4468 పంచాయతీల్లోనే సర్పంచ్ పదవికి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పదకొండు పంచాయతీల్లో నామినేషన్లు వేయకపోవడం, వేసినా అవి నిబంధనలకు అనుగుణంగా లేకపోవడంతో తిరస్కరణకు గురయ్యాయి. అందువల్ల ఈ 11 చోట్ల ఎన్నికలు జరగడంలేదు. అలాగే మిగిలిన 4468 పంచాయతీల్లో 769 పంచాయతీలకు సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. 39,616 వార్డులకు గాను 10,654 వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. దీంతో 3701 పంచాయతీలకు, 70,094 వార్డులకు పోలింగ్ నిర్వహించేంకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నెల 13వ తేదీన పోటీలో ఉండే అభ్యర్థులెవరో తేలడంతో ఆ సాయంత్రం ప్రచారం మొదలుపెట్టారు. ఈ నెల 19 సాయంత్రం ఐదు గంటల వరకు నిర్విఘ్నంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

ప్రలోభాలు తీవ్రం

పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు ముఖ్యం కావడంతో అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపారు. ప్రచారం ముగియడంతో డబ్బు, మద్యం పంపిణీపై దృష్టి సారించారు. ఇతర అభ్యర్థులకు దగ్గర ఉన్న ఓటర్లను తమవైపునకు తిప్పుకునేందుకు నానాపాట్లు పడుతున్నారు. ఆదివారం రాత్రిలోపే ఓటరుకు ఇంత అని గ్రామాల్లో డబ్బు పంపిణీ చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే పెద్ద ఎత్తున లిక్కర్, బీరు బాటిళ్ల పంపిణీ కొనసాగుతోంది. రూ.1.23 కోట్ల నగదును పోలీసులు సీజ్ చేశారు. 2.78 లక్షల విలువ చేసే మద్యం, వివిధ వస్తువులు సీజ్ చేశారు.

మూడో విడతకు ముగిసిన స్క్రూటినీ

మూడో విడతలో 4116 పంచాయతీలకు, 36,729లకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఇందులో సర్పంచ్ పదవికి 26,106 నామినేషన్లు, వార్డు మెంబర్‌కు 93,518 నామినేషన్లు వచ్చాయి. వీటికి శనివారంతో స్క్రూటిని ముగిసింది. సరైన నామినేషన్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం ప్రకటించనుంది.

రైతును రాజు చేయడమే కెసిఆర్ ధ్యేయం

పోచారంతో సోదర అనుబంధం : కడియం శ్రీహరి

మనతెలంగాణ/హైదరాబాద్: రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఉద్దేశమని మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చెప్పారు. రైతుకుటుంబం నుంచి వచ్చిన పోచారం శ్రీనివాస రెడ్డిని శాసన సభ స్పీకర్‌గా నియమించడం ఇందులో భాగమేనని ఆయన అన్నారు. స్పీకర్ పోచారంతో తనకు అనేక సంవత్సరాల నుంచి అన్నదమ్ముల అనుబంధం ఉందని కడియం శ్రీహరి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఆయన ఛాంబర్లో శనివారం కడియం శ్రీహరి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారంతో అనేక సంవత్సరాల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోచారం శ్రీనివాస రెడ్డికి అపారమైన రాజకీయ అనుభవం ఉందన్నారు. శాసనసభ నిర్వహణలో పోచారం అనుభవం తోడై రాష్ట్రాభివృద్ధికి జరుగుతున్న కృషి వేగవంతమవుతుందని చెప్పారు. పోచారంకున్న ఓపిక సభ్యులకు ఉపయోగ పడుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో వ్యవసాయానికి పెద్దపీట వేయడంతో పాటు వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారనడానికి నిదర్శనం వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి వ్యవసాయ శాఖమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పోచారంను స్పీకర్‌గా నియమించడమేనని చెప్పారు. అత్యున్నత పదవిలో పోచారంను కూర్చోబెట్టి రైతుకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవాన్ని సిఎం కెసిఆర్ చాటి చెప్పారన్నారు. ఇది రైతుప్రభుత్వంలో రైతును రాజు చేయడమే సిఎం లక్ష్యమన్నారు.

రానున్నది ఫుడ్ ప్రాసెసింగ్ శకం

మైక్రోసాఫ్ట్ యూఎస్ డైరెక్టర్ శివకుమార్ కోడూరి

మన తెలంగాణ/హైదరాబాద్ : రానున్నది ఫుడ్ ప్రాసెసింగ్ శకమని మైక్రోసాఫ్ట్ యూఎస్ డైరెక్టర్ శివకుమార్ కోడూరి అన్నారు. వ్యవసాయంలో అధునాతన టెక్నాలజీ వినియోగంపై వ్యవసాయ విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిజిటల్ టెక్నాలజీ, వ్యవసాయంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బిగ్‌డేటా ఆనాలసీస్, బ్లాక్ చైనీస్ టెక్నాలజీలపై శివకుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2050 సంవత్సరానికి కల్లా పెరుగనున్నజనాభాకు అనుగుణంగా 70శాతం అధికంగా ఆహార దాన్యాల ఉత్పత్తి జరుగాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్, ఐసిఎఆర్ సంస్థల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజాసింగ్ ప్రమాణ స్వీకారం



ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి అభినందనలు తెలియజేసిన బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్, ఎంఎల్‌సి రాంచందర్

బిజెపి శాసన సభ్యుడు రాజాసింగ్ శనివారం శాసనసభలోని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఛాంబర్‌లో ఎంఎల్‌ఏగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఐఎం సభ్యుడు ప్రొటెం స్పీకర్ గా ఉండగా ప్రమాణం చేయనని ముందుగానే చెప్పానని, అందుకే ఆలస్యంగా ఇప్పుడు చేసినట్లు మీడియాతో వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం బంగారు తెలంగాణ సాధన దిశగా మరింత వేగంగా కృషి చేయాలని అన్నారు. గవర్నర్ తన ప్రసంగంలో తాగునీటి సౌకర్యం ఇప్పటికీ లేని గ్రామాలకు ఎప్పటిలోగా తాగునీరు ఇస్తారో ప్రస్తావించకపోవడం బాధ కలిగించిందన్నారు. టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను గవర్నర్ శాసన సభలో చదివారే కానీ కొత్తగా ఎలాంటి సంక్షేమ పథకాలను ప్రకటించలేదన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాజాసింగ్, బిజెపి ఎంఎల్‌సి రాంచందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

దళిత రిజర్వేషన్లపై రాజీలేని పోరాటం

గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రగతి



మన తెలంగాణ/హైదరాబాద్: దళిత వర్గాల రిజర్వేషన్ల పెంపుకోసం కేంద్రంతో పోరాటం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగాఉందని శాసన మండలి సభ్యుడు కర్నె ప్రభాకర్ అన్నారు. శనివారం శాసనసభ మీడియా పాయింట్‌లో కర్నె ప్రభాకర్ మాట్లాడు తూ ఆరు దశాబ్దాలపాటు రాష్ట్రానికి పట్టిన దారిద్ర్యాన్ని కడిగి వేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు వాటి అమలుకు చేస్తున్న కృషిని గవర్నర్ ప్రశంసించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలతోపాటు అనేక పథకాలను అమలుచేస్తూ దేశానికే తెలంగాణ ప్రభుత్వం దిక్సూచిగా మారిందని ఆయన అన్నారు. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న విధంగా త్వరలో రైతుబంధు నిధులను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెంలగాణ రాష్ట్రాన్ని దేశంలో అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు సిఎం.కెసిఆర్ చేస్తున్న కృషి ఫలిస్తుందన్నారు.

అభివృద్ధికి చప్పట్లు



ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ చేసిన ప్రసంగానికి సభ్యులు కరతాళధ్వనులు చేయడమంటే తెలంగాణ అభివృద్ధిని ప్రశంసించడమేనని టిఆర్ఎస్ శాసనసభ్యుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమపథకాలను గవర్నర్ ప్రశంసించడం పట్ల సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారని చెప్పారు. ఉమ్మడి పాలనలో గవర్నర్ ప్రసంగిస్తుంటే సభ్యులు అల్లర్లు చేయడం, పేపర్లు చించివేయడం చూశామేకాని చప్పట్లు కొట్టడం చూడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రావిర్భావం అనంతరం అభివృద్ధి వేగవంతంకావడంతో విపక్షాలకు విమర్శించేందుకు అవకాశాలు లేవన్నారు. వ్యసాయం దండుగ అన్న చంద్రబాబు తెలంగాణలో వ్యవసాయం పండుగగా మారిన సన్నివేశాలను చూస్తూ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.

రాజకీయాల్లో విమర్శలుంటాయి



రాజకీయాల్లో విమర్శలు ఉంటాయే కానీ అభివృద్ధిని అడ్డుకునే సంస్కృతి ఉండదని శాసనమండలి సభ్యుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన శాసనసభలో మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న పెన్షన్ పెపంపు ఎప్పటి నుంచి అమలవుతుందో ప్రభుత్వం చెప్పాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో తల్లడిల్లుతున్న రైతులను ఏమేరకు ఆదుకున్నారని ప్రశ్నించారు. మిషన్‌భగీరథ పైపులైన్ల పూడికలను పూర్తి చేయాలన్నారు. అలాగే సత్తుపల్లి,అశ్వారావు పేటలను కలిపి జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ప్రజలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

ప్రతి జీవితానికి పరమార్థం ఉండాలి

- తినడం, తాగడమే జీవితం కాదు
- గాంధీ చూపిన మార్గంలో యువత నడవాలి : సామాజిక ఉద్యమకారుడు అన్నా హాజారే
- యువతను ప్రోత్సహించాలి
- కలిసికట్టుగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం : ఎంపి కవిత





మనతెలంగాణ/హైదరాబాద్ : జీవితం అంటే తినడం, తాగడం కాదని, పుట్టినందుకు మన జీవితానికి పరమార్థం ఉండాలని సామాజిక ఉద్యమ కారుడు అన్నా హజారే పేర్కొన్నారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో 'గాంధేయమార్గంలో సుస్థిర అభివృద్ధి ఆవిష్కరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న 'అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు' హెచ్‌ఐసిసిలోని నోవాటెల్ హోటల్‌లో శనివారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి అన్నాహజారే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు, ఆశయాలను యువత ఆచరించాలని ఆయన సూచించారు. గాంధీజీ చూపిన మార్గంలో అందరూ నడవాలని ఆయన పేర్కొన్నారు. మనం ఉండే గ్రామం దేవాలయంతో సమానమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ త్యాగం, దాన గుణాన్ని అలవాటు చేసుకోవాలని, నీతి, నిజాయితీలను పాటించాలన్నారు. సమాచార హక్కు చట్టం(ఆర్‌టిఐ) కోసం తాను అహింసా పద్ధతిలో పోరాడానని ఆయన గుర్తుచేశారు. గాంధీజీ ఎప్పుడూ అహింసా మార్గాన్నే ప్రజలకు సూచించాడని, మనం దేనినైనా సాధించాలనుకుంటే అదే పద్ధతిని ఎంచుకోవాలన్నారు. మానవసేవను మాధవసేవగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవను అలవాటు చేసుకోవాలన్నారు.

అవినీతిని నిర్మూలించగలిగితే...

తాను ఉండే రాలేగావ్ సిద్ధి గ్రామంపై ఇప్పటికే ఐదుగురు పీహెచ్‌డీ చేశారని, మరో ఇద్దరు పీహెచ్‌డీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతిని నిర్మూలించగలిగితేనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన సూచించారు. తాను పెళ్లి చేసుకుంటే సమాజ సేవ చేయలేనని భావించి పెళ్లి చేసుకోలేదన్నారు. ఇప్పుడు తన వయస్సు 81 సంవత్సరాలని ఆయన పేర్కొన్నారు. నేటి యువతకు తానిచ్చే సందేశం ఒక్కటేనని, సేవాభావాన్ని అలవర్చుకోవాలని, పెళ్లి చేసుకొని కూడా సేవ చేయవచ్చని ఆయన పేర్కొనడంతో సదస్సులో నవ్వులు పూశాయి. యువత పెళ్లి చేసుకొని తన కుటుంబాన్నే కాదు, సమాజాన్ని కూడా తన కుటుంబంగా భావించాలని ఆయన సూచించారు. గాంధీజీది కూడా మొదట చిన్న కుటుంబమేనని ఆ తరువాత దేశం మొత్తాన్ని తన కుటుంబంగా మార్చుకున్నారన్నారు. నేను అని మరిచిపోవాలని మనం అన్న భావన అందరిలో రావాలని ఆయన ఆకాంక్షించారు. ఎవరైతే సమాజం గురించి పాటుపడతారో వారు జనం గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. ఎంత సంపాదించావన్నది గొప్ప కాదని, ఎంత సేవ చేశానన్న నిజం తెలుసుకోవాలని ఆయన సూచించారు. అంబేద్కర్, గాంధీజీల జయంతి, వర్ధంతిలను జరుపుకోవడానికి కారణం వారు నిస్వార్థంగా అందించిన సేవల వల్లే అది సాధ్యమయ్యిందన్నారు. ఒకప్పుడు రాలేగావ్ సిద్ధిలో తినడానికి తిండి, తాగడానికి నీరు, చేయడానికి పని ఉండేది కాదని, ప్రస్తుతం అక్కడి ప్రజల కృషి వలన అవన్నీ సాధించగలిగామన్నారు. దేశాన్ని బాగు చేయాలంటే మొదటగా తన గ్రామాన్ని బాగు చేయాలన్న సంకల్పంతో తాను ముందుకు కదిలానన్నారు. అభివృద్ధి కోసం ప్రకృతికి హాని చేయకూడదని, ప్రకృతిని ఒడిసి పట్టుకొని అద్భుతాలు సృష్టించాలన్నారు. వర్షం నీటిని నిల్వ చేసుకొని నీటి సంరక్షణకు చర్యలు చేపట్టానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాలేగావ్‌సిద్ధిలో 600 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చామన్నారు. 150 ట్రక్‌ల కూరగాయలను ఎగుమతి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

యువత జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి...

తాను యువకుడిగా ఉన్నప్పుడు తనకు డబ్బు, పవర్ ఏమీ లేవన్నారు. యువత దేశానికి ఏదో చేయాలని అనుకుంటారని, కానీ ఎలాగ చేయాలో తెలియదన్నారు. అందుకే వారికి దశ, దిశ తెలిస్తే అద్భుత విజయాలు సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. యువత చిన్న చిన్న లక్ష్యాలతో ముందుకు వెళ్లటంతో పాటు జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. లక్ష్యాల సాధనలో ఎదురయ్యే సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగిపోవాలన్నారు. నేటి యువతలో చాలా మంది ఉదయం 4 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఉరుకుల పరుగుల జీవనం గడుపుతున్నారన్నారు. దానికి ఒక దిశను ఏర్పాటు చేసుకోవాలన్నారు. 25 ఏళ్ల వయస్సులో తాను ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నానని, రైల్వేస్టేషన్‌లో గాంధీజీ రాసిన పుస్తకాన్ని చదివి జీవితసారం తెలుసుకున్నానని ఆయన పేర్కొన్నారు. భగవంతుడు ఇచ్చిన ఈ జీవితం సేవ చేయడానికేనని ఆయన పేర్కొన్నారు.

నాలుగు గోడల మధ్య సేవ చేసే కన్నా...

నాలుగుగోడల మధ్య మందిరాల్లో సేవ చేసే కన్నా ఊరికి, గ్రామానికి, ప్రజలకు చేసే సేవ భగవంతుడితో సమానమని ఆయన పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనను గాంధీజీ, వివేకానందుని బోధనలతో గ్రామ, సమాజ, దేశ సేవకు తాను అంకితమయ్యాయని పేర్కొన్నారు. ఒక్కో గ్రామాన్ని యువత దత్తత తీసుకొని దాని అభివృద్ధికి పాటుపడితే అమెరికా, చైనాలను మించిపోతామన్నారు. యువత ధూమపానం, మద్యపానం వంటి చెడు అలవాట్లతో ఏమీ సాధించలేరన్నారు. ఇలాంటి అలవాట్ల వలన టిబి, క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశ ముందన్నారు. ఇలాంటి కార్యక్రమం జాగృతి నిర్వాహకురాలు కవిత నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజం కోసం ఏదైనా చేయాలన్న తపన యువతలో ఉండాలన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వస్తాయని, అయినా మనం ముందుకు సాగుతూనే ఉండాలన్నారు. యువత ఆలోచనలు దేశానికి అవసరమని, భవిష్యత్‌ను నిర్ణయించేది వారేనని ఆయన పేర్కొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి : ఎంపి కవిత



యువత రాజకీయాల్లో రాణించాలని నిజామాబాద్ ఎంపి కవిత పేర్కొన్నారు. ముందుగా ఎంపి కవిత గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తదనంతరం అన్నాహజారేకు బతుకమ్మతో ఉన్న జ్ఞాపికను అందచేశారు. ఈ సదస్సుకు కవిత అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అన్నాహజారేను కలవడానికి వందలాది మంది రాలేగావ్‌సిద్ధి గ్రామానికి ప్రతిరోజు వస్తుంటారని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలో ఏటా 22 వేల మంది చిన్నారులు మృత్యువాత పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న కాలుష్యం వలన వందలాది మంది రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రపంచంలో ఉన్న సమస్యలన్నీ మనం సృష్టించుకున్నవేనని ఆమె పేర్కొన్నారు. యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత అంటే అబ్బాయిలే కాదని అమ్మాయిలు కూడా వస్తారని ఆమె పేర్కొన్నారు. యువత కలిసికట్టుగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని కవిత పేర్కొన్నారు. యువత హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. ఈ సదస్సు వలన యువతలో మార్పు రావాలన్నారు. ప్రపంచంలో 15 నుంచి 30 సంవత్సరాల లోపు వారు 18 లక్షల మంది ఉన్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీజీ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని గాంధేయ మార్గంలో సుస్థిర అభివృద్ధి సాధనతో పాటు నూతన ఆవిష్కరణల కోసం సదస్సులో యువ నాయకులు చర్చించారు. 135 దేశాల నుంచి హాజరైన ప్రతినిధుల గౌరవార్థం నోవాటెల్ హోటల్‌లో ఈ సదస్సు జరుగుతోంది. సామాజిక సార్క్ మాజీ సెక్రటరీ జనరల్ అర్జున్ బహదూర్ థాపా ప్రసంగించారు. ఈ సదస్సుకు 135 దేశాల నుంచి 550 మంది ప్రతినిధులు, 16 దేశాల నుంచి 70 మంది వక్తలు, 40 మంది ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు.

మలావత్ పూర్ణకు జాగృతి యూత్ అఛీవర్ అవార్డు



మనతెలంగాణ/హైదరాబాద్ : మలావత్ పూర్ణ చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి నిజామాబాద్ జిల్లాకు ఖ్యాతి తెచ్చారని నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం నోవాటెల్‌లో ప్రారంభమైన తెలంగాణ జాగృతి అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సులో చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణకు తెలంగాణ జాగృతి యూత్ అఛీవర్ అవార్డును ప్రముఖ గాంధేయవాది అన్నా హజారే అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణను నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత సన్మానించారు. దేశవ్యాప్తంగా సామాజిక రంగంలో విశేష సేవలందించిన ఎనిమిది మందికి తెలంగాణ జాగృతి ఇండియా ఫెలోషిప్ అందజేశారు. ప్రముఖ పర్యావరణవేత్త, తరుణ్ భారత్ సంఘ్(టిబిఎస్) అనే ఎన్‌జిఒను నిర్వహిస్తున్న డాక్టర్ రాజేంద్ర సింగ్, మహిళా సాధికారత కోసం కృషి చేస్తూ యుఎన్ ఉమెన్ డిప్యూటి కంట్రీ రిప్రజెంటేటివ్‌గా నియామకమైన నిష్ఠ సత్యం, 2014,2018 కామన్‌వెల్త్ గేమ్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన మహిళా రెజ్లర్ బబిత కుమారి ఫొగటి తదితరులకు జాగృతి ఇండియా ఫెలోషిప్ అందజేశారు. అవార్డు గ్రహీతలకు చరఖాను మెమెంటోగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ, మలావత్ పూర్ణ తెలంగాణ ప్రతిభను ప్రపంచానికి చాటారని కొనియాడారు. పూర్ణ నిజామాబాద్ జిల్లాను ప్రపంచపటంలో పెట్టారని ప్రశంసించారు. మలావత్ పూర్ణ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

జెఇఇ మెయిన్ ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు విద్యార్థులు



మనతెలంగాణ/హైదరాబాద్ : ప్రతిష్టాత్మక ఐఐటి, ఎన్‌ఐటిలలో ప్రవేశాలకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన జెఇఇ మెయిన్ ఫలితాలలో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. జనవరి 8 నుంచి 12 వరకు జరిగిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా 9,29,198 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 8,74,469 మంది విద్యార్థులు హాజరయ్యారు. శనివారం విడుదలైన జెఇఇ మెయిన్ ఫలితాలలో మొత్తం 15 మంది విద్యార్థులకు 100 పర్సంటైల్ వచ్చింది. వారిలో ఐదుగురు తెలుగు విద్యార్థులు ఉండగా, అందులో నలుగురు తెలంగాణ విద్యార్థులు, ఒకరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నారు. మహారాష్ట్ర నుంచి ముగ్గురు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ నుంచి ఇద్దరు, మధ్యప్రదేశ్, కర్ణాటక, పంజాబ్ నుంచి ఒక్కొక్కరు చొప్పున 100 పర్సెంటైల్ సాధించారు. తెలంగాణ నుంచి ఆదెల్లి సాయి కిరణ్, ఇందుకూరి జయంత్ ఫణి సాయి. కె.విశ్వనాథ్, బట్టేపాటి కార్తికేయ 100 పర్సెంటైల్ సాధించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన బొజ్జ చేతన్‌రెడ్డి, మహారాష్ట్రకు చెందిన రాజ్ ఆర్యన్ అగర్వాల్, అంకిత్‌కుమార్ మిశ్రా, కార్తికేయ చంద్రేష్ గుప్తా, రాజస్థాన్‌కు చెందిన సంబిత్ బెహరా, శుభంకర్ గంభీర్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నమన్ గుప్తా, హిమాన్షు గౌరవ్ సింగ్, పంజాబ్‌కు చెందిన జయేష్ సింగ్లా, కర్ణాటకకు చెందిన కెవిన్ మార్టిన్, మధ్యప్రదేశ్‌కు చెందిన ధ్రువ్ అరోరా 100 పర్సెంటైల్ సాధించారు.

నేడు పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు



మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లును ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభ, శాసన మండలిలో ఆదివారం ఉదయం ప్రవేశపెట్టనున్నారు. పంచాయతీరాజ్ సంస్థల్లో బిసిలకు 34% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది మార్చిలో నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన ఉత్తర్వుల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50% దాటవద్దన్న నిబంధన ఉండడంతో ఈ చట్ట సవరణ అనివార్యమైంది. కొత్త చట్టం ప్రకారం రాష్ట్రంలో బిసిలకు 34%, ఎస్‌సిలకు 20.46%, ఎస్‌టిలకు 5.73, ఎస్‌సిలకు 20.46 చొప్పున మొత్తం 60.19% మేర రిజర్వేషన్లు అమలుచేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొనింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50% సీలింగ్ ఉన్నందున బిసిలకు కేటాయించిన 34% రిజర్వేషన్లు ఇప్పుడు 23.81%కి తగ్గనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం గత నెల చివరి వారంలో ఆర్డినెన్సును తీసుకొచ్చింది. అప్పుడు అసెంబ్లీ సమావేశాలు లేనందువల్ల ఆర్డినెన్సును తీసుకొస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొనడంతో ఇప్పుడు సమావేశాల్లో ఆ ఆర్డినెన్సుకు అనుగుణంగా బిల్లును ప్రవేశపెడుతోంది. అసెంబ్లీలోనూ, శానమండలిలోనూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు.

నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చ

తెలంగాణ రాష్ట్ర రెండవ శాసన సభా సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ చేసిన ప్రసంగానికి ఉభయసభల్లో ధన్యవాదాలు తెలిపే తీర్మానాలపై చర్చ జరగనుంది. శాసన మండలిలో ఈ తీర్మానాన్ని చీఫ్ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రవేశపెట్టనుండగా బోడకుంటి వెంకటేశ్వర్లు బలపర్చనున్నారు. అనంతరం చైర్మన్ స్వామిగౌడ్ అనుమతి మేరకు ఈ తీర్మానంపై చర్చ జరగనుంది. శాసనసభలో ఈ తీర్మానాన్ని కొప్పుల ఈశ్వర్ ప్రవేశపెడితే బోడకుంటి వెంకటేశ్వర్లు బలపరుస్తారు. స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అనుమతితో చర్చ ప్రారంభం కానుంది. ఉభయసభల్లో ఈ తీర్మానాలపై చర్చ జరిగిన అనంతరం సభలు ఆమోదం తెలుపుతాయి. అనంతరం ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడే అవకాశం ఉంది.

సమాజ శ్రేయస్సు కోసం

జైలుకెళ్లడానికైనా సిద్ధపడాలి : అన్నా హజారే

మన తెలంగాణ/హైదరాబాద్ : రైతుల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధపడాలని ప్రముఖ గాంధేయవాది అన్నా హజారే పిలుపునిచ్చారు. అహింసా మార్గంలో ఉద్యమం చేయాలని అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం నోవాటెల్‌లో ప్రారంభమైన తెలంగాణ జాగృతి అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సులో నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ సందర్భంగా వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అన్నా హజారే సమాధానం చెప్పారు. ప్రతినిధులు ఇంగ్లీష్‌లో అడిగిన ప్రశ్నలను కవిత హిందీలోకి అనువదించి అన్నా హజారేకు వివరించగా ఆయన సమాధానం చెప్పారు. తన వద్ద డబ్బు, ఆస్తులు లేకపోయినా అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించానని అన్నారు. అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. అవినీతి చేయొద్దు, చేయనీయొద్దు అని పేర్కొన్నారు. తాను గ్రామం పరిశుభ్రంగా ఉండాలని చెబితే ఎవరూ పట్టించుకోలేదని, తాను చీపురుకట్ట పట్టుకుని పరిశుభ్రం చేయడం ప్రారంభించిన తర్వాత అందరిలో మార్పు వచ్చిందని తెలిపారు. ఉద్యమంలో కార్యకర్తలు అలసిపోకూడదని, కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా లక్ష్యం వైపు ముందుకెళ్లాలని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని ఓ ట్రాన్స్‌జెండర్ అడిగిన ప్రశ్నకు ఎంపి కవిత సమాధానంగా చెప్పారు.

పన్ను ఎగవేతదారులపై జిఎస్‌టి నజర్

స్టీల్ కంపెనీ యజమానికి నోటీసులు : రూ.3 కోట్లు వసూలు



మనతెలంగాణ/హైదరాబాద్ : వ్యాపార రంగల్లో పన్ను ఎగవేతదారులపై జిఎస్‌టి కమిషనరేట్ ప్రత్యేక దృష్టి సారించింది. ఈక్రమంలో షెల్ కంపెనీల ద్వారా లబ్ధి పొందుతున్న ఓ వ్యాపారిని హైదరాబాద్ జిఎస్‌టి కమిషనరేట్ అధికారులు పట్టుకున్నారు. రూ.500 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ఐరన్ అండ్ స్టీల్ వ్యాపార సంస్థ యజమాని ఇంట్లో అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. శంకరంపేట, నాచారం యూనిట్లపై సోదాలు నిర్వహించడంతో సదరు వ్యాపారి అక్రమాలు వెలుగుచూశాయి. సుమారు రూ.40 కోట్ల మేరకు మూడు డొల్ల కంపెనీలు, సంస్థల ద్వారా నకిలీ ఇన్వాయిస్‌లు జారీ చేసినట్లు వ్యాపారి వెల్లడించారు. నకిలీ ఇన్వాయిస్ జారీ చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి రూ.4కోట్ల మేరకు నష్టం జరిగినట్లు అధికారులు వివరిస్తున్నారు. జిఎస్‌టి అధికారులు ఆ వ్యాపారి నుంచి రూ.3 కోట్లను రికవరీ చేశారు. వారం రోజుల్లోగా కోటి చెల్లించాలని వ్యాపారి నుంచి పూచికత్తు తీసుకున్నారు. ఇందుకు వ్యాపారి సైతం వారం రోజుల్లో ఆయా మొత్తాలు చెల్లిస్తానని లిఖిత పూర్వకంగా పూచికత్తు సమర్పించారు. వినియోగ దారుల నుంచి జిఎస్‌టి వసూలు చేస్తున్న ప్రభుత్వానికి చెల్లించకుండా ఎగదేతకు వ్యూహాలు రచిస్తున్న వ్యాపారుల జాబితాను రూపొందించిన జిఎస్‌టి కమిషనరేట్ వారి పన్ను మొత్తాలు ముక్కుపిండి వసూళ్లకు పాల్పడుతోంది.

కర్ణాటకలో బిజెపి గాలం!

సంపాదకీయం

కేంద్రంలోని బిజెపి పాలకులతో సఖ్యతలేని పార్టీల సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి గద్ద నుంచి పిల్లలను కాపాడుకోవడమే నిరంతర వ్యాపకంగా మారిన కోడి పెట్ట దయనీయ స్థితిని తలపించడం దేశంలో ప్రజాస్వామ్య నియమ, మర్యాదలకు కలిగిన చెప్పనలవికాని దుస్థితిని చాటుతున్నది. కర్ణాటకలో ముఖ్యమంత్రి హెచ్‌డి కుమార స్వామి సారథ్యంలోని జెడి(ఎస్) – కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ఉనికిని కాపాడుకోవడంలోనే తలమునకలు కావడం దీనినే నిరూపిస్తున్నది. లాటరీ, పేకాట ముఠాలతో కలిసి బిజెపి తన ప్రభుత్వాన్ని కూలదోయాలని చూస్తున్నదంటూ కుమారస్వామి నాలుగు మాసాల క్రితమే వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి గట్టిగా పది మాసాలైనా కాలేదు. కూల్చివేత భయంతో పదేపదే కంపించిపోతున్న దృశ్యం కళ్లకు కడుతున్నది. ఇప్పుడు బిజెపి తన శాసన సభ్యులందరినీ హర్యానాలో క్యాంపులో ఉంచి కాంగ్రెస్ సభ్యులకు గాలం వేయడాన్ని ముమ్మరం చేసిన సూచనలు గట్టిగా కనిపిస్తున్నాయి. ఇందుకు ప్రతిగా జెడి(ఎస్) – కాంగ్రెస్‌లు కూడా క్యాంపు రాజకీయాలను ఆశ్రయించాయి.

మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేత సిద్ధరామయ్య ఇటీవల ఏర్పాటు చేసిన సిఎల్‌పి సమావేశానికి నలుగురు ఎంఎల్‌ఎలు గైర్హాజరు కావడం రాగల పరిణామాలకు సూచన అనిపించింది. మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సారథి యడ్యూరప్ప ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్య గమనించదగినది.కాంగ్రెస్ శాసన సభ్యులు ఆ పార్టీకి దూరమవుతున్నారు, పాలక భాగస్వామ్య పక్షాలు రెండింటి మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. ఇది ముందుముందు అగ్నిపర్వతంలా బద్దలు కావచ్చునని ఆయన బహిరంగంగా పేర్కొన్నారు. అంతేకాదు వందకు పైగా స్థానాలున్న పార్టీ (బిజెపి) ప్రతిపక్షంలో కూచోవడం కర్ణాటక శాసన సభ చరిత్రలోనే మొదటిసారి అని కూడా ఆయన అభిప్రాయపడ్డారు, అంటే తాము ఇంకెంత కాలం ప్రతిపక్షంలో కొనసాగబోమని, ఎలాగైనా అధికారాన్ని కైవసం చేసుకుంటామని స్పష్టం చేసినట్టయింది.

గత ఎన్నికలలో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్న కారణం చూపి యడ్యూరప్పకే ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాన్ని గవర్నర్ ఇచ్చినా శాసన సభలో మెజారిటీ నిరూపించుకోవడంలో విఫలమై ఆయన రాజీనామా చేయవలసి వచ్చింది. దానితో జెడి(ఎస్) – కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటయింది. బిజెపిని అధికారానికి దూరంగా ఉంచడం కోసం 78 మంది సభ్యుల బలమున్న కాంగ్రెస్ కేవలం 37 మంది గల జెడి(ఎస్) అధినేత హెచ్‌డి కుమారస్వామి నేతృత్వంలో ఉభయ పక్షాల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు బాట వేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం బిజెపి ప్రయోగిస్తున్న కూల్చివేత కుట్రలను తట్టుకుంటూ దినదిన గండంగా బతుకు ఈడుస్తున్నది. నలుగురు ఎంఎల్‌ఎలు కాంగ్రెస్‌ను వీడి బిజెపితో చేరినంత మాత్రాన తక్షణమే ప్రభుత్వానికి ముప్పు ఏర్పడకపోవచ్చు. కాని బిజెపి గాలం మరింత పదునుగా పని చేస్తే అది అసాధ్యంకాకపోవచ్చు. కుమారస్వామి బల పరీక్షకు సిద్ధమవుతుండగానే కాంగ్రెస్ సభ్యులను కొనుగోలు చేయడానికి బిజెపి ప్రయత్నించినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకు సాక్ష్యంగా మూడు ఆడియో టేపులను కాంగ్రెస్ విడుదల చేసింది.

కర్ణాటకలో ప్రాంతాలు, కులాల మధ్య విభేదాలు, ప్రాబల్య పోటీ కూడా కుమారస్వామి ప్రభుత్వం కింద మంట పెడుతున్నాయి. జెడి(ఎస్) – కాంగ్రెస్ పాలన ఉత్తర కర్ణాటకకు, లింగాయత్‌లకు వ్యతిరేకమైనదన్న ప్రచారం ఉన్నది. యడ్యూరప్ప బలమైన లింగాయత్ వర్గానికి చెందిన వారు. కాంగ్రెస్‌లోని లింగాయత్ ఎంఎల్‌ఎలు కొందరు బిజెపితో మంతనాలు సాగిస్తున్నారనే ప్రచారం ఈ నేపథ్యంలో ఊపందుకున్నది. అలాగే కాంగ్రెస్‌లో గల విభేదాలు తమకు తోడ్పడగలవని బిజెపి వారు ఆశిస్తున్నారు. ఏ పరిణామాల వల్ల అయినప్పటికీ కుమారస్వామి ప్రభుత్వం కూలిపోతే అది బిజెపి అధికార దాహం వల్లనే జరిగిందనే అభిప్రాయం నాటుకుంటుంది. ప్రజాస్వామ్యంలో సహజంగా ఏర్పడే నూతన వాతావరణంలో ప్రభుత్వాలు కూలిపోవడం జరిగితే వేరు మాటగాని ఇలా కప్పల తక్కెడ రాజకీయాలను పనికట్టుకొని ప్రోత్సహించి మార్పు తీసుకురాబోవడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. కర్ణాటక పరిణామాలు ఆ దిశగా జోరందుకుంటే బిజెపికి అది మరింత అప్రతిష్ఠ కలిగించగలదు.

సర్పంచ్‌తోనే నవశకం

‘Panchayat Raj is seen as good governance at the village level that can help in developing any village‘
– Mahathma Gandhi



సంక్రాంతి సంబరాలకు ముందే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సంరంభం ఊపందుకుంది. కొత్తగా బంజారా ఆవాసాలతో పాటు ఏర్పాటైన మరికొన్ని గ్రామ పంచాయతీలను కలుపుకొని అన్ని గ్రామాల్లో ఎన్నికలు ఈ మాసాంతానికి పూర్తయి నూతన పాలక వ్యవస్థలు నెలకొననున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారాలను దృష్టిలో ఉంచుకొని ఆయా గ్రామాల ఓటర్లు ఇది వరకటికన్నా సృజనాత్మకంగా ఆలోచించి ఆదర్శ వ్యక్తులను, సేవానిరతితో పాటు గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడే వారిని ఎన్నుకోవాలి.

మద్యం, నోట్లు పంపిణీ చేసే అభ్యర్థులను బేషరతుగా తిరస్కరించాలి. సర్పంచ్ పదవి చిన్నదే కావచ్చు, తలుచుకుంటే మాత్రం ఆ పదవిలోని వ్యక్తి గ్రామాన్ని అన్ని విషయాల్లో అగ్రగామిగా ఉంచగలరు. ఆ మేరకు ఆత్మవిశ్వాసం, దీక్ష, పట్టుదల పుష్కలంగా సర్పంచ్‌గా ఎన్నుకోబడే వ్యక్తికి ఉండాలి. కేవలం తమ ప్రాబల్యం చాటుకోవాలనే దుగ్ధ కాకుండా ఊరి బాగోగులపై శ్రద్ధ కనబరచే దిశగా ఆలోచించి ఉన్నంతలో రిజర్వు స్థానాల్లో సైతం విద్యావంతులు, ప్రగతి కాముకులను ఎన్నికోడానికి రాజకీయ పార్టీలు చొరవ చూపాలి. ఆదర్శ గ్రామ పంచాయతీల ఏర్పాటు బాధ్యత ప్రజల మీద కంటే రాజకీయ పార్టీల మీదే అధికంగా వుంది. ప్రజాస్వామ్యాన్ని క్రింద స్థాయి నుంచి బలోపేతం చేసే ఉద్దేశంతో భారత పార్లమెంటు 1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టం దేశానికి పట్టుగొమ్మలైన పల్లెవాసులకు వరం. గ్రామాల సుస్థిరతే దేశ సుస్థిరత అని ఊరకే వల్లెవేయడం కాదు ఏ గ్రామానికి ఆ గ్రామం సొంతంగా అభివృద్ధి చెందడానికి కావలసిన ప్రణాళిక రచన జరగాలి.(గామాభివృద్ధి ప్రణాళిక రూపొందించడంలో ‘గ్రామ సభ’ దే కీలక పాత్ర.

గ్రామ సభ నిర్వహణలో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పాటు వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, సర్పంచ్‌లు అతి ముఖ్యమైన వారు. గ్రామసభ చేసే తీర్మానాల అమలులో గ్రామ సచివాలయం ఒక అనుసంధాన సంస్థ. సాధారణంగా ఏ గ్రామానికైనా దాని సుస్థిరత కారకాల్లో మూడు అంగాలు ప్రధానమైనవి. అవి 1. విద్య 2. ఆరోగ్యం 3. మౌలిక సదుపాయాలు. అక్కడి ప్రభుత్వ పాఠశాలను పకడ్బందీగా నడుపుకోవడం ద్వారా స్థానిక బాలబాలికలకు ‘గుణాత్మక విద్య’ను అందించాల్సిన బాధ్యత గ్రామ పంచాయితీలదే. ప్రజారోగ్యం పారిశుద్ధ్యం పైనే అధారపడి వుంది. పారిశుద్ధ్యం వ్యవస్థను పటిష్ఠంగా అమలు పరచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేదా ఆరోగ్య సిబ్బందిని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత కూడా గ్రామ పంచాయతీదే. మురుగు కాల్వల నిర్వహణ, సామాజిక మరుగు దొడ్ల నిర్మాణం, ఇంటింటి మరుగు దొడ్లు, దోభీ ఘాట్లు నిర్మాణం, గృహవ్యర్థాల సేకరణ వంటి చర్యల ద్వారా జాతీయ స్థాయిలో నిర్మల్, స్వచ్ఛ భారత్ పురస్కారాలను అందుకోవచ్చు. వీధి దీపాల ఏర్పాటు, గ్రంథాలయ నిర్వహణ, మంచినీటి సరఫరా, రోడ్ల మరమ్మతు, కమ్యూనిటీ భవనాల నిర్మాణం నిర్వహణ, మెరుగైన సమాచార వ్యవస్థ, తపాలా కార్యాలయం, క్రీడా సాంస్కృతిక శాలలు, బ్యాంకు, మార్కెట్ తదితర ప్రజావసరాల్లో మండలం, జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని, సమన్వయాన్ని ఎప్పటికప్పుడు తీసికొని అభివృద్ధిలో నమూనాగా గ్రామ పంచాయతీ ఉండి తీరాలి. ఇందుకు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు రాజకీయ అక్షరాస్యత కంటే అధికంగా స్థానిక సంస్థల విధులు, నిధులు, నిర్వహణ పట్ల అవగాహన సమగ్రంగా ఉండాల్సి వుంది. అందుకే సర్పంచ్, ఉప సర్పంచ్‌లుగా విద్యావంతులను ఎన్నుకోవాల్సిన అవసరం గ్రామ ప్రజానీకానికి ఉంది.

గత కొంతకాలంగా గ్రామాలు రాజకీయ కక్షలు, కార్పణ్యాలకు నిలయాలుగా మారిపోయాయి. ఊళ్లు ప్రాతఃకాలం నుంచే మద్యం మత్తుతో తూలుతున్నాయి. గ్రామ రక్షక భటుల పర్యవేక్షణ పెరగడంతో నేర నమోదు తగ్గినప్పటికీ, మద్యం దుకాణాల కారణంగా ప్రజారోగ్యం పూర్తిగా క్షీణించింది. భర్తల అకాల మరణంతో వితంతువుల సంఖ్య పెరిగి ఇళ్లలో విషాదం అలుముకుంటున్నది. ‘మద్య రహిత గ్రామం’గా నడుపుకోవడంలో ఇతర గ్రామాలకు ఆదర్శంగా గ్రామ పంచాయతీ పని తీరు, నిర్ణయాలు ఉండగలగాలి. వలసలకు నిలయాలుగా కాకుండా ఉత్పత్తి క్షేత్రాలుగా ఊళ్లు విలసిల్లాలంటే స్థానికంగా కుటీర పరిశ్రమలు, ఉపాధి పనులు, వృత్తి నైపుణ్యాల శిక్షణా సంస్థలు నెలకొనేటట్టు గ్రామ పంచాయతీ ఒక మిషన్‌గా పనిచేయాలి. యువజన సంఘాలు, మహిళా పొదుపు గ్రూపులు, ఉద్యోగుల సేవా కేంద్రం, హితైషుల వితరణ కార్యక్రమాలను ప్రోత్సాహిస్తూ కలుపుకొని వెళ్తే సర్పంచ్‌లు తప్పక రాణించగలరు. పదవికి వన్నె తేగలరు. పదవికి వన్నెతెచ్చే వాళ్లే ఇవాళ తెలంగాణ అవసరం.

అధికారం చెలాయించడానికో, దర్ప ప్రదర్శన కొరకో పదవి కాదని సర్పంచ్ గుర్తెరగాలి. గతంలో గొప్పగా ప్రజల కొరకు పని చేసిన వారి అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలి. గ్రామంలో కుల వ్యవస్థ పునాదులు బలిష్టంగా ఉంటాయి. శాంతి సామరస్య వైఖరులను అవలంబిస్తూ సమైక్యతను మరింత అభివృద్ధి పరచాలి. పండగలు, పర్వదినాల నిర్వహణలో గ్రామంలోని పెద్దల సలహాలు, సూచనలు పాటిస్తూ ఈవెంట్ మేనేజ్మెంట్ వ్యూహంతో ముందు కెళ్లాలి. నిధులు కేంద్రం నేరుగా ఇచ్చినా, రాష్ట్రం ఇచ్చినా, స్థానిక వనరుల ఆధారంగా సమకూరినా వాటి ఖర్చు, వినియోగంలో పారదర్శకత, నిజాయితీ అడుగడుగునా పాటించాలి. ఎం.హెచ్.ఆర్.డి వంటి సంస్థలు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలకు ఉత్సాహంతో హాజరవ్వాలి. స్ఫూర్తివంతంగా సర్పంచ్ పదవి నిర్వహణకు అవసరమైన సృజనాత్మకతను విభిన్న పద్ధతుల్లో అందిపుచ్చుకోవాలి. పంచాయతీరాజ్ చట్టానికి లోబడి మొక్కుబడిగా కాకుండా, విధిగా విశాల దృక్పథంతో ప్రజలందరి సమక్షంలో గ్రామ సభ జరిపి తీర్మానాలను తీసుకోవాలి. అంతే గుణవంతంగా తీర్మానాలను అమలు జరపాలి కూడా. ఒక్కసారి గ్రామాన్ని అభివృద్ధి గాడిలో పడేస్తే తర్వాత వచ్చే సర్పంచ్‌తోవ తప్పినా ప్రజలే ప్రశ్నిస్తారు. అభివృద్ధితో పాటు, ప్రజలకు ప్రశ్నించే శక్తినిచ్చే గ్రామ పంచాయతీయే ఉన్నతమైంది.

గ్రామ అభివృద్ధికి సర్పంచ్ సూత్రధారి. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాత్రధారాలు. దీన్ని గ్రామ పంచాయతీలు చాటాలి. గ్రామ కార్యదర్శి పాలనా విధి విధానాలపరంగా రికార్డుల లేఖకుడిగా మాత్రమే కాకుండా ఒక దార్శనికుడిగా ప్రజలకు పాలకవర్గానికి అనుసంధానకర్తగా వ్యవహరించడం గ్రామాభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌కి తాను తప్పిదాలు చేస్తే తప్ప గ్రామ సర్వతోముఖాభివృద్ధికి ఎటువంటి ప్రతికూలతలు ఉండవు. వ్యవహారదక్షత మాటలకు చెందినది కాదు, ఆచరణకు సంబంధించినది. సర్పంచుల వ్యవహార దక్షత మీదనే తెలంగాణ రాష్ట్ర, గ్రామాల అభివృద్ధి ఆధారపడి వుంది. తెలంగాణ పునర్నిర్మాణంలో రెండో ప్రభుత్వం కాలంలో మూస పద్ధతికి స్వస్తి పలికి నూతన విధానానికి ప్రగతి శీలతకు అద్దం పట్టే పంచాయతీలకై సాగిన చిరకాల జన నిరీక్షణ ఫలించాలి.

డా. బెల్లి యాదయ్య
9848392680

చిన్నవ్యాపారుల పెద్దసమస్యలు



పోలం సైదులు
9441930361

> కూరగాయల వ్యాపారం చేసే మహిళలు పొద్దునే మార్కెట్టుకు వెళ్లి గంపలలో కూరగాయలు కొని, వీధుల వెంట తిరుగుతూ అమ్ముకోవడం చూస్తుంటాం. అంటే ఆ గంపలలో పట్టేవి పది నుండి ఇరవై కిలోలు, వారికి ఒక్క కిలోపైన మూడు నుండి ఐదు రూపాయల లాభం, అన్ని అనుకున్నట్లు అమ్ముడుపోతే రోజు కూలి పడుతుంది, ఒకవేళ అవి అమ్ముడు కాకపోయినా, చెడిపోయిన నష్టాలే. లాభాలు దేవుడెరుగు నష్టాలు రాకుంటే చాలు అని వ్యాపారం మొదలు పెడతారంటే ఆశ్చర్యం అక్కర లేదు .

తెల్లవారక ముందే చిక్కెంట్రుకలు కొంటాం, వాటికి బదులు రబ్బరు బుంగలు, చిన్న చిన్న స్టీల్ సామాన్లు ఇవ్వడం, పాత ఇనుప సామానుకై, ప్లాస్టిక్ వస్తువులకు, పాత న్యూస్ పేపర్లకు డబ్బులివ్వడం లేదా దానికి బదులు ఉల్లిగడ్డలు ఇవ్వడం చూస్తుంటాము .అది కూడా వారు ఉదయం లేచినప్పటి నుండి మొదలు పెట్టి మధ్యాహ్నం వరకే కొనసాగిస్తారు. వారిని చూస్తే తెలిసిపోతుంది వారి సంపాదనెంతో.

కూరగాయల వ్యాపారం చేసే మహిళలు పొద్దునే మార్కెట్టుకు వెళ్లి గంపలలో కూరగాయలు కొని, వీధుల వెంట తిరుగుతూ అమ్ముకోవడం చూస్తుంటాం. అంటే ఆ గంపలలో పట్టేవి పది నుండి ఇరవై కిలోలు, వారికి ఒక్క కిలోపైన మూడు నుండి ఐదు రూపాయల లాభం, అన్ని అనుకున్నట్లు అమ్ముడుపోతే రోజు కూలి పడుతుంది, ఒకవేళ అవి అమ్ముడు కాకపోయినా, చెడిపోయిన నష్టాలే. లాభాలు దేవుడెరుగు నష్టాలు రాకుంటే చాలు అని వ్యాపారం మొదలు పెడతారంటే ఆశ్చర్యం అక్కర లేదు .



చిన్న చిన్న పట్టణాలు, నగరాలలో రహదారుల ప్రక్కన ఎంతో మంది చిరు వ్యాపారులు వ్యాపారం చేస్తారు. పండ్లు , కూరగాయలు, చిన్న చిన్న వస్తువులు, తినుబండారాలు, కత్తులు పదును పెట్టడడం, వ్యవసాయ పనిముట్లు, గాజులు, పూసలు, దుస్తులు ఇలా విభిన్న రకాల వ్యాపారాలు చేయడం చూస్తూనే ఉంటాం. అందులో వాళ్ళు పని జేసేదంతా కేవలం పూట గడుపుకోవడానికే సరిపోతుంది. కానీ ఏదైనా అత్యవసర ఏర్పడితే ఇంకొకరిపై ఆధారపడే పరిస్థితులుంటాయి.

సమాజంలో బ్రతకాలంటే ఏదో ఒక పనిని చేయాలి కాబట్టి వారు స్వయం ఉపాధిని ఏర్పరచుకొని కొన్ని సందర్భాలలో అవస్థలు పడుతుంటారు. వీరిని ఆదుకునే వారే లేకుండాపోయారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కంపెనీలలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పిఎఫ్ , ఇఎస్ఐ, బోనస్, ఇంక్రిమెంట్స్ వుంటూ ఉద్యోగ భద్రత కల్గివుంటూ సంతోషంగా వుంటారు. స్వయం ఉపాధితో బ్రతికే చిరు వ్యాపారులకు ఎలాంటి సౌకర్యాలు లేక అనేకరకాల ఇబ్బందులకు గురవుతుంటారు. వారిని అర్థం చేసుకొని ప్రభుత్వాలు సైతం క్రింది విషయాలను పరిశీలించాల్సిన అవసరం ఉన్నది .

దారిద్ర్య రేఖకు దిగువనున్న చిరు వ్యాపారులకు చిన్న చిన్న పట్టణాలలో, నగరాలలో అధికారుల నుంచి, మరే ఇతర ఏ సిబ్బందితో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తూ , స్థలాన్ని నమ్ముకొని వ్యాపారం చేసేవారికి, స్థలాలను గుర్తించి ఉచితంగా కేటాయించాలి. నాలుగు చక్రాల తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వారికి ఉచితంగా వాటిని సమకూర్చాలి.వ్యాపారుల పెట్టుబడి నిమిత్తం, మధ్యవర్తులపై, వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతూ అధిక వడ్డీని చెల్లిస్తూ ఇబ్బందుల పాలు అవుతుంటారు. కావున స్వయం సహాయక సంఘాల ద్వారా లోన్లు మంజూరు చేయాలి. వ్యాపారానికి పెట్టుబడుల నిమిత్తం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, జారీ చేయడానికి ఒక యంత్రాంగాన్ని తయారు చేయాలి .

ఎలాంటి ప్రమాదాలకు గురైనా, లేదా ఏవైనా దీర్ఘకాలిక జబ్బుల బారిన పడినా నయా పైసా వారి నుండి ఆశించకుండా ఉచిత వైద్య సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలి మార్కెట్లలో ఎండ, వానల నుండి రక్షణకై తగిన ఏర్పాట్లను చేయాలి. పండ్లు, కూరగాయల వ్యాపారస్థుల కోసం కోల్డ్ స్టోరేజీలు నెలకొల్పి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలి. వివిధ కారణాల దృష్ట్యా అకాల మరణం సంభవిస్తే ఎలాంటి షరతులు లేకుండా జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించాలి .

గత కొంత కాలంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలలో నాణ్యత కొరవడుతున్నది, వాటి వల్ల శరీరానికి హాని కలిగే పరిస్థితులు దాపురిస్తున్నాయి, కారణం పెద్ద వ్యాపారస్థులు గిడ్డంగులను ఏర్పాటు చేసి కార్బైడ్‌ను ఉపయోగించి అతి తక్కువ సమయంలో కాయలు పండేలా చేయడం, కూరగాయల పెంపకానికి సైతం రసాయనాలతో శుద్ధి చేయబడిన విత్తనాలను వాడటం, ఎరువులు, క్రిమి సంహారక మందులు అధిక మోతాదులో వాడటం మూలంగా, రుచి లేకపోగా దానివల్ల అనారోగ్యబారిన పడటానికి అవకాశం ఇచ్చినట్లయింది. వాటిపై ఆధారపడి జీవించే, ప్రతి చిరువ్యాపారికి మేలు జరిగేలా చూస్తూ. ప్రజల ఆరోగ్యాలతో ఆడుకునే వ్యక్తులను చట్టపరంగా కఠినంగా శిక్షిస్తూ సమాజాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వాలదే.

ఈ పేజీకి రచనలు పంపవలసిన మెయిల్ :
editor@manatelangana.org

మరో గ్రంథాలయ ఉద్యమం అవసరం

తెలుగువారైన అయ్యంకి వెంకటరమణయ్య కృషితో మన దేశంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైంది. ఆయన దేశ వ్యాప్తంగా పర్యటించి పలు రాష్ట్రాలలో గ్రంథాలయాలను స్థాపించారు. 1912లో నవంబర్ 12న ఆనాటి మద్రాస్‌లో ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోషియేషన్ మీటింగ్‌ను రమణయ్య నిర్వహించారు. ఫలితంగా నవంబర్ 14న ‘జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని’ జరపాలని నిర్ణయించారు. 1968 నుండి నవంబర్ 14 నుండి 20 వరకు ‘జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు’ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అయ్యంకి కృషితోనే ‘ఇండియన్ లైబ్రరీ అసోషియేషన్’ ఏర్పడింది. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తారు. భారత ప్రభుత్వం అయ్యంకికి ‘పద్మ శ్రీ’ పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది.



ఆధునిక కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల, విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పెరగడం వల్ల విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్యపుస్తకాలకే విద్యార్థులు పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత పెద్దగా మొగ్గు చూడటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి నేటి విద్యార్థులు దూరమవుతున్నారు. ఈ రోజుల్లో పుస్తక ప్రచురణలు కష్ట సాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రింపబడే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటుంది. తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించి వందల కోట్ల రూపాయిలను కేంద్ర ప్రభుత్వం కేటాయించినప్పటికీ రాష్ట్ర విభజనతో నిధుల పంపకాలలో అయోమయం నెలకొంది. యువతలో ఎక్కువమంది ‘యూట్యూబ్’లో సినీ సాహిత్యానికే ప్రాధాన్యతనిస్తున్నారు. ‘యునెస్కో’ అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలున్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలు ఆధునీకరించబడ లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలను కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆరోజుల్లోనే అయ్యంకి గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాలని దానం చేసి ‘గ్రంథాలయ ఉద్యమ పిత’గా పేరు పొందారు. తెలుగు రాష్ట్రాలలో పుస్తక మహోత్సవాలను హైద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు వంటి ప్రముఖ పట్టణాలలో, జిల్లా కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి విద్యార్థులకు మార్కెట్‌లో వచ్చే కొత్తపుస్తకాలపై అవగాహన ఏర్పడటం లేదు. ఇటీవలే ఎస్.సి.ఇ. ఆర్.టి. ‘పఠనోత్సవము’ పేరుతో పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలనే దేశ వ్యాప్తంగా ఎన్.సి.ఆర్.టి.ఇ. వారు ఆయా విద్యాలయాల్లో నిర్వహించాల్సి వుంటుంది. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానికంగా వున్నటువంటి రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్ఠం చేయవచ్చు.గ్రామీణ ప్రాంతాలలోకూడా గ్రంథాలయాలను ఆధునీకరించాల్సిన అవసరం వుంది. పాఠశాలల్లో కూడా ఒకప్పుడు లైబ్రేరియన్స్ వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో అయ్యంకి వెంకటరమణ ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు ప్రారంభించాల్సిన అవసరం వున్నది.

– యం. రాంప్రదీప్
9492712836

కొత్త ఆత్మాహుతి శిల

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఆబాది రామగుండం దగ్గర లింగాపురం శివారులో మోడల్ స్కూల్ దగ్గరలో ముత్యాలమ్మ దేవతగా పూజించబడుతున్న విగ్రహ మొకటి వుంది. వాస్తవానికి ఈ శిల్పం ఆత్మాహుతి శిల. ఈ శిలను తెలంగాణ చరిత్ర బృందం కొత్తసభ్యుడు సముద్రాల శ్రీనివాస్ తన క్షేత్ర పర్యటనలో భాగంగా చూసాడు. ఈ శిల్పంలో రెండంతస్తులున్నాయి. కింది అంతస్తులో వంచిన వెదురుకర్ర కొసకు తన జుట్టును ముడివేసి కూర్చున్న భక్తుడు చేతులు జోడించి దైవప్రార్థన చేస్తున్నట్టు వుంది. పైఅంతస్తులో ద్విభుజియైన శక్తి దేవత చామరధారిణులతో కనిపిస్తున్నది. గతంలో లభించిన వీరశిలలలో ఇటువంటి ఆత్మాహుతులను చేసుకుంటున్న వీరశైవులు మైలారుల దృశ్యాలు కనిపిస్తాయి. తలలను స్వయంగా కోసుకునే వారు, కడుపులు చీల్చుకునే వారు, ఇతరుల చేత తల నరికించుకునేవారు ఈ శిలలలో కనిపిస్తారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో వున్న రాష్ట్ర పురా వస్తు మ్యూజియంలో ఇటువంటి శిలలు, కొన్నింటిని వారిపేర్లు రాసివున్న శాసనా లు వున్నాయి. జనగామ జిల్లా వనపర్తిలో ఇటువంటి స్త్రీ ఆత్మాహుతి శిల వుంది. కొత్తగా ఇపుడు ఈ వీరశిల వెలు గుకు నోచుకున్నది.



– శ్రీరామోజు హరగోపాల్,
– వేముగంటి మురళీకృష్ణ



ప్రతి ఆదివారం ప్రజాజీవన ప్రతిబింబం
మన తెలంగాణ
మన
మనపేజీ
మనందరిపేజీ
www.manatelangana.news
హైదరాబాద్ | ఆదివారం | 20 జనవరి | 2019

చలిపై పులి



నల్లగొర్రె ఉన్ని గొంగడి

కనుమరుగవుతున్న తెలంగాణ దక్కనీ రగ్గు



పల్లెటూరి తాతయ్య భుజాన గొంగడి బాధ్యతలా కనిపించేది. పశువులు కాసే చిన్నోడికి కవచంలా ఉండేది. తాతల జ్ఞాపకంగా మిగిలిపోయిన గొంగడి ఇటీవలి కాలంలో గత చరిత్రగా మిగిలిపోతోంది. తెలంగాణ సాహిత్య, సామాజిక, సాంస్కృతిక జీవనానికి ప్రతీకగా ఉన్న గొంగడి దక్కన్ ప్రాంతానికే ప్రత్యేకతగా నిలిచింది. వందల ఏళ్లుగా తెలంగాణ పల్లె జీవన సంస్కృతిలో భాగమైన ఈ గొంగడి ఇప్పుడు మాయమైపోతోంది. అవసరాల్లోంచి పుట్టుకొచ్చిన గొంగడి సంస్కృతి వేల కుటుంబాలకు జీవనాధారంగా కూడా ఉండింది. దక్కనీ జానపదాల్లో అడుగడుగునా కనిపించే గొంగడి ప్రపంచీకరణ ఫలితంగా 'మేడ్ ఇన్ తెలంగాణ'గా గుర్తింపు పొందింది. చలిలో వెచ్చదనాన్ని, మండుటెండలో చల్లదనాన్ని ఇచ్చే ఈ పేదోడి దుప్పటి కాలక్రమంలో కనుమరుగవుతోంది. తెలంగాణ సంస్కృతిలో విడదీయరానివిగా చెప్పుకునే వాటిల్లో గొంగడి ప్రత్యేకతే వేరు. చలిని తట్టుకోడానికి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన రగ్గులు ఉనికిలో ఉన్నాయి. కశ్మీర్ లాంటి చలి ప్రదేశాల్లో ఉండే ఊలు దుప్పట్లు ఒక రకమైతే దక్కనీ ప్రాంతంలో కనిపించే గొంగడి మరో రకమైనది. మారుతున్న జీవన విధానానికి తగినట్లుగా ఇప్పుడు ఆన్‌లైన్ మార్కెట్‌లో సింథటిక్ ఊలు దుప్పట్లు, రగ్గులు ఉనికిలోకి వచ్చాయి. ఈ నవీన సంస్కృతి గొంగడి ఉనికిని ప్రశ్నార్థకం చేశాయి. రంగురంగుల సింథటిక్ రగ్గులపై నేటి తరానికి ఆసక్తి పెరుగుతోంది. ముతకగా కనిపించే నల్లగొంగడిని వాడడం నామోషీగా భావిస్తున్నారు. నల్లజాతి గొర్రెలతో పాటే దక్కనీ ప్రతీకగా వెలుగొందిన గొంగడి క్రమంగా అంతరించిపోతోంది. అనేక సంవత్సరాలుగా గొంగళ్ల తయారీని నమ్ముకొని బతికిన చాలా కుటుంబాలు ఆ వృత్తికి ఇప్పుడు దూరమయ్యాయి. ప్రస్తుతం మెదక్ జిల్లా నారాయణ్‌ఖేడ్‌లో 20 కుటుంబాలే నేత గొంగళ్లను తయారు చేసి విక్రయిస్తూ జీవిస్తున్నాయి. ఈ కుటుంబాల్లోనూ పాతతరం వాళ్లు తప్ప నేటి తరం యువతీ యువకులు వృత్తికి పూర్తిగా దూరమయ్యారు.

నల్ల గొంగళ్ల తయారీ ఒక నైపుణ్య కళ



తెలంగాణ సంస్క తిలో నల్ల గొంగడి ప్రత్యేక స్థానముంది. దీనిలోని ప్రతి పోగూ ఆనాటి సాంప్రదాయాన్ని వెల్లడిస్తాయి. ఒకప్పుడు మనదేశ సైన్యానికి సైతం ఈ గొంగళ్ళు తెలంగాణ నుంచి జైళ్ళ శాఖ ద్వారా సరఫరా అయ్యేవి. ఇతర రాష్ట్రాలకూ వీటి సరఫరా జరిగేది. బరువుతో నిమిత్తం లేకుండా చలి నుంచి తట్టుకునే అవసరానికీ, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ గొంగళ్లను తయారు చేసేవారు. తయారీలోనే ప్రత్యేక జాగ్రత్తలు ఉండేవి. దక్కనీ నల్లజాతి గొర్రెల ఉన్నితో గొంగడి తయారవుతుంది. నల్లజాతి గొర్రెల ఉన్నిని సేకరించిన తర్వాత ఆ ఉన్నిని చేతితో వడికాల్సి ఉంటుంది. ఈ పనిని మహిళలు చేపడితే, మగవారు వడికిన ఉన్నిని ప్రత్యేక తరహాలోని మగ్గంపై గొంగడిగా నేస్తారు. గొర్రెల నుంచి బొచ్చు సేకరించి శుద్ధి చేసి దారంలా రూపొందించి నాలుగు అడుగుల వెడల్పు, ఆరడగుల పొడవైన గొంగడిని మగ్గంపై నేయడానికి కనీసం 25 రోజులు పడుతుంది. ఒక గొంగడి తయారు చేయడానికి ఏడాది వయసు దాటిన గొర్రెలు కనీసం 25 అవసరమవుతాయి. వాటి నుంచి మాత్రమే 2 అంచుల పొడవున్న గొర్రె బొచ్చు లభిస్తుంది. గొర్రె వయస్సు పెరిగే కొద్దీ వెంట్రుకల పొడవు తగ్గి గొంగళ్ల తయారీకి పనికి రాకుండా పోతుంది. గొంగడి తయారీలో ఊలును నూకటం చాలా ముఖ్యమైన అంశం. ఐదేళ్ల కిందట మూడు కేజీల ఊలును నూకితే రూ. 350 రూపాయలు లభించేది. ప్రస్తుతం రూ. 1800ల వరకు వస్తోంది. మూడు కేజీల ఊలును నూకటానికి మూడు వారాల సమయం పడుతుంది. నేసేవారికి ఒక్కో గొంగడికి రూ. 350 రూపాయలు కూలీ వచ్చేది. ఇప్పుడు అది రూ. 2000 వేల దాకా లభిస్తోంది. గొర్రెల నుంచి ఊలును ఏడాదికి రెండుసార్లు తీస్తారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా గొర్రెల నుంచి దీపావళి పండుగ తర్వాత ఉన్ని లభించేది. ఇప్పుడు వాతావరణ పరిస్థితుల్లో మార్పు రావడంతో రెండు నెలల ఆలస్యమవుతోంది. దీపావళి సమయానికి పత్తి పంట చేతికొస్తున్నందున మహిళలు, కూలీలు ఆ పనుల్లో నిమగ్నం కావడంతో గొర్రెల ఉన్ని అవసరాలకు వచ్చేవారు కాదు. దీంతో సంక్రాంతి వరకూ పడుతోంది. సమిష్టి జీవనం గడిపిన గొర్రెల కాపర్లు గొర్రెల నుంచి ఉన్నిని కత్తిరించడానికి వారిలో వారే డ్యూటీలు వేసుకునేవారు. ఒక గ్రామంలోని గొర్రెల కాపర్లందరికీ ఈ డ్యూటీ పడేది. మే నెల నుంచి రెండు మాసాల పాటు జరిగే గొర్రెల బొచ్చు కత్తిరింపులో ఒక్కో రోజు ఒక్కో బృందానికి డ్యూటీ పడేది. బొచ్చును కత్తిరించిన తర్వాత వాటిని ఊరి చెరువు దగ్గరకు తీసుకెళ్ళి శుభ్రంగా స్నానం చేయించడం, ఇంటిని కూడా పండుగకు శుభ్రం చేసుకున్నట్లుగా ఒక పవిత్ర కార్యంగానే కాపర్లు పాటించేవారు. గొర్రె నుంచి తీసిన ఉన్నిని విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బును ఇంటి అవసరాలకు కాకుండా గొర్రె పిల్లల్ని కొనడానికి, వృత్తిపరమైన అవసరాలకే వినియోగించేవారు.

> దక్కనీ గొంగళ్ళ తయారీకి నల్లజాతి గొర్రెలు మాత్రమే పనికొస్తాయి. గడచిన 20 ఏళ్ళుగా తెలంగాణలో నల్ల జాతి గొర్రెల సంఖ్య భారీగా పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వే లైవ్‌స్టాక్ రిపోర్టు ప్రకారం- 2010లో తెలంగాణ ప్రాంతంలో మొత్తం 1.35 కోట్ల గొర్రెలుంటే వాటిలో 18 లక్షలు మాత్రమే డక్కనీ (నల్లజాతి) గొర్రెలు. 2018 నాటికి రాష్ట్రంలో మొత్తం గొర్రెల సంఖ్య రెండున్నర కోట్లకు పెరిగింది. ఇందులో నల్లజాతి గొర్రెలు మాత్రం కేవలం 10 వేలు మాత్రమే ఉన్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

పడిపోతున్న నల్ల గొర్రెల సంఖ్య

దక్కనీ గొంగళ్ళ తయారీకి నల్లజాతి గొర్రెలు మాత్రమే పనికొస్తాయి. గడచిన 20 ఏళ్ళుగా తెలంగాణలో నల్ల జాతి గొర్రెల సంఖ్య భారీగా పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వే లైవ్‌స్టాక్ రిపోర్టు ప్రకారం 2010లో తెలంగాణ ప్రాంతంలో మొత్తం 1.35 కోట్ల గొర్రెలుంటే వాటిలో 18 లక్షలు మాత్రమే డక్కనీ (నల్లజాతి) గొర్రెలు. 2018 నాటికి రాష్ట్రంలో మొత్తం గొర్రెల సంఖ్య రెండున్నర కోట్లకు పెరిగింది. ఇందులో నల్లజాతి గొర్రెలు మాత్రం కేవలం 10 వేలు మాత్రమే ఉన్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. స్థానిక వాతావరణ పరిస్థితులకు నల్లగొర్రెలు తట్టుకుని నిలబడడమే కాక ఆత్మరక్షణలో భాగంగా ఉన్ని ఉత్పత్తిని సమతుల్యం చేసుకుంటాయి. ఆరు నెలలకల్లా ఒక్కో నల్లగొర్రెపై కనీసంగా రెండున్నర అంగుళాల పొడవైన ఉన్ని ఉత్పత్తి అవుతుంది. కాపర్లు ప్రత్యేక తరహా కత్తెరలను ఉపయోగించి ఆ ఉన్నిని కత్తిరిస్తారు. కానీ ప్రకృతిలో వచ్చిన మార్పులతో నల్లగొర్రెల సంఖ్య తగ్గిపోవడంతో పాటు ఆ ప్రభావం ఉన్ని ఉత్పత్తిపై కూడా పడింది. మేత మేసే ప్రాంతంలో నీటి కుంటలు లేకపోవడం, వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకోవడం, గొర్రెలు జబ్బుల బారిన పడినప్పుడు వైద్య సేవలందించడంలో ఉన్న సమస్యలు తదితరాలన్నీ నల్లగొర్రెల సంఖ్య పడిపోవడానికి కారణాలయ్యాయి. గొర్రెలు ఉన్ని ఉత్పత్తి చేసుకోవడంపై కూడా పడింది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న విధ్వంసం, పరిశ్రమల నుంచి కాలుష్యం వెలువడడం, పత్తి పంటల విస్తీర్ణం పెరగడం, వాటికోసం వాడే పురుగు మందులు, రసాయనాలు కూడా అన్ని రకాల గొర్రెల ఆహారంపై ప్రభావం చూపుతున్నాయి. మొక్కలు, గాలి విషతుల్యంగా మారడంతో గొర్రెలకు కొత్త రోగాలు సోకుతున్నాయి.

మాంసం అవసరాలతో పెరిగిపోయిన తెల్ల, ఎర్ర గొర్రెల సంఖ్య

సమైక్య రాష్ట్రంలో మాంసం అవసరాల నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి ఎర్ర, తెల్ల గొర్రెల దిగుమతి గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకోవడంతో గడచిన రెండు దశాబ్దాలుగా ఈ దిగుమతి ఊపందుకుంది. దీంతో తెలంగాణ ప్రాంతంలో నల్లగొర్రెల కంటే దిగుమతి అవుతున్న గొర్రెలే పెరిగాయి. అయితే ఐదేళ్ళ క్రితం వచ్చిన తుపాను కారణంగా నెల్లూరు, మిశ్రమ జాతికి చెందిన గొర్రెలు ఎక్కువగా మరణించాయి. కానీ దక్కనీ గొర్రెలు మాత్రం ఇలాంటి అనేక విపత్తులను తట్టుకొని నిలబడగలిగాయి. గొంగళ్ళలో నల్ల గొంగళ్ళకే ఎక్కువ డిమాండ్ ఉంటోంది. గొర్రెల నుంచి ఉత్పత్తి అయ్యే నాలుగైదు రకాల ఊలులో నల్ల రంగు ఉన్నికే ఎక్కువ మన్నిక ఉంటుంది. నల్ల గొంగడి ఇచ్చినంత వెచ్చదనాన్ని మరే రంగు గొంగళ్ళు ఇవ్వకపోవడంతో గొర్రెల కాపర్లు వీటినే ఎక్కువగా వినియోగిస్తారు. మాంసం అవసరాలకు ఎర్ర, తెల్ల గొర్రెలు తక్కువ రోజుల్లోనే పని కొచ్చే పరిస్థితుల కారణంగా ప్రభుత్వం ఈ విధాన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని పశువుల కాపర్లు కూడా వాటివైపే మొగ్గు చూపారు. సంతల్లో క్రయ విక్రయాల్లో నల్ల జాతి కంటే నెల్లూరు లాంటి ప్రదేశాల నుంచి దిగుమతి అవుతున్న తెల్ల, ఎర్ర గొర్రెలకే డిమాండ్ ఎక్కువగా ఉండడం ఇందుకు కారణమైంది. నల్లగొర్రెలతో పోలిస్తే తెల్ల, ఎర్ర గొర్రెల బొచ్చు ప్రతికూల వాతావరణ పరిస్థితులకు తట్టుకుని నిలబడలేకపోతోంది. కంపలు తగిలినా రాలిపోతూ ఉంది. అందుకే ఎర్ర, తెల్ల గొర్రెల బొచ్చు గొంగళ్ళ తయారీకి పెద్దగా ఉపయోగపడడంలేదు.

గొంగళ్ళ తయారీ నుంచి ఇతర పనులకు

ఎర్ర, తెల్ల గొర్రెల నుంచి ఉన్ని ఉత్పత్తి పెద్దగా లేకపోవడంతో పాటు ఆ ఉన్ని గొంగళ్ల తయారీకి అనుకూలంగా ఉండదు. ఉన్ని సేకరణకు నల్ల గొర్రెలు మాత్రమే ఏకైక వనరుగా ఉంది. దక్కన్ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం అధ్యయనం ప్రకారం ప్రస్తుతం గొంగళ్ల తయారీ మెదక్ జిల్లాలో తప్ప తెలంగాణలో మరెక్కడాలేదు. గతంలో ఈ జిల్లాలోని నారాయణ్‌ఖేడ్ పరిసర ప్రాంతాల్లోని చాలా ఊళ్ళలో కనీసం రెండు, మూడు కుటుంబాలు గొంగళ్లను తయారు చేసేవి. వాటిపైనే ఆధారపడి బతికేవి. సామాజికంగా గొల్ల, కురుమలు మాత్రమే గొంగళ్ళను తయారుచేస్తారు. కానీ వాటి వినియోగం మాత్రం కులాలకు అతీతంగా ఉంటుంది. జమీందారీ వ్యవస్థ ఉనికిలో ఉన్నప్పుడు గొంగడిని ధరించడం సంపన్నులకు ఒక సామాజిక హోదాగానే ఉండేది. కానీ గొర్రెలు కాయడంపైనే ఆధారపడే వారు మాత్రం ప్రకృతి నుంచి రక్షణ కోసం వినియోగించేవారు. ప్రస్తుతం నారాయణ్‌ఖేడ్, శివ్వంపేట, బిజిలీపూర్ ప్రాంతాల్లో 20 కుటుంబాలే గొంగళ్ళ తయారు చేస్తున్నాయి. నల్లజాతి గొర్రెలు సంతృప్తికరంగా ఉన్నప్పుడు వాటి ఉన్నిపై ఆధారపడి గొంగళ్ళ తయారీ బాగానే జరిగేది. అందువల్లనే తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో దాదాపు 600 వరకు ఉన్ని సహకార సంఘాల పనిచేశాయి. ఈ సంఘాలు గొంగడి నేతను ప్రోత్సహించటంతో పాటు ఉన్ని సేకరణపై కూడా దృష్టి పెట్టేవి. గొంగళ్ళను యంత్రాలపై తయారుచేసే మిల్లులకు కూడా ఉన్నిని సరఫరా చేసేవి. ఒక్కో సంఘంలో సుమారు 500 నుంచి 1000 మంది సభ్యులుండేవారు. ప్రత్యక్షంగా సుమారు ఐదు లక్షల కుటుంబాలు, పరోక్షంగా మరో ఐదు లక్షల కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి ఆర్థికంగా భరోసా పొందేవి. నల్ల గొర్రెలు లేకపోవడంతో వీరంతా ఇప్పుడు ఇతర పనులవైపు మొగ్గు చూపుతున్నారు.



ఆరోగ్య ప్రదాయిని నల్ల గొంగడి

నల్లటి గొంగడి ఆరోగ్య ప్రదాయిని. ఎన్ని రకాల దుస్తులు, సదుపాయాలు అందుబాటులోఉన్నా కాలానికి తగినట్లు సేవలందించడంలో నల్లగొంగడి ప్రత్యేకతే వేరు. అందుకే తెలంగాణ జీవితంలో, సంస్కృతిలో, ఆటపాటల్లో భాగమైంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల్లో దసరా పండుగ తర్వాత జరుపుకునే అలాయ్ బలాయ్‌లోసైతం నల్లగొండికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. గోచి, గొంగడి తెలంగాణ సంస్కృతిలో కళా రూపాలుగా ఉండేవి. ఇంతటి ఘన చరిత్ర ఉన్న గొంగడి ఇప్పుడు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. వీటి ధరలూ పెరిగాయి. ఉన్ని సేకరణ కష్టం కావడంతోపాటు గొంగడి ఉత్పత్తి వ్యయమూ పెరిగింది. ఒక్కో గొంగడి ఖరీదు రూ. 6000 నుంచి రూ.9,000 వరకు పలుకుతోంది.



బి.అరుణ్ కుమార్
రిపోర్టర్, మనతెలంగాణ
8106162612

చేనేతకు ప్రభుత్వం చేయూత

పరిశ్రమలు, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్

మన తెలంగాణ/ హైదరాబాద్: రాష్ట్రంలో చేనేత కార్మికుల నైపుణ్యం పెంచటానికి ప్రభుత్వం చేస్తున్న కృషి సత్ఫలితాలిస్తోందని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష రంజన్ వెల్లడించారు. దీనికి మైక్రోసాఫ్ట్, నిఫ్ట్ లాంటి సంస్థలు ఇస్తున్న తోడ్పాటు అభినందనీయ మని ఆయన పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) సంస్థలు సంయుక్తంగా రూపొందించిన క్యాడ్, కలర్ ఫర్ హ్యాండ్లూమ్ వీవింగ్ శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. హైదరాబాద్ నిఫ్ట్ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేనేత వస్త్రాల విక్రయం కోసం మైక్రోసాఫ్ట్ రూపొందించిన 'రివైవ్' ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. సంవత్సరం నుంచి చేనేత కార్మికులకు ఇస్తున్న శిక్షణ పురోగతి సాధిస్తోందని, కొత్త డిజైన్లతో వస్తున్న చేనేత వస్త్రాలకు మంచి డిమాండు కూడా ఉందని జయేష్ రంజన్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 13 క్లష్టర్లు ఉంటే ఐదింటిలో శిక్షణ సాగుతోందని, మిగిలిన వాటిలో కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కనుమరుగవుతున్న చేనేత కళకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు మైక్రోసాఫ్ట్ కృషిచేస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ బిజినెస్ మేనేజ్‌మెంటు డైరెక్టరు చిత్రాసూద్ వెల్లడించారు. చేనేత కార్మికుల్లో నైపుణ్యం పెంపొందించి, ఆదాయ మార్గాలను రెట్టింపు చేయడం కోసం కృషిచేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా నిఫ్ట్‌తో కలిసి క్యాడ్, కలర్ ఫర్ హ్యాండ్లూమ్ వీవింగ్ శిక్షణా కార్యక్రమం రూపొందించినట్టు వివరించారు. అలాగే ఉత్పత్తులను విక్రయించుకొనేందుకు reweav.in పేరుతో ఈకామర్స్ సైట్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా క్యాడ్‌లో శిక్షణ పూర్తిచేసుకొన్న వంద మంది చేనేత కార్మికులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

'బాబు' జిమ్మిక్కులను ప్రజలు నమ్మరు

మన తెలంగాణ/హైదరాబాద్:ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న జిమ్మిక్కులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని లోటస్‌పాండ్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవ నినాదంలో ఢిల్లీ పీఠాన్ని ధిక్కరించి ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని, అయితే ఎన్టీఆర్ వర్ధంతి రోజు చంద్రబాబు తెలుగు జాతి గురించి నీతులు వల్లించడం విచారకరమన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి నాడు ఆయన విగ్రహం ఎదుట నిలబడిన చంద్రబాబును చూస్తుంటే గాంధీని హతమార్చిన గాడ్సే గుర్తుకు వచ్చారన్నారు.

అడవుల పెంపునకు ప్రత్యేక చొరవ



మన తెలంగాణ / హైదరాబాద్ : అటవీ పునరుద్ధరణ, అడవుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అటవీశాఖ డైరెక్టర్ జనరల్ సిద్ధాంత దాస్ తెలిపారు. ఇందుకోసం ప్రతీ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అడవులతో పాటు అటవీ ప్రాంతం వెలుపల కూడా తోటలను పెంచాల్సి ఉందన్నారు. సిఫామ్, ఫారెస్టు ఇన్‌స్టిట్యూట్, జీవ వైవిధ్యం, ఫారెస్టు అసోసియేషన్, ఐపిఎంఎ, ఐపిపిటిఎ, ఐఎఇరిపిఎంఎల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం దూలపల్లిలోని ఫారెస్టు ఆకాడమిలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అటవీశాఖ డైరెక్టర్ జనరల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకున్న అనూహ్య మార్పులను తమ అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా మలుచుకునేందుకు అడవులను భారీగా పెంచాల్సిన అవసరముందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్‌ను కూడా జారీ చేసిందని తెలిపారు. ప్రకృతి ద్వారా సహాయం పొందేందుకు అటవీశాఖ నాణ్యతను పెంచాలని సూచించారు. ఈ అంశాలను ప్రతి రాష్ట్ర ప్రభుత్వం సవాలుగా స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫ్లెయాష్ సెంటర్, రీసెర్చ్ సెంటర్ సెక్రెటరీ జనరల్ డాక్టర్ విమల్ కుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా చేసిన ప్రయోగాలకు నేడు మంచి ఫలితాలు అందుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అటవీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరముందన్నారు. అటవీ శాఖలో అందుబాటులోకి ప్రతి సాంకేతిక అంశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు విదేశీ ప్రతినిధులతోపాటు ఇతర అధికారులు రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులు విస్తృతంగా చర్చించారు.

రైతుబంధు దీపస్తంభం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమానికి హాజరైన అన్నాహజారే అనంతరం విలేకరులతో మాట్లాడారు. రైతుబంధు రైతుల పాలిట ఆశాదీపమన్నారు. రైతుబంధు మంచి పథకమని, రైతులకు ఇలాంటి పథకం అవసరమన్నారు. ప్రతిరాష్ట్రంలో ఈ పథకం అమలు చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ పథకం సముద్రంలో దీపస్తంభం లాంటిదని ఆయన పేర్కొన్నారు. సమర్థ నాయకత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందన్నారు. కేంద్రానికి వ్యాపారులపై ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని ఆయన ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తున్నామని కేంద్రం అబద్ధాలు చెబుతోందన్నారు. వ్యవసాయ అభివృద్ధికి నీరు, నీటికోసం ప్లానింగ్‌తో పాటు పంటలకు సంబంధించిన ప్రణాళిక సరైన మార్కెటింగ్ వసతులు కల్పించినప్పుడే రైతుల జీవితాలు బాగుపడతాయని, కానీ ప్రస్తుతం ఉన్న తరుణంలో రైతులను పట్టించుకోవడం లేదన్నారు.

ప్రధాని మోడీ హామీని విస్మరించారు

ఈనెల 30 నుంచి నిరాహార దీక్ష చేస్తానని అన్నా హజారే తెలిపారు. లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013లో తయారయ్యిందని 2014 సంవత్సరంలో చట్టరూపం దాల్చిందన్నారు. తాను అధికారంలోకి రాగానే లోక్‌పాల్‌ను నియమిస్తామని ప్రధాని మోడీ ప్రకటించారని, అయితే ఇప్పటివరకు అది అమలు చేయలేదన్నారు. గడిచిన 5 సంవత్సరాలుగా వీటిపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనికి నిరసనగా ఈనెల 30వ తేదీ నుంచి తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ఆయన ప్రకటించారు.

సిఎం కెసిఆర్‌కు జగన్ లేఖ

మన తెలంగాణ / హైదరాబాద్ : అంతర్ రాష్ట్ర ఉద్యోగుల బదిలీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తయ్యేందుకు సహకరించాలని, మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వైఎస్‌ఆర్‌సిపి నేత జగన్ లేఖ రాశారు. ఇందుకు అవసరమైన పరస్పర బదిలీలకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వ విభజన కమిటీ ఉత్తర్వులను జారీ చేసేలా చొరవ తీసుకోవాలని ఆ లేఖలో వివరించారు. అంతర్ రాష్ట్ర ఉద్యోగుల బదిలీ ప్రక్రియలో జరుగుతున్న జాప్యంతో రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఉద్యోగుల్లో చాలా మంది అసంతృప్తికి గురవుతూ, రెండు రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసుకుంటున్న సమయంలో జగన్ ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాయడం గమనార్హం. బదిలీ ప్రక్రియ వీలైనంత తొందరగా పూర్తి కావడం కోసం తగిన సహకారం ఇవ్వాలని, విభజన కమిటీ సవరించిన ఉత్తర్వులు వెలువడేలా చొరవ తీసుకోవాలని ఆ లేఖలో కోరారు.

టిఆర్‌టి ఎంపిక జాబితాలు

మనతెలంగాణ/హైదరాబాద్ : ఉపాధ్యాయ నియామక పరీక్షలో వివిధ కేటగిరీల్లో 925 పోస్టులకు నిర్వహించిన పరీక్షలో అర్హులైన అభ్యర్థుల జాబితాను టిఎస్‌పిఎస్‌సి ప్రకటించింది. ఇందులో స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి, పిఇటి పోస్టులున్నాయి. ఎస్‌జిటి ఉర్దూ మీడియం కింద 636 పోస్టులు ఉంటే, అందులో 320 పోస్టులకు అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో ఖాళీగా మిగిలినట్లు టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి ఎ.వాణిప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో 35 మంది వికలాంగుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ గణితం తెలుగు మీడియంలో 215 పోస్టుల్లో 16 వికలాంగ పోస్టుల ఫలితాలు వైద్య నివేదికలు అందిన తర్వాత వెల్లడిస్తామని చెప్పారు. ఇందులో మరో 8 ఖాళీల ఫలితాలు న్యాయ వివాదాల కారణంగా నిలిపివేసినట్లు వివరించారు. వివిధ మీడియం, సబ్జెక్టుల్లో అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో 16 పోస్టులు భర్తీ కాలేదన్నారు. ఎంపికైనవారి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.







రాష్ట్రం నెం.1

(మొదటిపేజీ తరువాయి)

చేస్తుందన్నారు. ఎస్‌టిలకు10 శాతం, మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసిందని వీటిపై కేంద్రంతో రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ఐకెపి ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు.

మార్చి నెలాఖరుకు వందశాతం భగీరథ పూర్తి

మార్చి నెలాఖరు నాటికి మిషన్ భగీరథ పనులు వందకు వంద శాతం పూర్తి చేసి, ప్రతీ ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించనున్నట్లు గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని మొత్తం 66 మున్సిపాలిటీలకు, 23,968 జనావాసాలకు సురక్షిత నీరు అందించడం లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికే 56 మున్సిపాలిటీలకు, అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ ద్వారా ప్రస్తుతం మంచినీళ్లు అందుతున్నాయన్నారు. 18,612 జనావాసాలలో ప్రతీ ఇంటికి నల్లాలు బిగించి, మంచినీరు అందిస్తున్నారన్నారు.

రాబోయే కాలంలో ప్రాజెక్టులకు రూ.1.17 లక్షల కోట్లు

నీటిపారుదల రంగానికి రాబోయే కాలంలో రూ.1,17,000 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేస్తోందన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో రూ.77,777 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఈ ఐదేళ్ల కాలంలో పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతీఘాత చర్యలను అధిగమించిందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కూడా అన్ని అనుమతులు సాధిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును స్వయంగా పర్యవేక్షించిన కేంద్ర జలసంఘం ప్రభుత్వ కృషిని ఎంతగానో కొనియాడిందన్నారు. ఇప్పటికి నాలుగు దశల్లో మిషన్ కాకతీయ కింద 20,171 చెరువుల పునరుద్ధరణ పూర్తయిందన్నారు. వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన రాజేందర్ సింగ్ మిషన్ కాకతీయ ద్వారా బాగుపడిన వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ చెరువులో పుట్టిన రోజు చేసుకుని ప్రశంసించారన్నారు.

సోలార్‌లో దేశంలోనే రెండోస్థానం

ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కోసం పారిశ్రామిక వేత్తలు ఇందిరాపార్కు వద్ద ధర్నాలకు దిగేవారన్నారు. 800 మెగావాట్ల కెటిపిఎస్ 7వ దశ నిర్మాణాన్ని కేవలం 42 నెలల రికార్డు సమయంలో పూర్తి చేసి, విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. 1080 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంటు ఈ ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభించనుందన్నారు. 4వేల మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రామెగా పవర్ ప్లాంటు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికి 3,613 మెగావాట్ల సోలార్ విద్యుత్‌తో దేశంలో కర్ణాటక రాష్ట్రం తర్వాత తెలంగాణ రెండో స్థానంలో నిలవడం గర్వంగా ఉందన్నారు. వినియోగంలోనూ మొదటిస్థానంలో ఉన్నామన్నారు. దేశంలో వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రమన్నారు.

రైతుబంధు రోల్ మోడల్

రైతు బంధు పథకం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందిందన్నారు. పెట్టుబడి కోసం ఎకరానికి రూ. 4వేల చొప్పున రెండు పంటలకు రూ. 8 వేలు దక్కుతుండంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ఈ పథకాన్ని ఐక్యరాజ్యసమితి ప్రశంసించడం గర్వకారణమన్నారు. రైతుబంధు పథకం దేశంలో ఇప్పుడు ఓ రోల్ మోడల్ పథకంగా మారిందని, చాలా రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ప్రముఖ వ్యవసాయార్థిక నిపుణులు అశోక్ గులాటి లాంటి వాళ్లు వ్యవసాయ సంక్షోభానికి రైతు బంధు తరహా పథకం మాత్రమే పరిష్కారమని పేర్కొన్నారు. రైతుబీమా కింద ఇప్పటి వరకు 5,675 మంది రైతుల కుటుంబాలకు రూ. 283 కోట్లు అందించారన్నారు. భూముల రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో వంద శాతం పారదర్శకత సాధించేందుకు సమూల సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

జిఎస్‌టిలో టాప్

రాష్ట్ర సొంత ఆదాయ వనరులు గణనీయంగా అభివృద్ధి చెందయన్నారు. 2014 నుంచి 2018 వరకు నాలుగు సంవత్సరాల కాలంలో 17.17 శాతం సగటు వార్షిక ఆదాయ వృద్ధిరేటు నమోదైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నవంబర్ నెల నాటికి 29.93 శాతం ఆదాయాభివృద్ధి రేటు సాధించిందన్నారు. జిఎస్‌టి వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.



గొర్రెలు, చేపల పంపిణీ

గొర్రెల పంపిణీ కింద ఇప్పటికే 75 లక్షల గొర్రెలు పంపిణీ చేసిందన్నారు. పెరిగిన జీవ సంపదతో ఇప్పటికే రూ.1200 కోట్లకు పైగా ప్రయోజనం గొల్ల కుర్మలకు చేకూరిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు.

చేనేతకు ప్రోత్సాహం

నేత కార్మికులు నేసే వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. చేనేత, మరమగ్గాలవారికి నూలు, రసాయనాలపై 50 శాతం సబ్సిడీని కల్పిస్తున్నదన్నారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు వరంగల్ లో మెగా టెక్స్ టైల్ పార్కు, సిరిసిల్ల, గద్వాలలో టెక్స్ టైల్ హబ్స్ ఏర్పాటు చేస్తోందన్నారు. నవీన క్షౌరశాలలు పెట్టుకునేందుకు నాయీ బ్రాహ్మణులకు, బట్టలు ఉతికే అధునాతన యంత్రపరికరాలు కొనుగోలు చేసేందుకు రజకులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కల్లుగీత వృత్తిని ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది సంఖ్యలో తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టిందన్నారు.

గురుకులాలు

రాష్ట్ర ప్రభుత్వం అన్ని హంగులతో, రికార్డు స్థాయిలో 542 కొత్త గురుకులాలు ఏర్పాటు చేసిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బిసిల కోసం మరో 119 రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం ప్రారంభించనుందన్నారు. ఎస్‌సి,ఎస్‌టి విద్యార్థినుల కోసం డిగ్రీ గురుకులాలను కూడా ప్రారంభించిందన్నారు.

కంటి వెలుగు.. బస్తీ దవాఖానాలు

అన్ని గ్రామాలు, పట్టణాల్లోని అన్ని డివిజన్లలో కంటిలోపంతో బాధపడే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, అద్దాలు అందించడంతో పాటు శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు తరహాలోనే చెవి, ముక్కు, గొంతు, దంత సంబంధమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో ప్రతీ పది వేల మందికి ఒకటి చొప్పున బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కెసిఆర్ కిట్ అమలుతో ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.

మరో రెండు జిల్లాలు

కొత్తగా నారాయణపేట, ములుగు జిల్లాలను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. 43 రెవెన్యూ డివిజన్ల సంఖ్యను 69కి పెంచుకున్నామన్నారు. 459 మండలాలను 584 మండలాలుగా చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 1,326 ప్రత్యేక ఎస్‌టి గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేసింది. అలాగే రాష్ట్రంలో తొమ్మిది పోలీస్ కమీషనరేట్లతో పాటు కొత్త పోలీస్ సబ్ డివిజన్లను, కొత్త సర్కిళ్లను, కొత్త పోలీస్ స్టేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. స్థానికుల హక్కులు పరిరక్షించటం కోసం, ప్రభుత్వం కొత్త జోనల్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్ లో త్వరలోనే అంతర్జాతీయ స్థాయి పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం కానుందన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో రాష్ట్రం దేశానికే తలమానికంగా ఉందన్నారు.

మూతపడిన ఫ్యాక్టరీల పునరుద్ధరణ

టిఎస్ ఐపాస్‌తో రాష్టంలో ఇప్పటి వరకు 8వేల పరిశ్రమలకుఅనుమతులు లభించగా అందులో 5,570 పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించయన్నారు. లక్షా ముప్పై రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తరవచ్చాయన్నారు. 8.37 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఐటి ఎగుమతులు ఈ ఏడాది లక్ష కోట్ల రూపాయలకు చేరుకున్నాయన్నారు. ఐటి పరిశ్రమను రాష్టంలోని ఇతర నగరాలకు విస్తరించడంలో రాష్ట్ర ప్రభుత్వం సఫలమవుతోందన్నారు.

రానున్న ఐదేళ్లలోనూ

రానున్న ఐదేళ్లలోనూ రాష్ట్రం సమగ్రాభివృద్ధిని దృష్టిలోఉంచుకుని, ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన లక్ష్యాలను, ప్రణాళికలను, పథకాలను నిర్దేశించుకుంటూ ప్రభుత్వం పురోగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల బతుకుల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసే బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రజలు అందించిన అపూర్వ విజయం పునాదిగా రాష్ట్ర ప్రభుత్వం పునరంకితమవుతుందన్నారు.

కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే

(మొదటిపేజీ తరువాయి)

అనే అంశంపై నిర్వహిస్తున్న 'అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు' హెచ్ఐసిసిలోని నోవాటెల్ హోటల్‌లో శనివారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో భాగంగా వాక్ ద టాక్ ఆన్ యూత్ డెవలప్‌మెంట్ అంశంపై ప్రముఖ జర్నలిస్ట్ శేఖర్‌గుప్తా ఆధ్వర్యంలో ప్యానల్ డిస్కషన్ జరిగింది. ఈ చర్చలో ఎంపిలు కవిత, అసదుద్దీన్ ఓవైసీ, గౌరవ్‌గగోయ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఈ ముగ్గురు ఎంపిలు సమాధానమిచ్చారు. కాశ్మీరుకు చెందిన ఓ యువకుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎంపి అసదుద్దీన్ జమ్మూకశ్మీర్ గురించి మాట్లాడారు. కాశ్మీరులో నివసించే ప్రజలు కూడా భారతీయులేనని ఆయన పేర్కొన్నారు. జమ్మూకాశ్మీర్‌లో రాజకీయాలు మారాల్సిన అవసరం ఉందన్నారు. అక్కడి యువత రాజకీయాల్లోకి రావాలని అయితే వారు జాతీయ పార్టీలో చేరవద్దని, ఆ పార్టీల్లో ఎదుగుదల ఉండదని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్ సమస్య మీద ఎలాంటి పాలసీలు లేవన్నారు. జాతీయ పార్టీలు (కాంగ్రెస్, బిజెపి)లు ఇప్పటివరకు కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపలేకపోయాయన్నారు. కాశ్మీర్‌లో గన్ సంస్కృతి పోవాలన్నారు. రేపు అన్ని పేపరల్లో ఇదే ప్రధాన వార్తగా ఉంటుందని ఆయన చమత్కరించారు. ప్రభుత్వ నిర్ణయాలు, విధానాల్లో యువత ప్రాతినిధ్యం పెరిగితే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. తన ప్రసంగాలు విద్వేషపూరితంగా ఉన్నాయంటే అవి నలుగురిలో ఆలోచనలు రేకెత్తించడానికే అని ఆయన వ్యాఖ్యానించారు. తన దృష్టిలో మహాత్మాగాంధీ కంటే భారతరాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ గొప్పవారని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో యువత గణనీయంగా పెరగాలని ఓవైసీ అభిప్రాయపడ్డారు. అయితే జాతీయ పార్టీల్లో చేరితే యువత ఉన్నత స్థానాలకు ఎదగలేరని ఆయన వ్యాఖ్యానించారు. యువత ప్రాతినిధ్యం పెంచేందుకు ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసేందుకు కనీస వయస్సును 20 ఏళ్లకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు 49 సంవత్సరాలు వచ్చాయని ఇంకా తనను యువనాయకుడిగానే గుర్తిస్తున్నారని ఆయన చమత్కరించారు.

మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించాలి : ఎంపి కవిత

తల్లిదండ్రులు రాజకీయాల్లో ఉంటే వారి పిల్లలు కూడా రాజకీయాల్లోకి తీసుకురావాలని వారికి ఆశ ఉంటుందని, అది తప్పు కాదని నిజామాబాద్ ఎంపి కవిత అన్నారు. డాక్టర్లు తమ పిల్లలను డాక్టర్ కావాలని కోరుకోవడంలో తప్పు లేదన్నారు. ప్రస్తుతం మహిళలకు కూడా రాజకీయాల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో మహిళలు రాణించాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రాంతీయ పార్టీల హవా కొనసాగుతుందని, జాతీయ పార్టీలు తమ ఉనికిని కోల్పోతాయన్నారు. యువత ఎక్కువగా ప్రాంతీయ పార్టీల్లోనే చేరాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

మేకిన్ ఇండియాతో దేశ భద్రత

(మొదటిపేజీ తరువాయి)

నెలకొంది. ఇక్కడ దేశ భద్రతా సిబ్బందికి అత్యవసం అయిన కె 9 వజ్ర స్వయం చలిత హోవిట్జర్ గన్స్ రూపొందుతాయి. ఎల్ అండ్ టి వారు 2017లో ఈ గన్స్ తయారీ కాంట్రాక్టు పొందారు. రూ 4500 కోట్ల విలువైన ఈ కాంట్రాక్టు మేరకు ఈ ప్రైవేటు సంస్థ నుంచి దేశ రక్షణ శాఖకు వంద వజ్ర గన్స్ అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన మేక్ ఇన్ ఇండియా పథకంలో భాగంగా ఈ సంస్థ వారు రక్షణ మంత్రిత్వశాఖతో దీనికి సంబంధించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కె 9 వజ్ర గన్స్ 155 ఎంఎం/ 52 కాలిబర్ సామర్థ్యంతో ఉంటుంది. ఇటువంటి గన్స్‌ను నిర్మించేందుకు పాటుపడుతున్న యావత్తూ ఎల్ అండ్ టి బృందానికి తాను అభినందనలు తెలియచేస్తున్నట్లు , దేశ రక్షణ రంగానికి ఇతోధిక తోడ్పాటును ఈ ఉత్పత్తితో అందించవచ్చు. దేశ రక్షణకు ఈ గన్స్ కీలకంగా మారుతాయని మోడీ కొనియాడారు. రక్షణ రంగంలో పూర్తి స్వదేశీ నిర్మిత పాటవం కలుగాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని, మేకిన్ ఇండియాకు ఈ యూనిట్ కీలకం అవుతుందని ప్రధాని తెలిపారు. అంతేకాకుండా ప్రైవేటు రంగం కూడా దేశ భద్రతా రంగంలో తన వంతు పాత్రను పోషించడం సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. మేకిన్ ఇండియా దిశలో ప్రైవేటు రంగం కూడా తాను సైతంగా ముందుకు రావడం దేశ చరిత్రలో మరో మలుపు అవుతుందన్నారు. ఈ ఆయుధ వ్యవస్థల నిర్మాణ కాంప్లెక్స్‌కు వచ్చిన సందర్భంగా ప్రధాని మోడీ ఇక్కడి ట్యాంకుల పనితీరును స్వయంగా నడిపించి పరీక్షించారు. ఈ వజ్ర గన్స్ తయారీ యూనిట్ ప్రారంభ కార్యక్రమానికి రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్, దక్షిణ కొరియా రక్షణ ఉత్పత్తుల వ్యవహారాల మంత్రి వాంగ్ జంగ్ హంగ్ , ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎఎం నాయక్ హాజరయ్యారు.

గన్స్ స్పెషాల్టీయే వేరు

ఈ కాంప్లెక్స్‌లో రూపొందే వజ్ర గన్స్ అన్నింటా ప్రత్యేకతలను సంతరించుకున్నాయి. గత ఏడాది సెప్టెంబర్ నాటికే ఇక్కడి నుంచి పది గన్ ట్యాంక్‌లు రూపొందాయి. రక్షణ మంత్రిత్వ శాఖకు అందాయి. ఈ గన్స్ 50 టన్నుల బరువుతో , ఏకంగా 47 కిలోల బరువు ఉండే బాంబులను 43 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను దెబ్బతీసే సామర్థ్యంతో ఉన్నాయి. ఇది అతి తక్కువ మలుపులో కూడా వెనక్కి తిరగగల్గుతుంది. అంతేకాకుండా సాంకేతిక వ్యవస్థతో కూడిన పేలుడు పాటవంతో, భారీ స్థాయి పూర్తి స్వదేశీ నిర్మిత ఎలక్ట్రానిక్స్, ఇతరత్రా పరికరాలతో మిళితం అయి ఉంది. ఇక్కడి సువిశాల ఆవరణలోనే వివిధ ప్రాంతాలలో ఈ గన్స్‌ను అనేక రకాలుగా పరీక్షించి సరైన విధంగా శక్తిని విశ్లేషించుకున్న తరువాతనే వీటిని రక్షణ రంగానికి అప్పగిస్తున్నారు.

యుద్ధ ట్యాంక్‌పై సేనానిలా మోడీ

హోవిట్జర్ గన్స్ తయారీకి వచ్చిన ప్రధాని మోడీ ఎల్ అండ్ టి కాంప్లెక్స్‌లో కొలువు తీరి ఉన్న ఒక ట్యాంక్‌ను అధిరోహించారు. దానిని తానే స్వయంగా కొద్ది దూరం నడిపించారు. ఈ సందర్భంగా ఫోటోలు క్లిక్ మన్నాయి. తాను ట్యాంక్‌ను ఎక్కి ఈ ఆవరణలో తిరిగినట్లు , ఆయుధ వ్యవస్థల తయారీని గమనించినట్లు ప్రధాని ఆ తరువాత తమ ట్విట్టర్‌లో సచిత్రంగా తెలియచేసుకున్నారు. ఇక్కడి గన్ యూనిట్ సూరత్‌కు 30 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ కాంప్లెక్స్‌లోనే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండే పలు రకాలైన యుద్ధ ట్యాంక్‌ల నిర్మాణం జరుగుతుంది. ఇందులో అత్యంత కీలకమైనవి ఇప్పటి అత్యంత అధునాతన ఆయుధ వ్యవస్థతో కూడిన వజ్ర 9 హోవిట్జర్ గన్ ట్యాంక్‌లు. ఎల్ అండ్ టి వారు వీటి తయారీని ప్రతిష్టాత్మకంగా పరిగణనలోకి తీసుకున్నారు.

తారు రోడ్లు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ పంచాయతీలకు బిటి (డాంబర్) రహదారి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రహదారుల పరిస్థితిని అధ్యయనం చేసి వాటికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టి అద్దంలా తయారు చేయడానికి ఏం చేయాలో నిర్దిష్టంగా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. దీనికి అవసరమైన బడ్జెట్‌కు ఢోకా లేదని, నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో రహదారుల పరిస్థితిపై ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతిభవన్‌లో శనివారం సాయంత్రం అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు సునీల్ శర్మ, రామకృష్ణారావు, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి, ఎస్ఇ చంద్రశేఖర్, సిఎంఓ అధికారులు స్మితా సబర్వాల్, రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్రం ద్వారా రికార్డు స్థాయిలో జాతీయ రహదారులను సాధించుకున్నామని, రాష్ట్రంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. రాష్ట్రంలో అవసరమైన చోట రహదారులకు మరమ్మత్తులు చేయాలని, శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలకు వెంటవెంటనే మరమ్మత్తు పనులను పూర్తిచేసి ఇరుకైన బ్రిడ్జిలు ఉంటే వాటిని వెడల్పు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ఇఎన్‌సి స్థాయి నుంచి ఎఇ స్థాయి వరకు రాష్ట్ర స్థాయి ఆర్ అండ్ బి అధికారుల సదస్సును నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి ప్రతీ రోడ్డు పరిస్థితిని సమీక్షించి, తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఏ జిల్లా, ఏ మండలం అనే తేడా లేకుండా అవసరమున్న చోట్లలో రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు రోడ్ల మరమ్మత్తు పనులను చేయించుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ నుంచి ఆర్‌అండ్‌బికి, ఆర్‌అండ్‌బి నుంచి జాతీయ రహదారులకు రోడ్లు బదిలీ అయిన సందర్భంలో, వాటి నిర్వహణ, మరమ్మత్తుల పట్ల ప్రస్తుతం నిర్లక్ష్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఇకపైన అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని స్పష్టంచేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో శాసనసభ్యుల కోసం కార్యాలయాల నిర్మాణాన్ని చేపట్టామని, ఆ పనులు త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. కొత్తగా నిర్మించిన క్వార్టర్లను కేటాయించనున్నట్లు తెలిపారు.

కాళేశ్వరం భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కాల్వల నిర్మాణంలో భూమిని కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారులను ఆదేశించారు. ముథోల్ నియోజకవర్గం పరిధిలోని రైతులకు పరిహారం ఇప్పించాలని ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి స్పందించి, వెంటనే ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. చిన్న సుద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురైన ప్రజలకు భూపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ముథోల్ కమ్యూనిటీ హాల్‌ను అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

రిజిస్ట్రేషన్లతో బాల్య వివాహాలకు చెక్

- మ్యారేజ్ సర్టిఫికెట్ ఉన్న వారికే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వర్తింపు
- 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలోనే మ్యారేజ్ సర్టిఫికెట్
- నవంబర్ నుంచి పెరిగిన వివాహ రిజిస్ట్రేషన్లు



మనతెలంగాణ/హైదరాబాద్ : రిజిస్ట్రేషన్ల శాఖ అవలంభిస్తున్న స్లాట్ విధానం వలన కళ్యాణలక్ష్మితో పాటు షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులకు ఇబ్బందులు తొలగిపోయాయి. దీంతోపాటు బాల్య వివాహాలకు చెక్ పెట్టేలా అధికారులు మ్యారేజ్ రిజిస్ట్రేషన్లను తెరపైకి తీసుకురావడం కూడా ప్రభుత్వానికి కలిసివచ్చే అంశంగా అధికారులు పేర్కొంటున్నారు. స్లాట్ విధానం కింద మ్యారేజ్ చేసుకుంటున్న వారిలో జిల్లాల వారీగా చూసుకుంటే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మొదటిస్థానంలో ఉండగా, హైదరాబాద్ జిల్లా రెండో స్థానం, రంగారెడ్డి మూడో స్థానంలో నిలిచాయి. బాల్య వివాహాలు చేసుకొని ఈ పథకం కింద లబ్ధిపొందాలనుకునే వారు ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన వెనుకంజ వేసే పరిస్థితి నెలకొంది. వినియోగదారుల సౌకర్యం కోసం ఇప్పటికే ఆన్‌లైన్ విధానం కింద స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక యాప్‌లను రూపొందించింది. ఇవి వినియోగదారులకు ఉపయోగపడేలా ఉండడంతో వీటికి మరింత ఆదరణ పెరుగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. గతంలో స్పెషల్ మ్యారేజ్ కింద పెళ్లి చేసుకునే వారు మాత్రమే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే వారు. వీరితో పాటు విదేశాలకు వెళ్లాలనుకునే భార్యాభర్తలు తమ పెళ్లి కార్డుతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారికి మ్యారేజ్ సర్టిఫికెట్‌ను ఆ శాఖ జారీ చేసేది. వారి నుంచి రూ.12 ఫీజును స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ వసూలు చేస్తోంది. ప్రస్తుతం వీరితో పాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిపొందాలనుకునే వారు సైతం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. స్లాట్‌ను బుక్ చేసుకుని అనంతరం ఆ శాఖ ఇచ్చిన సమయానికి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. వారు వెళ్లేటప్పుడు పెళ్లి ఫొటోలు, వెడ్డింగ్ కార్డుతో పాటు ముగ్గురు సాక్షులను రిజిస్ట్రార్ కార్యాలయానికి వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. అనంతరం 5 నుంచి 10 నిమిషాల వ్యవధిలో వధూవరుల ఫొటోలతో కూడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను ఆ శాఖ అధికారులు అందచేస్తున్నారు. ప్రస్తుతం వీరి నుంచి రూ.200ల ఫీజును ఆ శాఖ వసూలు చేస్తోంది. గతంలో స్పెషల్ మ్యారేజ్ కింద తమ పెళ్లిని రిజిస్ట్రేషన్ చేసుకునే వారు స్థానికంగా ఉండే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి కావాల్సిన డాక్యుమెంట్లను ఇచ్చేవారు. ప్రస్తుతం ఇలా కాకుండా స్లాట్ విధానం కింద బుక్ చేసుకొని వెళ్లాల్సి ఉంటుంది. దీనివలన సమయంతో పాటు అధికారులపై పనిభారం పడకుండా ఉంటుందని ఆ శాఖ ఉన్నతాధికారులు స్లాట్ విధానాన్ని అమలు చేస్తున్నారు.

ముందుగా స్లాట్ బుక్ చేసుకొని...

నవంబర్ నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆన్‌లైన్ విధానం ద్వారా మ్యారేజ్ చేసుకోవాలనుకునే వారికి స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనివలన మ్యారేజ్ చేసుకునే వారు ముందుగా స్లాట్ బుక్ చేసుకొని ఆ సమయానికి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సంబంధిత ఆధారాలతో వెళ్లేవారు. గతంలో విదేశాలకు వెళ్లే వారికి ఎక్కువగా ఈ మ్యారేజ్ రిజిస్ట్రేషన్ ఎక్కువగా ఉపయోగపడేది. ప్రస్తుతం షాదీముబారక్, కళ్యాణలక్ష్మి కింద లబ్ధి పొందాలనుకునే వారు కూడా కచ్చితంగా మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను దరఖాస్తుతో పాటు జతచేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో దీనికి మరింత ఆదరణ పెరిగిందని ఆ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రతిరోజు రిజిస్ట్రేషన్ మ్యారేజ్ చేసుకోవాలనుకునే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. వీరితోపాటు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద కూడా దరఖాస్తులు చేసుకునే వారు కూడా ఎక్కువ సంఖ్యలో ఉండడం కూడా ఈ ఆన్‌లైన్ వివాహానికి ఆదరణ పెరగడానికి కారణమని, రానున్న రోజుల్లో అన్ని వివాహాలకు చట్టబద్ధత కల్పిస్తే స్లాట్ విధానం మరింత విజయవంతం అవుతుందని ఆ శాఖ అధికారులు భావిస్తున్నారు. గతంలో మ్యారేజ్ సర్టిఫికెట్‌పై వధూవరుల ఫొటోలు ఉండేవి కావు, ప్రస్తుతం వధూవరుల ఫొటోలతో కూడిన మ్యారేజ్ సర్టిఫికెట్‌ను ఆ శాఖ అందిస్తోంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ నవంబర్ నుంచి స్లాట్ విధానాన్ని అమలు చేస్తోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ప్రస్తుతం రోజు భూముల క్రయ, విక్రయాలతో సందడిగా ఉంటాయి. మ్యారేజ్ సర్టిఫికెట్‌లను అక్కడ జారీ చేయడంతో అక్కడ పనిచేసే సిబ్బంది పనిభారం పెరిగింది. దీంతో వీరిపై పని ఒత్తిడిని తగ్గించడంలో భాగంగా ఆ శాఖ కమిషనర్ చిరంజీవులు సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నారు. రిజిస్ట్రేషన్లతో పాటు మ్యారేజ్ సర్టిఫికెట్‌ల కోసం స్లాట్ విధానాన్ని ప్రవేశపెట్టి తమపై పని ఒత్తిడిని తగ్గించారని ఆ శాఖ సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్లాట్ విధానం పనిభారం తగ్గించగలిగాం



గతంలో మ్యారేజ్ సర్టిఫికెట్‌ను ఇచ్చేటప్పుడు ఫొటోలు ఉండేవి కావు. ప్రస్తుతం నవంబర్ నుంచి ఫొటోలతో కూడిన మ్యారేజ్ సర్టిఫికెట్‌ను జారీ చేస్తున్నాం. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బందికి స్లాట్ విధానం పనిభారం తగ్గించగలిగాం. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ కింద వివాహం చేసుకోవాలనుకునే వారి సమాచారాన్ని నోటీసు బోర్డులో 15 రోజులు ఉంచుతాం. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల కింద సర్టిఫికెట్‌ల కోసం వచ్చే వారు వెడ్డింగ్ కార్డుతో పాటు ముగ్గురు సాక్షులను వెంట తీసుకొని రావాల్సి ఉంటుంది. వెంటనే వీరికి సర్టిఫికెట్‌ను జారీ చేస్తున్నాం.

– స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ చిరంజీవులు

ప్రాణం తీసిన భూ తగాదాలు

కొడుకు మృతి, తీవ్రగాయాలతో ఆస్పత్రిలో తండ్రి



మృతిచెందిన గంగమల్లయ్య



చికిత్స పొందుతున్న పోచాలు

మన తెలంగాణ/రాయికల్ : భూ తగాదాలు ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. స్వంత అన్నదమ్ముల కుటుంబాల్లో భూ వివాదం కలకలం రేపిన సంఘటన ఇది. తమ్ముడి కుటుంబ సభ్యులు గొడ్డళ్లు, ఇనుప రాడ్లతో దాడి చేయడంతో అన్న కుమారుడు పుల్ల గంగమల్లయ్య (35) మృతి చెందగా అన్న పోచాలు తీవ్ర గాయాలతో జగిత్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ కరుణాకర్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయికల్ మండలం కుర్మపల్లి కొత్త గ్రామ పంచాయతీలో పుల్ల పోచాలు, పుల్ల లస్మయ్యలు సోదరులు ఈ కుటుంబాల మధ్య గత కొంత కాలంగా భూముల విషయంలో వివాదం కొనసాగుతుంది. ఈ విషయంలో ఇరు కుటుంబాలు ఇటీవల ఘర్షణకు పాల్పడ్డారు. తమ్ముడు లస్మయ్య అన్నపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కరుణాకర్ ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసుల కౌన్సిలింగ్‌ను పట్టించుకొక సోదరులిద్దరు స్టేషన్ నుండి వెళ్లిపోయారు. శనివారం ఉదయం మళ్లీ ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. అనంతరం పొలం వద్దకు వెళ్లి పని చేసుకుంటున్న అన్న పోచాలు అతని కుమారుడు గంగమల్లయ్యలపై తమ్ముడు లస్మయ్య, ఆయన భార్య మల్లవ్వ, లస్మయ్య కుమారుడు మహేశ్‌లు ముగ్గురు కలిసి ఇనుపరాడ్లు, గొడ్డళ్లతో పోచాలు అతని కుమారుడు గంగమల్లయ్యలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పరారైయ్యారు. తీవ్ర గాయాలకు గురైన పోచాలు అతని కుమారుడు గంగమల్లయ్యలను స్థానికులు జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలోనే గంగమల్లయ్య మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోచాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ కరుణాకర్ తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. భూ తగాదాల్లో గంగమల్లయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

జీడిమెట్లలో యువతి అదృశ్యం



మన తెలంగాణ/షాపూర్‌నగర్ : ఇంటి నుంచి విధులకు వెళ్లిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ సంజయ్‌గాంధీనగర్‌లో నివాసం ఉండే వ్యాపారస్థుడు ప్రకాష్ పవార్ కుమార్తె సంధ్యారాణి (24) వృత్తిరీత్యా నగరంలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంది. ఎప్పటిలాగే ఈ నెల 14వ తేదీన ఇంట్లో నుంచి విధులకు వెళ్తునానని చెప్పి వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె పనిచేసే కంపెనీలో అడుగగా, సంధ్యారాణి 11వ తేదీనే రిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు తెలిపారు. దీంతో సంధ్యారాణి ఆచూకీ కొరకు బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తల్లిదండ్రులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

స్నాచింగ్ కేసులో ముగ్గురి అరెస్ట్



మన తెలంగాణ/మన్సూరాబాద్ : స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు మైనర్లు,మరో యువకుడుని అరెస్ట్ చేసి 140 గ్రాముల బంగారు నగలు ,10 వేల నగదు,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోని,ముగ్గురిని రిమాండుకు తరిలించిన సంఘటన ఎల్బీనగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎల్బీనగర్ సిపి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ సిపి సుధీర్‌బాబు ,క్రైం డిసిపి నాగరాజు ,ఎల్బీనగర్ ఎసిపి పృధీధర్‌రావు స్నాచర్లు వివరాలు వెల్లడించారు. నాగోల్ బండ్లగూడ ఆనంద్‌నగర్ హనుమాన్ నగర్ అంజనేయ స్వామి టెంపుల్ దగ్గర నివాసం ఉండే గడ్డాల మహేష్ (24) కటింగ్ షాపు నిర్వహిస్తాడు. మిగతా ఇద్దరు మైనర్లు కలసి స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. వీరంతా కలసి జల్సాలకు ,దురలవాట్లుకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నారు.

వృద్ధులే టార్గెట్ : ఎల్బీనగర్ సాయి నగర్ కాలనీ, కాకతీయ కాలనీ, రాక్ టౌన్ కాలనీలలో పలు కాలనీలల్లో ముగ్గురు కలసి ఉదయం ,సాయంత్రం వేళల్లో ద్విచక్ర వాహనం మీద రెక్కీ నిర్వహిస్తు, కాలనీలల్లో తిరిగితు వృద్ధులు ఉన్న చోట చైన్ స్నాచింగ్‌లకు పాల్పడాటానకి పన్నాగం పన్నారు. ఇదే క్రమంలో రాక్ టౌన్ కాలనీ అల్లూరి స్వర్ణలత (72) ఇంట్లోకి వెళ్లి ఆమె పై దాడి చేసి స్నాచింగ్ పాల్పడ్డారు. మహేష్ ,మైనర్‌లపై ఎల్బీనగర్ ఠాణాలో నాలుగు కేసులు నమోదు కాగా ,యాదాద్రి ,నల్గొండ ,రంగారెడ్డి జిల్లాలలో పరిధిలో గేదెలు దొంగలించిన ఎనిమిది కేసులు నమోదయ్యాయి. కేసును త్వరతగతిని చేధించినందుకు జాయింట్ సిపి ఎల్బీనగర్ సిఐ ఆశోక్‌రెడ్డి ,ఎల్బీనగర్ డిఐ కృష్ణమోహన్, ఎసైఐ మారయ్య, పోలీసులు వేంకటేష్, శివరాజ్, సుభాష్ చంద్రబోష్, విజయ్‌కుమార్‌రెడ్డి, రాజేందర్ ,యాదగిరి, ఆశోక్, జంగయ్య, మనోజ్‌కుమార్‌లను అభినందించారు.

మూడు పంచాయతీల్లో నిలిచిన ఎన్నికలు



మనతెలంగాణ/దండేపలి : దండేపల్లి మండలంలో మూడు గ్రామపంచాయతీలలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు ఎవరు నామినేషన్‌లు వేయకపోవడంతో మూడు గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిలిచిపోయాయి. మండలంలోని గూడెం గ్రామపంచాయతీని ఎస్‌టిలకు రిజర్వ్ చేయడంతో గిరిజనులు లేకపోవడంతో నామినేషన్‌లు దాఖలు చేయలేదు. సర్పంచ్‌తో పాటు ఐదు వార్డులను ఎస్‌టికి కేటాయించారు. గత మూడు దశాబ్దాల నుండి గిరిజనులు ఎవరు ఎన్నికల్లో పోటీచేసేందుకు లేనందున సర్పంచ్ ఎన్నికలు నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా గిరిజనులు ఎవరు లేక నామినేషన్‌లు వేసే వారు కరువై మళ్లీ గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిలిచిపోయాయి. దీని వలన దశాబ్దాల కాలం నుండి ఎదురు చూసిన గ్రామ ప్రజల ఆశలు నిరాశ గానే మిగిలాయి. మండలంలోని నెల్కివెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వందురుగూడ గిరిజన గ్రామం ఉండేది రెండు గ్రామాలకు కలసి నెల్కివెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోనే ఎన్నికలు జరిగేవి, సిఎం కెసిఆర్ కొత్తగా గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో వందూరు గూడ గ్రామపంచాయతీని కొత్తగా ఏర్పాటు చేశారు. దీని వలన నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీని ప్రభుత్వం ఎస్‌టి రిజర్వుగా చేసింది. నెల్కి వెంకటాపూర్ గ్రామంలో గిరిజనులు లేనందున నామిషన్ వేయకపోవడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు నిలిచాయి. వందురుగూడ గ్రామపంచాయతీ గిరిజనులు ఉన్నప్పటికి ఎవరూ నామినేషన్ వేయలేదు. వందురుగూడ గ్రామపంచాయతీని నెల్కి వెంకటాపూర్ గ్రామపంచాయతీలోనే పాత పద్ధతిలో కొనసాగించి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలకు దూరంగా ఉన్నారు.

అభివృద్ధి పేరుతో చరిత్ర మరువరాదు

- రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించిన వసంత్ షిండే

మన తెలంగాణ/హైదరాబాద్ : అభివృద్ధి పేరుతో చరిత్ర, వారసత్వాన్ని మరచిపోవద్దని పుణేలోని దక్కన్ కాలేజ్ వైస్ చాన్సలర్ డాక్టర్ వసంత్ షిండే అభిప్రాయపడ్డారు. అభివృద్ధికి, జ్ఞానానికి, వలసలు, నేలస్వభావం, నీళ్లకు అవినాభావ సంబంధం ఉందన్నారు. హెరిటేజ్ తెలంగాణ ఆధ్వర్యంలో 'దక్షిణాపథంలోని రాజ్యాలు, సామ్రాజ్యాలు.. తెలంగాణ' అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును వసంత్ షిండే ప్రారంభించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన ఈ సదస్సు హెరిటేజ్ తెలంగాణ డైరెక్టర్ ఎన్‌ఆర్ విశాలాక్షి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వసంత్ షిండే మాట్లాడుతూ అభివృద్ధి రోజుల్లోనే జరగదని, దానికి కొన్ని దశాబ్దాల కొనసాగింపు ఉంటుందన్నారు. హరప్పా నాగరికత క్రమంగా విస్తరించిందని, దీంతో పాటే వారి జ్ఞానం కూడా విస్తరించిందని, నాటి పునాధులపైనే నేటి అభివృద్ధి కొనసాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దక్షిణాపథంలో వ్యవసాయం, నల్లరేగడి భూములు కూడా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని ఆయన విశ్లేషించారు. వ్యవసాయం వల్ల అన్ని వర్గాల ప్రజలు రకరకాల కారణాలతో ఒక చోట సమూహంగా ఏర్పడ్డారని, ఫలితంగా ఆయా ప్రాంతాలు పట్టణాలుగా మారాయని పేర్కొన్నారు. పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రను కొత్త కోణంలో విశ్లేషించే అవకాశం ఇటువంటి సదస్సుల ద్వారా లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ సదస్సు సందర్భంగా హెరిటేజ్ తెలంగాణ రూపొందించిన మూడు పుస్తకాలను వసంత్ షిండే, బుర్రా వెంకటేశం ఆవిష్కరించారు. నిజామాబాద్ జిల్లా శాసనాలపై రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ పి.బ్రహ్మాచారి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.వెంకట రత్నం రూపొందించిన ఒక పుస్తకం, రెండవ అంతర్జాతీయ సదస్సు ప్రొసీడింగ్స్‌తో కూడిన పుస్తకం, పెద్దబొంకూరు తవ్వకాలపై మధ్యంతర నివేదికపై మరో పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. అనంతరం మూడు ప్యానళ్లలో దక్షిణాపథంలో బౌద్ధమతం, కళలు, కళారూపాలు, నాణేలపై పలువురు రీసెర్చ్ స్కాలర్లు ప్రసంగించారు. పెద్ద బొంకూరు తవ్వకాల్లో లభించిన వస్తువులు, దక్షిణాపథంలోని రాజ్యాలలో చలామణి అయిన నాణేలతో కూడిన పురావస్తు ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకర్షించింది.

'పంచాయతీ' ప్రశాంతంగా ముగిస్తాం

- మావోల కదలికలపై ఇంటెలిజెన్స్ నిఘా : రాష్ట్ర ఎడిజిపి జితేందర్

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా మూడు దఫాలుగా జరుగనున్న పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పంచాయతీ ఎన్నికల్లోనూ హింసకు తావు లేకుండ అన్ని రకాల చర్యలు చేపట్టామని రాష్ట్ర ఎడిజి జితేందర్ వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. అటవీ ప్రాంతాలలో ఉన్న గ్రామ పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తుగా కూంబింగ్‌ను ముమ్మరం చేశామన్నారు. రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో పోలీసులతో పాటు గ్రేహౌండ్స్ దళాలు రాష్ట్ర సరిహద్దుల్లో నిత్యం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. తాజాగా రాష్ట్రంలో జరుగనున్న పంచాయతీ ఎన్నికలను కొన్ని గ్రామాల్లో అడ్డుకునేందుకు మావోయిస్టు పార్టీ ప్రయత్నాలను నిఘా బృందాలు గుర్తించాయన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్‌లోని కొన్ని గ్రామాలలో స్థానిక దళాలు సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందిందని, దీంతో అక్కడ బరిలో నిలిచిన అభ్యర్థులకు పోలీసులు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలోని ప్రతీ పోలీస్‌స్టేషన్‌కు ప్రత్యేక బలగాలను రంగంలోకి దించామని, పూర్తిగా అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామ పంచాయతీలలో అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పోలీసుల, రేంజ్ ఐజిలతో ఇప్పటికే పలుమార్లు సమావేశం నిర్వహించామని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. ఒక్కో విడత పంచాయతీ ఎన్నికలలో దాదాపు 30 వేల మంది పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎంత మంది పోలీసులను వినియోగించుకోవాలన్న విషయంపై అక్కడి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో నమోదు చేసిన బైండోవర్ కేసులు ఆరు నెలల పాటు ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికలకు అవాంతరాలు కలిగిస్తారని అనుమానం ఉంటే వారిపై కూడా బైండోవర్ కేసులు నమోదు చేయనున్నట్లు ఎడిజిపి తెలిపారు.

దివ్యాంగులకు చేయూత అందకపోతే

అభివృద్ధికి అర్థం లేదు : ఉపరాష్ట్రపతి



మన తెలంగాణ / హైదరాబాద్ సిటీబ్యూరో : దివ్యాంగులకు చేయూత అందకపోతే అభివృద్ధికే అర్థం లేదని భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యానాయుడు అభిప్రాయపడ్డారు. శనివారం మాదాపూర్ శిల్పకళావేదికలో దివ్యాంగుల సహాయార్థం ఏర్పాటు చేసిన సుధాచంద్రన్ నృత్య ప్రదర్శనను ఆయన తిలకించిన అనంతరం ప్రసంగించారు. సృష్టికి ప్రతి సృష్టి చేసేంతంగా సమాజం అభివృద్ధి చెందిందని, ఈ నేపథ్యంలో దివ్యాంగులకు చేయూత అందని నాడు అభివృద్ధికే అర్థం లేదన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయని, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. దివ్యాంగుల పట్ల వివక్ష తొలగించి, సమానత్వాన్ని తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2022 నాటికి 25 లక్షల మంది దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. దేశ జీడీపీ మొత్తం విలువలో దివ్యాంగుల పని, ఉత్పాదకత స్థాయి ఐదు నుంచి ఏడు శాతం ఉందని నివేదికలు చెబుతున్నాయని, ఈ నేపథ్యంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రైవేటు సంస్థలు కూడా ముందుకు రావాలని, వారిలో ఉత్సాహాన్ని నింపి, ఉత్పాదకత వైపు మళ్ళించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎంతోమందికి కృత్రిమ కాలు ద్వారా కొత్త జీవితాన్ని అందించిన మహావీర్ వికలాంగ సహాయ సమితి సేవలను ప్రశంసించారు. పేదలను దృష్టిలో పెట్టుకుని సౌకర్యవంతంగా, చవకగా రూపొందించే కృత్రిమ కాలును ఉచితంగా అమరుస్తున్న సమితి సేవలను అభినందించారు. జీవితంలో సంకల్పబలం ఉంటే సుధాచంద్రన్‌లా ఎవరైనా సమస్యలను అధిగమించవచ్చని ఉపరాష్ట్రపతి అన్నారు. నృత్యం పట్ల సధాచంద్రన్‌కి ఉన్న ఆసక్తి, అనురక్తి ఒక కాలు కోల్పోయినా ఆమెను నాట్యమయూరిని చేశాయన్నారు. జైపూర్ ఫుట్‌కు రోల్ మోడల్ అయిన భారత నాట్యాచారిణి సుధాచంద్రన్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుధాచంద్రన్‌తో పాటుగా ఎవరెస్ట్ అధిరోహించిన అరుణిమ సిన్హా, క్రీడాకారిణి మాలతి కృష్ణమూర్తి లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని, అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.



సింగరేణి మహిళలు స్వావలంబన సాధించాలి

మన తెలంగాణ/హైదరాబాద్ : సింగరేణి సేవా సమితి నిర్వహిస్తున్న స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలతో సింగరేణి మహిళలు స్వావలంబన సాధించాలని సమితి అధ్యక్షురాలు పద్మజ శంకర్ కోరారు. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్‌ను ఆమె శనివారం సందర్శించారు. సేవాసమితి శిక్షణతో స్వయం ఉపాధి యూనిట్లు ప్రారంభించుకున్న మహిళలను అభినందించారు. ఈ సంఖ్య మరింతగా పెరగాలని అభిలషించారు. స్వయం ఉపాధి యూనిట్లలో అమ్మకాలు పెంచుకోవడానికి, ప్రచారం కల్పించుకోవడానికి సేవాసమితి ద్వారా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

సిమ్ స్వైప్ ముఠా అరెస్టు

- ఫిషింగ్ మెయిల్‌తో గాలం
- సిమ్‌తో స్వైపింగ్
- ఓపెన్ చేస్తే ఖాతాలో క్యాష్ ఫినిష్



మన తెలంగాణ/హైదరాబాద్ సిటీబ్యూరో : సిమ్ స్వైపింగ్‌కు పాల్పడుతూ వివిధ కంపెనీల మెయిల్స్‌ను హ్యాక్ చేసి బ్యాంకుల నుంచి డబ్బులు కాజేస్తున్న ముఠా సభ్యులు ఆరుగురిని సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాలోని ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరు దేశంలోని 13 కంపెనీల బ్యాంకు ఖాతాల నుంచి ఇతర తమ బ్యాంకు ఖాతాలకు కోట్లాది రూపాయలు బదిలీ చేశారు. నిందితుల వద్ద నుంచి 17 సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, మూడు హార్డ్‌డిస్కులు, పాస్ పోర్టు, రబ్బర్ స్టాంప్‌లు, చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, ఆధార్ కార్డులు, పాన్ కార్డు, లామినేషన్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు సంబంధించి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ శనివారం వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఎబిగ్‌బో ఇన్నోసెంట్ అలియాస్ జేమ్స్ ప్రధాన నిందితుడు వివిధ కంపెనీల మెయిల్స్‌ను ఫిషింగ్ మెయిల్స్ పంపించి వారి బ్యాంకు సమాచారం, మొబైల్ నంబర్లు, నెట్ బ్యాంకింగ్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తెలుసుకుంటారు. ఫుట్ బాల్ ఆడేందుకు కోల్ కతాకు వచ్చిన ఓడెఫ్ హెన్రీ ఇందులో కీరోల్ పోషిస్తున్నాడు. వీరికి పశ్చిమ బెంగాల్‌కు చెందిన సంతోష్ బెనర్జి, అంకన్ సాహా, రజత్ కుండు, చందన్ వర్మ, సంజిబ్ దాస్ సహకరిస్తున్నారు. ఇన్నోసెంట్ నైజీరియాలో ఉంటూ ఇండియాలోని కంపెనీలను లక్ష్యంగా చేసుకుని డబ్బులు దోచుకుంటున్నాడు.

ఆయా కంపెనీలకు ఫిషింగ్ మెయిల్స్ పంపి ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ వివరాలు, రిజిష్టర్ మొబైల్ నంబర్ తదితరాలు సేకరించి కోల్‌కతాలో ఉన్న ఓడాఫి హెన్రీకి పంపిస్తాడు. హెన్రీ సంతోష్ బెనర్జి, రజత్ కుండు సాయంతో బ్యాంకుల నుంచి డబ్బులు వివిధ ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాడు. డబ్బులు రాగానే బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేవాడు. కొంత కమీషన్ తీసుకుని బంగారు ఆభరణాలు హెన్రీకి అప్పగిస్తాడు. ఈ తరహా



కేసులో సంతోష్ బెనర్జిని 2015లో రాజస్థాన్ పోలీసులు అరెస్టు చేశారు. చందన్ వర్మ రెండేళ్ల నుంచి ఇలాంటి నేరాల్లో పాలుపంచుకుంటున్నాడు. రాజత్ కుండు, సంజిబ్ దాస్‌తో కలిసి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తిరిగి కంపెనీల పేరుతో సిమ్ కార్డులు తీసుకునేవాడు. హెన్రీ నైజీరియా నుంచి వచ్చిన ఏజెంట్‌కు బంగారు ఆభరణాలు అమ్మగా వచ్చిన డబ్బులతో వస్తువులు కొనుగోలు చేసి అందజేస్తాడు. వాటిని ఏజెంట్ నైజీరియాకు తీసుకువెళ్లి ఇన్నోసెంట్‌కు అందజేస్తాడు. సైబరాబాద్ సిపి విసి సజ్జనార్ పర్యవేక్షణలో క్రైం డిసిపి జానకీ షర్మిళా, ఎసిపి శ్రీనివాస్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ సిబ్బంది కేసు దర్యాప్తు చేశారు.

'అయోగ్య' సినిమా షూటింగ్ కోసం నేను వైజాగ్ వచ్చినప్పుడు అనీశా పరిచయమైంది. స్నేహితులతో అనీశా వచ్చి నన్ను కలిసింది. ఆతర్వాత కొన్నిసార్లు కలుసుకున్న తర్వాత ఆమెపై ప్రేమ పుట్టింది. చివరికి పెద్దల సమ్మతితో అనీషాను పెళ్లాడబోతున్నాను.

-హీరో విశాల్


మహేష్‌బాబు

శివరాత్రికి స్పెషల్ గిఫ్ట్

అంతా సవ్యంగా జరిగితే మహేష్‌బాబు 'మహర్షి' చిత్రం ఏప్రిల్ 5న థియేటర్లలో అడుగుపెట్టేది. కానీ ఇప్పుడు వాయిదా తప్పలేదు. ఏప్రిల్ చివరి వారం అంటూ ఒక వార్త లేదు జూన్‌లోనే అంటూ మరో న్యూస్ ఇలా రకరకాలుగా ప్రచారం మొదలైపోయింది. రిలీజ్ డేట్ విషయంలో క్లారిటీ రావడానికి ఇంకా సమయం పడుతుంది కానీ ఈలోపు నిరాశ చెందిన మహేష్ అభిమానుల కోసం ఒక స్పెషల్ గిఫ్ట్ సిద్ధమవుతున్నట్టు తెలిసింది. శివరాత్రి పర్వదినమైన మార్చి 4వ తేదీన ఈ కానుకను అందించబోతున్నారు. గతంలో ఓ చిన్న టీజర్ రూపంలో మహేష్ లుక్‌ను రిలీజ్ చేసిన ఫిల్మ్‌మేకర్స్ ఇప్పుడు సినిమా కాన్సెప్ట్ అర్థమయ్యేలా ఓ స్పెషల్ టీజర్‌ను రూపొందిస్తున్నారట. ఇందులో మహేష్ ట్రేడ్ మార్క్ షాట్స్‌తో పాటు ఊహించని కొన్ని స్పెషల్ థ్రిల్స్ ఉంటాయని తెలిసింది. ఇక పొలాచ్చిలో కీలకమైన సన్నివేశాల చిత్రీకరణలో ఉంది 'మహర్షి' చిత్రం. అది పూర్తికాగానే పాటల చిత్రీకరణను మొదలుపెడతారట. మహేష్‌బాబు, పూజాహెగ్డేలతో రెండు డ్యూయెట్స్‌ను మొదట తీస్తారని తెలిసింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్న ఈ మూవీలో కీలకమైన పాత్ర చేస్తున్నారు అల్లరి నరేష్. దిల్‌రాజు, అశ్వనీదత్, పివిపి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.


'ఎఫ్2' సక్సెస్‌మీట్‌లో వెంకటేష్, వరుణ్‌తేజ్, మెహరీన్, అనిల్ రావిపూడి, దేవిశ్రీ ప్రసాద్, దిల్‌రాజు, శిరీష్, లక్ష్మణ్

ప్రేక్షకులు నవ్వుతూ కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నారు

వెంకటేష్, వరుణ్‌తేజ్, తమన్నా, మెహరీన్ హీరో హీరోయిన్లుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎఫ్2'. దిల్‌రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శిరీష్, లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటైన సక్సెస్‌మీట్‌లో వెంకటేష్ మాట్లాడుతూ ''సినిమా హిట్, సూపర్‌హిట్ అనుకుంటే ప్రేక్షకులు సూపర్ డూపర్ హిట్ చేసేశారు. సినిమా చూసి నవ్వుతున్న ప్రేక్షకుల కళ్లలో ఆనందం చూసినప్పుడు నా కళ్లలో నీళ్లు వచ్చేశాయి. గణేష్, ప్రేమించుకుందాం రా, బొబ్బిలిరాజా, నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి.. ఇలా చాలా చిత్రాలు నాకు మంచి హిట్‌నిచ్చాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ చిత్రంతో ఇంత పెద్ద సక్సెస్ వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఇంత మంచి సినిమా ఇచ్చినందుకు దిల్‌రాజు, శిరీష్, లక్ష్మణ్‌లకు థాంక్స్. సినిమాలో వరుణ్ చాలా మంచి నటనను కనబరిచాడు''అని అన్నారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ ''కామెడీ కోసం చిరంజీవి, వెంకటేష్ సినిమాలను ఎక్కువగా చూసేవాడిని. చిరంజీవి సినిమాలు చూసి ఇన్‌స్పైర్ అయితే... వెంకటేష్‌తో ఈ సినిమాకు పనిచేసి ఇన్‌స్పైర్ అయ్యాను. కామెడీ సీన్స్‌లో వెంకటేష్‌తో నటించాలంటే భయంగా ఉండేది. ఎలా చేస్తానో అనుకునేవాడిని. కానీ ఆయన ఓ సోదరుడిలా నాకు సపోర్ట్ చేశారు. ఆయనతో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. త్వరలోనే 'ఎఫ్3' చేయబోతున్నాను. 'ఎఫ్2'నే ఇలా ఉంటే 'ఎఫ్3' ఎలా ఉంటుందో ఆలోచించుకోండి''అని తెలిపారు. దిల్‌రాజు మాట్లాడుతూ ''మా బ్యానర్‌లో ఇది 31వ సినిమా. ఇంత మంచి ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ చేసిన అనిల్‌కు థాంక్స్. వెంకటేష్, వరుణ్ అద్భుతంగా చేశారు. సినిమా హిట్ అవుతుందని అనుకున్నాం కానీ ఇంత పెద్ద హిట్ అవుతుందని అనుకోలేదు. 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాతో వెంకటేష్ 50 కోట్ల క్లబ్‌లో చేరారు. 'ఫిదా'తో వరుణ్ 50 కోట్ల క్లబ్‌లో చేరారు. ఇప్పుడు ఇద్దరికీ కలిపి ఈ సినిమా 50 కోట్ల సినిమా అయ్యింది''అని పేర్కొన్నారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ ''కామెడీ చేయడంలో వెంకటేష్‌కు మనం చెప్పేదేముండదు. ఆయనకొక లైబ్రరీ. ఈ సినిమా కోసం ఆయన చాలా కష్టపడ్డారు. వెంకటేష్‌తో కలిసి వరుణ్‌తేజ్ కామెడీ బాగా చేశారు. ఇక నవ్వును మేం ఇచ్చి నందుకు ప్రేక్షకులు నవ్వుతూ కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నారు. నా జీవితంలో ఈ సంక్రాంతి నవ్వుల సంక్రాంతి''అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెహరీన్, అనసూయ, ప్రగతి పాల్గొన్నారు.

సీరియస్‌గా సినిమా నిర్మాణం


vijay devarakonda

పట్టుమని పది సినిమాలు దాటకుండానే రెండు ఇండస్ట్రీ హిట్స్‌ను ఖాతాలో వేసుకొని జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్న విజయ్ దేవరకొండకు యూత్‌లో మంచి క్రేజ్ ఉంది. కంటెంట్ బాగుంటే బ్లాక్‌బస్టర్, యావరేజ్ ఉంటే సూపర్ హిట్... ఇలా మినిమం గ్యారెంటీతో యంగ్ స్టార్‌గా రాణిస్తున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అనే కాన్సెప్ట్‌తో ఒకవైపు కెరీర్‌ను సెట్ చేసుకుంటూనే మరోవైపు రౌడీ బ్రాండ్‌ను ప్రమోట్ చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా గతంలోనే కింగ్ ఆఫ్ ది హిల్ పేరుతో ప్రొడక్షన్ హౌస్‌ను ప్రకటించిన విజయ దేవరకొండ ఇప్పుడు సినిమా నిర్మాణాన్ని సీరియస్‌గా తీసుకోబోతున్నారు. షామిర్ అనే కొత్త దర్శకుడితో తన మొదటి ప్రాజెక్ట్‌ను లాంచ్ చేయబోతున్నారు. ఇందులో ప్రత్యేకమైన విశేషాలున్నాయి. 'పెళ్లిచూపులు'తో తనకు ఇండస్ట్రీలో పెద్ద బ్రేక్ ఇచ్చిన దర్శకుడు తరుణ్ భాస్కర్‌ని ఇందులో మెయిన్ నెగటివ్ రోల్‌కు తీసుకున్నారట. అంతేకాదు అతనికి జోడీగా యాంకర్ అనసూయ కనిపించనున్నట్టు సమాచారం. మంచి యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఉండే ఈ మూవీలో చాలా ఆసక్తికరమైన మలుపులు ఉంటాయట.

ఎమ్మెల్యేగా అనసూయ


అనసూయ

రియాల్టీ షోస్‌లో యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించి బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకున్న అనసూయ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి వెండితెర ప్రేక్షకులను అలరిస్తోంది. క్షణం, రంగస్థలం వంటి విజయవంతమైన చిత్రాల్లో తన నటనతో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆమె వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న 'యాత్ర' బయోపిక్‌లో నటిస్తోంది. ఈ చిత్రంలో ఆమె కర్నూల్ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పాత్రలో కనిపించనుంది. వైఎస్‌ఆర్ పాదయాత్ర చేసిన అనంతరం 2004లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నందికొట్కూరు నియోజకవర్గం నుండి గెలిచిన చరితా రెడ్డి పార్టీ కోసం కష్టపడిన తీరును అనసూయ పాత్ర ద్వారా ఈ సినిమాలో చూపించనున్నారు. ఇక ఈ చిత్రంలో అనసూయ డి గ్లామరైజ్డ్‌గా కనిపించనున్నారు. దర్శకుడు మహి వి.రాఘవ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. వైఎస్‌ఆర్ తండ్రి రాజా రెడ్డి పాత్రలో జగపతిబాబు కనిపించనున్నారు.

'మా' అధ్యక్ష పదవికి పోటీ చేయాలనుకుంటున్నా


నరేష్

ఒకప్పుడు కామెడీ హీరోగా ఎన్నో హిట్లను అందుకున్న నరేష్ ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టి నాలుగు దశాబ్దాలు పూర్తిచేసుకున్న ఆయన ఆదివారం తన పుట్టిన రోజును జరుపుకోబోతున్నారు. ఈ సందర్భంగా నరేష్ హైదరాబాద్‌లో పాత్రికేయులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ ''గొప్ప నటులు ఎస్వీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని సినిమాలు చేస్తున్నాను. ఆయనలాగా విభిన్నమైన పాత్రలు చేసి ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొనాలనేదే నా కోరిక. ఇక 'శతమానం భవతి' చిత్రం నా కెరీర్‌లో టర్నింగ్ పాయింట్. గత ఏడాది నా కెరీర్‌లోనే బెస్ట్ ఇయర్. గత సంవత్సరం నేను చేసిన 8 సినిమాలు సూపర్ హిట్‌గా నిలవడం ఆనందంగా ఉంది. రంగస్థలం, మహానటి, దేవదాస్, ఛలో, తొలిప్రేమ, సమ్మోహనం, అరవింద సమేత, శైలజా రెడ్డి అల్లుడు వంటి విజయవంతమైన చిత్రాలు చేశాను. 'సమ్మోహనం' చిత్రం నటుడిగా నన్ను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. ఓవైపు సీనియర్ దర్శకులు, మరోవైపు యువ దర్శకులు నన్ను తమ సినిమాల్లో తీసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రతిభావంతులైన యువ దర్శకులు ఇండస్ట్రీకి వస్తున్నారు. ఇక రచయితలు నన్ను దృష్టిలో పెట్టుకొని స్క్రిప్ట్స్ రాస్తుండడం సంతోషంగా ఉంది. ఓ నటుడిగా అంతకంటే గొప్ప అవార్డు మరొకటి ఉండదు. ఇక ఈ ఏడాది మరిన్ని మంచి చిత్రాల్లో భాగమవుతున్నాను. 'ఎన్టీఆర్‌కథానాయకుడు' చిత్రంలో బి.ఎ.సుబ్బారావు పాత్రలో నటించడంతో ఎంతో ఆనందంగా ఉంది. బాలకృష్ణ కెరీర్‌లో ఈ బయోపిక్ బెస్ట్ చిత్రంగా నిలిచిపోతుంది. ఇక కార్తికేయ హీరోగా తెరకెక్కే ఓ సినిమా, ఫణిరాజా దర్శకత్వంలో రూపొందే ఓ చిత్రానికి సైన్ చేశాను. మరో ఆరు సినిమాలు చర్చల్లో ఉన్నాయి. ఓ సినిమాలో విలన్‌గానూ నటిస్తున్నాను. ఇక 'మా'లో ప్రధాన కార్యదర్శిగా పదవి చేపట్టిన తర్వాత మంచి కార్యక్రమాలను చేపడుతున్నాం. ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాల ఆలోచన నాదే. రాబోయే 'మా' ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేయాలనుకుంటున్నాను. దీనిపై అందరూ సానుకూలంగా ఉన్నారు''అని అన్నారు.

నేడు శోభన్‌బాబు వర్ధంతి సందర్భంగా అవార్డుల ప్రదానం

అందాల నటుడు శోభన్‌బాబు 83వ జయంతి ఉత్సవాలను ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ శోభన్‌బాబు సేవా సమితి ఛైర్మన్ టి.రామకృష్ణ, అధ్యక్షులు ఆర్.పద్మారావు తెలిపారు. ప్రముఖ నటి జయసుధ ప్రారంభించే ఈ ఉత్సవంలో నటుడు సుమన్‌ను శోభన్‌బాబు రజత కిరీటంతో సత్కరిస్తామని చెప్పారు. అలనాటి నటి గీతాంజలిని శోభన్‌బాబు ఆత్మీయ పురస్కారంతో సన్మానించనున్నట్లు వారు వివరించారు. ఇక శోభన్‌బాబు సేవా పురస్కారాలతో కె.హరి నారాయణరెడ్డి, కొత్త కృష్ణవేణిలను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమంలో 'మా' అధ్యక్షులు శివాజీరాజా, అవార్డు కమిటీ ఛైర్మన్, దర్శకుడు రేలంగి నరసింహారావు, నటి కవిత, లయన్ వై.కె.నాగేశ్వరరావు, డాక్టర్ మహ్మద్ రఫీ, అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు తదితరులు పాల్గొంటారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి పది గంటల వరకు జరిగే ఈ వేడుకలో 'ఎవరీ చక్కని వాడు' శీర్షికతో గాయకులు ఆమని, కె.వెంకట్రావు, పద్మశ్రీ తదితరులచే శోభన్‌బాబు సినీ సంగీత విభావరి ఏర్పాటుచేశారు.


శోభన్‌బాబు

ప్రయోగాత్మక చిత్రంలో...


samantha

Sharwanand

గత ఏడాది తమిళ్‌లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచిన చిత్రం '96'. విజయ్ సేతుపతి, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం తమిళ నాట క్లాసిక్ హిట్‌గా నిలిచిపోయింది. ఈ చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేయాలని నిర్మాత దిల్‌రాజు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సినిమాపై పలువురు తెలుగు స్టార్స్ ప్రశంసలైతే కురిపించారు కానీ ఈ రీమేక్‌లో నటించేందుకు మాత్రం ముందుకు రాలేదు. చివరికి ఈ ప్రయోగాత్మక రీమేక్‌లో శర్వానంద్ హీరోగా నటించేందుకు ఒప్పుకున్నాడు. అలాగే ఈ రీమేక్ కోసం సమంతను కూడా ఒప్పించాడు దిల్‌రాజు. ఆమె త్రిష పాత్రలో నటిస్తుంది. ఇక '96' చిత్రం కథ చాలా విభిన్నంగా ఉంటుంది. ఈ ప్రయోగాత్మక చిత్రాన్ని అందంగా తెరకెక్కించాలని దిల్‌రాజు భావిస్తున్నారు.

బీచ్‌లో ఎంజాయ్

'గూఢచారి' వంటి హిట్ సినిమాలో హీరోయిన్‌గా నటించిన తెనాలి భామ శోభితా ధూళిపాళ ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు సౌత్ సినిమాల్లో నటిస్తోంది. ఈ భామ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తరచుగా హాట్ ఫొటోలను పోస్ట్ చేస్తూ ఉంటుంది. ప్రస్తుతం శ్రీలంక ట్రిప్‌లో ఉన్న ఈ బ్యూటీ అక్కడ ఒక బీచ్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోను పోస్ట్ చేసింది. ఆ ఫొటోకు 'లంక యూ బ్యూటీ' అనే క్యాప్షన్ ఇచ్చింది. శ్రీలంకలోని ఆ బీచ్ పేరేంటో చెప్ప లేదు కానీ ఆ బీచ్ అందంగా ఉంది. ఈ ఫొటోలో అమ్మడి హాట్ పోజు హైలైట్ అయింది. సైడ్ యాంగిల్‌లో ఫొటో తీయడంతో కళాత్మకంగా ఉంది.


sobhita dhulipala

అది మా అమ్మ ఆశీర్వాదం


కె.జె.ఏసుదాస్

లెజెండరీ సింగర్ కె.జె.ఏసుదాస్ చాలా కాలం తర్వాత హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేస్తున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఈ కాన్సర్ట్ జరుగనుంది. ఈ సంగీత విభావరిలో ఏసుదాస్‌తో పాటు ఆయన తనయుడు విజయ్ ఏసుదాస్, కల్పన కూడా పాల్గొంటారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో కె.జె.ఏసుదాస్ మాట్లాడుతూ ''నేను క్రిస్టియన్ కుటుంబంలో పుట్టినప్పటికీ సంస్కృత అక్షరాలను నేర్చుకోమని మా అమ్మ చెప్పారు. అది అమ్మ నాకు అందించిన ఆశీర్వాదం. అంతే కాదు ఆమె నన్ను సంగీతం నేర్చుకోమని ప్రోత్సహించారు. ఇక నా బ్రదర్స్, సిస్టర్ ఉన్నారు. వాళ్లు కూడా బాగా పాడేవారు. కానీ మా నాన్న నన్ను మాత్రమే బాగా ప్రోత్సహించారు. ఇక నేను ఇప్పటివరకు ఏం సాధించినా అదంతా నా తల్లిదండ్రులు, గురువుల వల్లే సాధ్యమైంది. అలాగే నా పాటలు వినేవారు, సంగీత ప్రియుల ప్రార్థనల వల్లే నేను ఈ స్థాయికి వచ్చాను. ఇక మా అబ్బాయి విజయ్ కూడా పాటలు పాడుతున్నాడు. అతని వయసు ఇప్పుడు 40. నా వయసు 79. కానీ నేను ఇప్పటికీ విద్యార్థిననే చెబుతున్నాను. ఇప్పుడొస్తున్న సింగర్స్ చాలా మంది బాగా పాడుతున్నారు. ఇప్పుడు సౌకర్యాలు కూడా బాగా పెరిగాయి''అని అన్నారు. విజయ్ ఏసుదాస్ మాట్లాడుతూ ''మొదట్లో నేను మా నాన్న అడుగుజాడల్లోనే వెళ్లాను. ఆతర్వాత నేను రియలైజ్ అయ్యాను. నా సొంతదారిలోనే వెళ్లాలని నిర్ణయించుకున్నాను. అయితే కొన్ని విషయాల్లో ఆయన గైడెన్స్ తీసుకుంటాను. ఇళయరాజాతో కలిసి మా నాన్న చాలా సినిమాలకు పనిచేశారు. ఇద్దరూ ఫ్రెండ్స్‌లా, బ్రదర్స్‌లా ఉండేవారు. అలాగే ఇప్పుడు నేను, యువన్ శంకర్‌రాజా కలిసి పనిచేస్తున్నాం''అని తెలిపారు.

కొత్త దర్శక నిర్మాతలను ప్రోత్సహించాలి


కల్యాణి పటేల్, రాజేష్ తడకల, వివేక్ వెంకటస్వామి, శ్రనీత్ రాజ్

బి.జి. వెంచర్స్ పతాకంపై నూతన నటీనటులతో రాజేష్ తడకల స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'గేమర్'. శ్రనీత్ రాజ్, కల్యాణి పటేల్, అనిరుధ్, నేహా ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్ వెంకటస్వామి ట్రైలర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ''ట్రైలర్ అద్భుతంగా ఉంది. తడకల రాజేష్ నూతన నటీనటులను ప్రోత్సహిస్తూ ఈ సినిమా తీశారు. సస్పెన్స్, హారర్ ఎలిమెంట్స్‌తో వినోదాత్మకంగా ఈ సినిమా చేశారు. కొత్త టాలెంట్ రావాలంటే కొత్త దర్శక నిర్మాతలను ప్రోత్సహించాలి''అని అన్నారు. దర్శక నిర్మాత రాజేష్ మాట్లాడుతూ ''ఇది నా ఏడవ సినిమా. బి.జి. యాక్టింగ్ అకాడమీ ద్వారా నటీనటులకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి అవకాశాలు కల్పిస్తున్నాను. ఈ చిత్రంతో శ్రనీత్ రాజ్, కల్యాణి పటేల్ హీరోహీరోయిన్లుగా పరిచయమవుతున్నారు. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసి ఫిబ్రవరి 1న ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం''అని చెప్పారు. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్లు శ్రనీత్, కల్యాణి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వ రంగ సంస్థ

(రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ)

BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

(NH యాక్ట్, 1956 క్రింద సూర్యాపేట్-ఖమ్మం సెక్షన్‌లోని NH 365-బిబిలోని కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 వరకు నాలుగు లేన్ల కొరకు సెక్షన్ 3-జి క్రింద జారీ చేయడమైనది)

Rc. No. G/5492/2016 తేది: 17.01.2019

తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లో (సూర్యాపేట్-ఖమ్మం సెక్షన్) NH 365బిబి కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 (నాలుగు లేన్లతో విస్తరిస్తూ మొ॥గు॥) క్రింద జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3డి (1) క్రింద ప్రకటన ఎస్.ఓ. 71 (ఇ)తో భారత గెజిట్‌లోని అసాధారణ పార్ట్-2లో సెక్షన్-3 ఉప సెక్షన్-(2), తేది: 04 జనవరి, 2019న ప్రచురించిన విధముగా ఎటువంటి రుణములు లేకుండా క్రింద తెలిపిన షెడ్యూల్‌లోని నిర్మాణములు మరియు చెట్లు మొ॥గు॥ వాటితో కలిపిన భూములను విస్తరించుట కొరకు నిర్దేశించడమైనది.

సదరు భూమిపై ఆసక్తి గల వ్యక్తులందరిని కోరడమేమనగా వ్యక్తిగతముగా లేదా వారి ఏజెంటు ద్వారా లేదా వారి న్యాయవాది ద్వారా సదరు భూములకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు మరియు జిరాక్స్ పత్రములతో సంబంధిత అధికారి (భూసేకరణ) మరియు జాయింట్ కలెక్టర్, ఖమ్మం వారిని కాలం నం. 5లో క్రింద తెలిపిన తేదీలలో సదరు భూములపై వారికి గల ఆసక్తులను తెలియజేస్తూ సంబంధిత పత్రములలో వీరి సమక్షమునకు హాజరు కావలెను.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామము పేరు	విచారణ తేది & సమయం	విచారణ ప్రదేశం
1	2	3	4	5	6
1.	ఖమ్మం	కూసుమంచి	జీళ్ళచెరువు	25.01.2019న ఉ. 10.30 గం॥లకు	తహశీల్దార్ వారి కార్యాలయం, కూసుమంచి
2.		ఖమ్మం రూరల్	తల్లంపాడు	25.01.2019న మ. 3.00 గం॥లకు	తహశీల్దార్ వారి కార్యాలయం, ఖమ్మం (రూరల్)

షెడ్యూల్-సూర్యాపేట్-ఖమ్మం

తెలంగాణ రాష్ట్రం, జాతీయ రహదారి నం. 365-బిబిలోని ఖమ్మం జిల్లా (సూర్యాపేట్-ఖమ్మం సెక్షన్) కి.మీ. 38.2 నుండి 59.046 వరకు భూభాగం పరిధిలోని నిర్మాణములతో లేదా లేకుండా సేకరించవలసిన భూమి యొక్క సంక్షిప్త వివరణ

జిల్లాపేరు: ఖమ్మం

క్ర. సం.	సర్వే నం.	భూమి రకం	భూమి స్వభావం	3-డి ప్రకారం విస్తీర్ణం	భూ యజమాని/ఆసక్తి గల వ్యక్తుల పేర్లు	పట్టాదారు/అనుభవదారు పేరు	విస్తీర్ణము	నిర్మాణములు
1	2	3	4	5	6	7	8	9
తాలూకా/మండలం పేరు: ఖమ్మం రూరల్							గ్రామము పేరు: తల్లంపాడు	
1	33	ప్రైవేట్	తడి	2225.771	దండ్యాల రాంబాబు తండ్రి గురవయ్య	దండ్యాల రాంబాబు తండ్రి గురవయ్య	2225.771	
2	33	ప్రైవేట్	తడి	3389.242	దండ్యాల నరసింహ తండ్రి వెంకటేశ్వర్లు	దండ్యాల నరసింహ తండ్రి వెంకటేశ్వర్లు	3389.242	
			మొత్తం	5615.013			5615.013	
తాలూకా/మండలం పేరు: కూసుమంచి							గ్రామము పేరు: జీళ్ళచెరువు	
1	404	ప్రైవేట్	మెట్ట	6778.484	బొమ్మిశెట్టి శ్రీనివాస రావ్ తండ్రి చిన్న కృష్ణ	బొమ్మిశెట్టి శ్రీనివాస రావ్ తండ్రి చిన్న కృష్ణ	6778.484	
2	405	ప్రైవేట్	మెట్ట	1011.714	బండి రాములమ్మ భర్త రంగయ్య	బండి రాములమ్మ భర్త రంగయ్య	1011.714	
3	405	ప్రైవేట్	మెట్ట	1821.085	వల్లెపు బద్రమ్మ భర్త చంద్రయ్య	వల్లెపు బద్రమ్మ భర్త చంద్రయ్య	1821.085	
4	406	ప్రైవేట్	మెట్ట	101.171	దంతల కోటయ్య తండ్రి నాగయ్య	దంతల కోటయ్య తండ్రి నాగయ్య	101.171	
5	441	ప్రైవేట్	మెట్ట	14265.167	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	14265.167	
6	441	ప్రైవేట్	మెట్ట	505.857	దాగంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య	దాగంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య	505.857	
7	442	ప్రైవేట్	మెట్ట	50.586	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	50.586	
8	443	ప్రైవేట్	మెట్ట	8903.083	దాగంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య	దాగంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య	8903.083	
9	443	ప్రైవేట్	మెట్ట	834.664	ఆర్ & బి రోడ్డు	ఆర్ & బి రోడ్డు	834.664	
10	443	ప్రైవేట్	మెట్ట	6930.241	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	6930.241	
11	444	ప్రైవేట్	మెట్ట	1112.885	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథం	1112.885	
12	377	ప్రైవేట్	మెట్ట	1568.157	ముద్రబోయిన రాంకోటయ్య తండ్రి వెంకయ్య	ముద్రబోయిన రాంకోటయ్య తండ్రి వెంకయ్య	1568.157	
13	377	ప్రైవేట్	మెట్ట	1871.671	పోలందాస్ నాగేంద్రమ్మ భర్త సైదులు	పోలందాస్ నాగేంద్రమ్మ భర్త సైదులు	1871.671	
14	377	ప్రైవేట్	మెట్ట	1011.714	కెసేని ఎల్లయ్య తండ్రి వీరయ్య	కెసేని ఎల్లయ్య తండ్రి వీరయ్య	1011.714	
15	377	ప్రైవేట్	మెట్ట	3844.513	లింగబోయిన వీరలక్ష్మి భర్త రాములు	లింగబోయిన వీరలక్ష్మి భర్త రాములు	3844.513	
16	377	ప్రైవేట్	మెట్ట	2731.628	ఇంతూరి భద్రమ్మ భర్త వెంకటేశ్వర్లు	ఇంతూరి భద్రమ్మ భర్త వెంకటేశ్వర్లు	2731.628	
17	377	ప్రైవేట్	మెట్ట	1315.228	ఎస్ఆర్ఎస్‌పి కెనాల్	ఎస్ఆర్ఎస్‌పి కెనాల్	1315.228	
18	377	ప్రైవేట్	మెట్ట	1922.257	ఐతగాని లక్ష్మీబాయమ్మ భర్త భిక్షం	ఐతగాని లక్ష్మీబాయమ్మ భర్త భిక్షం	1922.257	
19	378	ప్రైవేట్	మెట్ట	2478.699	లింగబోయిన ముత్తయ్య తండ్రి కొత్తయ్య	లింగబోయిన ముత్తయ్య తండ్రి కొత్తయ్య	2478.699	
20	378	ప్రైవేట్	మెట్ట	101.171	పోలందాస్ నాగేంద్రమ్మ భర్త సైదులు	పోలందాస్ నాగేంద్రమ్మ భర్త సైదులు	101.171	
21	378	ప్రైవేట్	మెట్ట	45.422	కెసేని ఎల్లయ్య తండ్రి వీరయ్య	కెసేని ఎల్లయ్య తండ్రి వీరయ్య	45.422	
22	378	ప్రైవేట్	మెట్ట	50.586	ముద్రబోయిన సంగయ్య తండ్రి వెంకయ్య	ముద్రబోయిన సంగయ్య తండ్రి వెంకయ్య	50.586	
23	380	ప్రైవేట్	మెట్ట	1108.186	ఇంతూరి రోశయ్య తండ్రి కొండయ్య	ఇంతూరి రోశయ్య తండ్రి కొండయ్య	1108.186	
24	381	ప్రైవేట్	మెట్ట	935.835	గుడిబోయిన లక్ష్మయ్య తండ్రి మల్సూర్	గుడిబోయిన లక్ష్మయ్య తండ్రి మల్సూర్	935.835	
25	381	ప్రైవేట్	మెట్ట	961.128	గుడిబోయిన వెంకటనారాయణ తండ్రి మల్సూర్	గుడిబోయిన వెంకటనారాయణ తండ్రి మల్సూర్	961.128	
26	381	ప్రైవేట్	మెట్ట	3692.756	రెంటల వెంకయ్య తండ్రి పుల్లయ్య	రెంటల వెంకయ్య తండ్రి పుల్లయ్య	3692.756	
27	381	ప్రైవేట్	మెట్ట	3768.635	రెంటల మోసోబు తండ్రి దేవానందం	రెంటల మోసోబు తండ్రి దేవానందం	3768.635	
28	381	ప్రైవేట్	మెట్ట	1568.157	రెంటల ఇషాక్	రెంటల ఇషాక్	1568.157	
29	381	ప్రైవేట్	మెట్ట	379.373	గుడిబోయిన వెంకన్న తండ్రి లాలయ్య	గుడిబోయిన వెంకన్న తండ్రి లాలయ్య	379.373	
30	381	ప్రైవేట్	మెట్ట	1947.549	పాలపిండల రామస్వామి తండ్రి జాలయ్య	పాలపిండల రామస్వామి తండ్రి జాలయ్య	1947.549	
31	382	ప్రైవేట్	మెట్ట	4400.956	గుడిబోయిన వెంకటనారాయణ తండ్రి మల్సూర్ గుడిబోయిన లక్ష్మయ్య తండ్రి మల్సూర్ గుడిబోయిన నాగేశ్వర్ తండ్రి మల్సూర్ గుడిబోయిన వెంకన్న తండ్రి మల్సూర్	గుడిబోయిన వెంకటనారాయణ తండ్రి మల్సూర్ గుడిబోయిన లక్ష్మయ్య తండ్రి మల్సూర్ గుడిబోయిన నాగేశ్వర్ తండ్రి మల్సూర్ గుడిబోయిన వెంకన్న తండ్రి మల్సూర్	4400.956	
32	382	ప్రైవేట్	మెట్ట	5513.841	గుడిబోయిన వెంకన్న తండ్రి లాలయ్య	గుడిబోయిన వెంకన్న తండ్రి లాలయ్య	5513.841	
33	382	ప్రైవేట్	మెట్ట	2377.528	పాలపిండల రామస్వామి తండ్రి జాలయ్య	పాలపిండల రామస్వామి తండ్రి జాలయ్య	2377.528	
34	382	ప్రైవేట్	మెట్ట	354.100	ముద్రబోయిన సంగయ్య తండ్రి వెంకయ్య	ముద్రబోయిన సంగయ్య తండ్రి వెంకయ్య	354.100	
35	382	ప్రైవేట్	మెట్ట	1416.400	లింగబోయిన ముత్తయ్య తండ్రి కొత్తయ్య	లింగబోయిన ముత్తయ్య తండ్రి కొత్తయ్య	1416.400	
36	382	ప్రైవేట్	మెట్ట	1416.400	ముద్రబోయిన రామకోటయ్య తండ్రి వెంకయ్య	ముద్రబోయిన రామకోటయ్య తండ్రి వెంకయ్య	1416.400	
37	390	ప్రైవేట్	మెట్ట	6474.970	అంబాల వీరబాబు తండ్రి నాగయ్య	అంబాల వీరబాబు తండ్రి నాగయ్య	6474.970	
38	391	ప్రభుత్వ (ఇనాం)	మెట్ట	151.757	కుమ్మరికుంట్ల ఉపేందర్ తండ్రి మదర్	కుమ్మరికుంట్ల ఉపేందర్ తండ్రి మదర్	151.757	
39	391	ప్రభుత్వ (ఇనాం)	మెట్ట	1239.350	కుమ్మరికుంట్ల వెంకన్న తండ్రి పుల్లయ్య	కుమ్మరికుంట్ల వెంకన్న తండ్రి పుల్లయ్య	1239.350	
40	391	ప్రభుత్వ (ఇనాం)	మెట్ట	480.564	కుమ్మరికుంట్ల వెంకన్న తండ్రి పుల్లయ్య	కుమ్మరికుంట్ల వెంకన్న తండ్రి పుల్లయ్య	480.564	
41	391	ప్రభుత్వ (ఇనాం)	మెట్ట	4198.613	కుమ్మరికుంట్ల సైదులు తండ్రి నారాయణ	కుమ్మరికుంట్ల సైదులు తండ్రి నారాయణ	4198.613	
42	391	ప్రభుత్వ (ఇనాం)	మెట్ట	834.664	కుమ్మరికుంట్ల రామ్మూర్తి తండ్రి నారాయణ	కుమ్మరికుంట్ల రామ్మూర్తి తండ్రి నారాయణ	834.664	
43	391	ప్రభుత్వ (ఇనాం)	మెట్ట	177.050	కుమ్మరికుంట్ల నాగేశ్వర రావ్ తండ్రి సీతారాములు	కుమ్మరికుంట్ల నాగేశ్వర రావ్ తండ్రి సీతారాములు	177.050	
44	392	ప్రైవేట్	మెట్ట	144.417	కుమ్మరికుంట్ల వెంకన్న తండ్రి పుల్లయ్య	కుమ్మరికుంట్ల వెంకన్న తండ్రి పుల్లయ్య	144.417	
45	422	ప్రైవేట్	మెట్ట	2023.428	మాదాల వీరభద్రం	మాదాల వీరభద్రం	2023.428	
46	422	ప్రైవేట్	మెట్ట	2023.428	మాదాల మోహన్ రావ్	మాదాల మోహన్ రావ్	2023.428	
47	422	ప్రైవేట్	మెట్ట	3338.656	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథన్	మాదాల ఉపేందర్ తండ్రి రామనాథన్	3338.656	
48	422	ప్రైవేట్	మెట్ట	3844.513	మాదాల మాధవ రావ్ తండ్రి గోపయ్య	మాదాల మాధవ రావ్ తండ్రి గోపయ్య	3844.513	
49	423	ప్రైవేట్	మెట్ట	1019.613	మాదాల ఆనంద్ రావ్	మాదాల ఆనంద్ రావ్	1019.613	
50	427	ప్రైవేట్	మెట్ట	575.000	బాలెబోయిన నరేష్ కుమార్ తండ్రి చిన్న రాములు	బాలెబోయిన నరేష్ కుమార్ తండ్రి చిన్న రాములు	575.000	
51	428	ప్రైవేట్	మెట్ట	177.050	బాలెబోయిన వెంకటేశ్వర్లు	బాలెబోయిన వెంకటేశ్వర్లు	177.050	
52	430	ప్రైవేట్	మెట్ట	1568.157	కాతి సత్యం తండ్రి చంద్రయ్య	కాతి సత్యం తండ్రి చంద్రయ్య	1568.157	
53	430	ప్రైవేట్	మెట్ట	7410.805	గోపి లక్ష్మయ్య తండ్రి బాసయ్య	గోపి లక్ష్మయ్య తండ్రి బాసయ్య	7410.805	
54	430	ప్రైవేట్	మెట్ట	3642.170	ఐతగాని చిన్న నరసింహ తండ్రి కోటయ్య	ఐతగాని చిన్న నరసింహ తండ్రి కోటయ్య	3642.170	
55	430	ప్రైవేట్	మెట్ట	1365.814	డొంక	డొంక	1365.814	
56	430	ప్రైవేట్	మెట్ట	2352.235	ముద్రబోయిన వెంకయ్య తండ్రి రాజయ్య	ముద్రబోయిన వెంకయ్య తండ్రి రాజయ్య	2352.235	
57	430	ప్రైవేట్	మెట్ట	1062.300	ముద్రబోయిన ఆనంద్ రావ్ తండ్రి గోపయ్య	ముద్రబోయిన ఆనంద్ రావ్ తండ్రి గోపయ్య	1062.300	
58	430	ప్రైవేట్	మెట్ట	2377.528	మడిపల్లి ప్రసాద్ తండ్రి వెంకన్న	మడిపల్లి ప్రసాద్ తండ్రి వెంకన్న	2377.528	
59	430	ప్రైవేట్	మెట్ట	2832.799	బాలెబోయిన సుధాకర్ తండ్రి సీతారాములు	బాలెబోయిన సుధాకర్ తండ్రి సీతారాములు	2832.799	
60	430	ప్రైవేట్	మెట్ట	1214.057	బాలెబోయిన నాగరత్నం భర్త చిన్న రాములు	బాలెబోయిన నాగరత్నం భర్త చిన్న రాములు	1214.057	
61	430	ప్రైవేట్	మెట్ట	1163.471	బాలెబోయిన సుధాకర్ తండ్రి సీతారాములు	బాలెబోయిన సుధాకర్ తండ్రి సీతారాములు	1163.471	
62	430	ప్రైవేట్	మెట్ట	1416.400	గోపి లక్ష్మి భర్త వెంకన్న	గోపి లక్ష్మి భర్త వెంకన్న	1416.400	
63	430	ప్రైవేట్	మెట్ట	2023.428	కుమ్మరికుంట్ల ఉపేందర్ తండ్రి మధర్	కుమ్మరికుంట్ల ఉపేందర్ తండ్రి మధర్	2023.428	
64	430	ప్రైవేట్	మెట్ట	2124.599	కుమ్మరికుంట్ల గోవిందు తండ్రి పుల్లయ్య	కుమ్మరికుంట్ల గోవిందు తండ్రి పుల్లయ్య	2124.599	
65	430	ప్రైవేట్	మెట్ట	2326.942	దొంతగాని పుల్లయ్య తండ్రి రంగయ్య	దొంతగాని పుల్లయ్య తండ్రి రంగయ్య	2326.942	
66	430	ప్రైవేట్	మెట్ట	2124.599	చింతలపాటి రామకృష్ణ తండ్రి భద్రయ్య	చింతలపాటి రామకృష్ణ తండ్రి భద్రయ్య	2124.599	
67	430	ప్రైవేట్	మెట్ట	1085.733	బుద్ధి లక్ష్మి భర్త రామనాథం	బుద్ధి లక్ష్మి భర్త రామనాథం	1085.733	
68	440	ప్రైవేట్	మెట్ట	126.464	డొంక	డొంక	126.464	
69	440	ప్రైవేట్	మెట్ట	3692.756	దాగంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య	దాగంటి చంద్రయ్య తండ్రి వెంకయ్య	3692.756	
70	440	ప్రైవేట్	మెట్ట	1011.714	మాదాల వీరభద్రం	మాదాల వీరభద్రం	1011.714	
71	440	ప్రైవేట్	మెట్ట	1011.714	మాదాల మోహన్ రావ్ తండ్రి గోపయ్య	మాదాల మోహన్ రావ్ తండ్రి గోపయ్య	1011.714	
72	450	ప్రైవేట్	మెట్ట	6525.555	కిన్నెర చిన్న నాగయ్య తండ్రి రాములు మరియు ఇతరులు	కిన్నెర చిన్న నాగయ్య తండ్రి రాములు మరియు ఇతరులు	6525.555	
73	450	ప్రైవేట్	మెట్ట	1441.692	ఎస్ఆర్ఎస్‌పి కెనాల్	ఎస్ఆర్ఎస్‌పి కెనాల్	1441.692	
			మొత్తం	165700.832		165700.832	165700.832	
			సమగ్ర మొత్తం	171315.845		171315.845	171315.845	

F.No. NHAI/PIU-KMM/DPR/LA/3A/2017/3D5

రాజేష్ గుప్త, డిప్యూటీ సెక్రెటరీ

భారత ప్రభుత్వ రంగ సంస్థ

(రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ)

BHARATMALA ROAD TO PROSPERITY

బహిరంగ ప్రకటన

(NH యాక్ట్, 1956 క్రింద సూర్యాపేట్-ఖమ్మం సెక్షన్‌లోని NH 365-బిబి లోని కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 వరకు నాలుగు లేన్ల కొరకు సెక్షన్ 3-జి క్రింద జారీ చేయడమైనది)

Rc. No. G/5492/2016 తేది: 17.01.2019

తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లో (సూర్యాపేట్-ఖమ్మం సెక్షన్) NH 365బిబి కి.మీ. 38.2 నుండి కి.మీ. 59.046 (నాలుగు లేన్లతో విస్తరిస్తూ మొ॥గు) క్రింద జాతీయ రహదారుల చట్టం, 1956లోని సెక్షన్ 3డి (1) క్రింద ప్రకటన ఎస్.ఓ. 94 (ఇ)తో భారత గెజిట్‌లోని అసాధారణ పార్ట్-2లో సెక్షన్-3 ఉప సెక్షన్-(2), తేది: 04 జనవరి, 2019న ప్రచురించిన విధముగా ఎటువంటి రుణములు లేకుండా క్రింద తెలిపిన షెడ్యూల్‌లోని నిర్మాణములు మరియు చెట్లు మొ॥గు వాటితో కలిపిన భూములను విస్తరించుట కొరకు నిర్దేశించడమైనది.

సదరు భూమిపై ఆసక్తి గల వ్యక్తులందరిని కోరడమేమనగా వ్యక్తిగతముగా లేదా వారి ఏజెంటు ద్వారా లేదా వారి న్యాయవాది ద్వారా సదరు భూములకు సంబంధించిన ఒరిజినల్ పత్రములు మరియు జిరాక్స్ పత్రములతో సంబంధిత అధికారి (భూసేకరణ) మరియు జాయింట్ కలెక్టర్, ఖమ్మం వారిని కాలం నం. 5లో క్రింద తెలిపిన తేదీలలో సదరు భూములపై వారికి గల ఆసక్తులను తెలియజేస్తూ సంబంధిత పత్రములలో వీరి సమక్షమునకు హాజరు కావలెను.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	విచారణ తేది & సమయం	విచారణ ప్రదేశం
1	2	3	4	5	6
1.	ఖమ్మం	కూసుమంచి	నాయకన్‌గూడెం భగత్‌వీడు మునిగేపల్లి జుజ్జులరావుపేట నేలపట్ల	25.01.2019న ఉ. 10.30 గం॥లకు	తహశీల్దార్ వారి కార్యాలయం, కూసుమంచి
2.		ఖమ్మం రూరల్	తల్లంపాడు	25.01.2019న మ. 3.00 గం॥లకు	తహశీల్దార్ వారి కార్యాలయం, ఖమ్మం (రూరల్)

షెడ్యూలు - సూర్యాపేట - ఖమ్మం

తెలంగాణ రాష్ట్రం, జాతీయ రహదారి నం. 365-బిబి లోని ఖమ్మం జిల్లా (సూర్యాపేట్-ఖమ్మం సెక్షన్) కి.మీ. 38.2 నుండి 59.046 వరకు భూభాగం పరిధిలోని నిర్మాణములతో లేదా లేకుండా సేకరించవలసిన భూమి యొక్క సంక్షిప్త వివరణ

జిల్లాపేరు: ఖమ్మం

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం	భూమి స్వభావం	3-డీ ప్రకారం విస్తీర్ణం	భూమి యజమాని పేరు ఆసక్తి గల వ్యక్తులు	పట్టాదారు/ అనుభవదారు పేరు	వ్యక్తిగత విస్తీర్ణం	నిర్మాణములు
1	2	3	4	5	6	7	8	9
తాలుకా/ మండలం పేరు : ఖమ్మం రూరల్							గ్రామం పేరు : తల్లంపాడు	
1	737	ప్రైవేట్	మెట్ట	3167.631	కేతినేని రవీంద్ర తండ్రి సత్యనారాయణ	కేతినేని రవీంద్ర తండ్రి సత్యనారాయణ	3167.631	
2	729	ప్రైవేట్	మెట్ట	6380.531	కేతినేని మాధవి తండ్రి రాములు కంపటి స్వరూపరాణి తండ్రి నాగేశ్వర రావు కె.చంద్రమౌళి తండ్రి లక్ష్మీనారాయణ కె. వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద రంగయ్య	కేతినేని మాధవి తండ్రి రాములు కంపటి స్వరూపరాణి తండ్రి నాగేశ్వర రావు కె.చంద్రమౌళి తండ్రి లక్ష్మీనారాయణ కె. వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద రంగయ్య	6380.531	
3	712	ప్రైవేట్	మెట్ట	1081.651	ఎస్‌డి. నదిం షరీఫ్	ఎస్‌డి. నదిం షరీఫ్	1081.651	
4	802	ప్రభుత్వ	మెట్ట	1466.985	డొంక	డొంక	1466.985	
5	802	ప్రభుత్వ	మెట్ట	48.945	ప్రస్తుతమున్న రోడ్	ప్రస్తుతమున్న రోడ్	48.945	
6	804	ప్రైవేట్	మెట్ట	50.586	రామిశెట్టి విజేత	రామిశెట్టి విజేత	50.586	
7	804	ప్రైవేట్	మెట్ట	60.309	డొంక	డొంక	60.309	
8	801	ప్రభుత్వ	మెట్ట	3338.656	డిగ్రీ కాలేజ్	డిగ్రీ కాలేజ్	3338.656	
9	801	ప్రభుత్వ	మెట్ట	11.464	సోమనబోయిన రాంబాబు	సోమనబోయిన రాంబాబు	11.464	
10	796	ప్రైవేట్	మెట్ట	36.722	బొడ్డు పాపయ్య	బొడ్డు పాపయ్య	36.722	
11	811	ప్రైవేట్	మెట్ట	42.750	దండ్యాల వెంకటేశ్వరు	దండ్యాల వెంకటేశ్వరు	42.750	
12	15	ప్రైవేట్	మెట్ట	1281.065	జిల్లపల్లి బుచ్చయ్య జిల్లపల్లి భూషమ్మ జిల్లపల్లి ముత్తయ్య జిల్లపల్లి సంగయ్య జిల్లపల్లి తిరుపతమ్మ జిల్లపల్లి రాంబాబు	జిల్లపల్లి బుచ్చయ్య జిల్లపల్లి భూషమ్మ జిల్లపల్లి ముత్తయ్య జిల్లపల్లి సంగయ్య జిల్లపల్లి తిరుపతమ్మ జిల్లపల్లి రాంబాబు	1281.065	
13	20	ప్రైవేట్	మెట్ట	253.257	బొడ్డు హరీంద్రబాబు బొడ్డు వీరయ్య	బొడ్డు హరీంద్రబాబు బొడ్డు వీరయ్య	253.257	
14	30	ప్రైవేట్	మెట్ట	36.165	ఐరుకులపాటి సుగుణమ్మ	ఐరుకులపాటి సుగుణమ్మ	36.165	
15	31	ప్రైవేట్	మెట్ట	1542.864	తుమ్మల నర్సింహారావు	తుమ్మల నర్సింహారావు	1542.864	
16	32	ప్రైవేట్	మెట్ట	150.377	జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు	జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు	150.377	
17	63	ప్రైవేట్	మెట్ట	455.271	కొల్లి లత	కొల్లి లత	455.271	
18	63	ప్రైవేట్	మెట్ట	404.686	డొంక	డొంక	404.686	
19	63	ప్రైవేట్	మెట్ట	252.929	పొన్నం నర్సింహా రావు	పొన్నం నర్సింహా రావు	252.929	
20	63	ప్రైవేట్	మెట్ట	1340.521	పుచ్చకాయల రామనాథం	పుచ్చకాయల రామనాథం	1340.521	
21	393	ప్రైవేట్	మెట్ట	349.562	జొన్నలగడ్డ చలపతి రావు	జొన్నలగడ్డ చలపతి రావు	349.562	
22	402	ప్రభుత్వ	మెట్ట	1409.801	ప్రస్తుత ఆర్ & బి రోడ్	ప్రస్తుత ఆర్ & బి రోడ్	1409.801	
23	403	ప్రైవేట్	మెట్ట	316.040	ఏరుకులపాటి సుధాకర్ తండ్రి మన్మథరావు	ఏరుకులపాటి సుధాకర్ తండ్రి మన్మథరావు	316.040	
24	403	ప్రైవేట్	మెట్ట	1062.300	ప్రస్తుత ఆర్ & బి రోడ్	ప్రస్తుత ఆర్ & బి రోడ్	1062.300	
25	404/1	ప్రభుత్వ	మెట్ట	247.916	ఎస్ఎస్‌పి కెనాల్	ఎస్ఎస్‌పి కెనాల్	247.916	
			మొత్తం	24788.984			24788.984	
తాలుకా/ మండలం పేరు : కూసుమంచి							గ్రామం పేరు : భగత్‌వీడు	
1	169/□	ప్రైవేట్	మెట్ట	682.907	నారెడ్డి లలిత భర్త శ్రీనివాస రెడ్డి	నారెడ్డి లలిత భర్త శ్రీనివాస రెడ్డి	682.907	
2	169/□	ప్రైవేట్	మెట్ట	50.586	నారెడ్డి లలిత భర్త శ్రీనివాస రెడ్డి	నారెడ్డి లలిత భర్త శ్రీనివాస రెడ్డి	50.586	
3	169/□	ప్రైవేట్	మెట్ట	1896.964	పలదుగు రేణుకా భర్త వేణు	పలదుగు రేణుకా భర్త వేణు	1896.964	
			మొత్తం	2630.457			2630.457	
తాలుకా/ మండలం పేరు : కూసుమంచి							గ్రామం పేరు : జుజ్జులరావుపేట	
1	435/1	ప్రైవేట్	మెట్ట	455.271	ముదిరెడ్డి వెంకటరాంరెడ్డి	ముదిరెడ్డి వెంకటరాంరెడ్డి	455.271	
2	569/2	ప్రైవేట్	మెట్ట	227.636	బస్వాపురం సీతమ్మ	బస్వాపురం సీతమ్మ	227.636	
			మొత్తం	682.907			682.907	
తాలుకా/ మండలం పేరు : కూసుమంచి							గ్రామం పేరు : మునిగేపల్లి	
1	41/2	ప్రైవేట్	మెట్ట	1469.724	కురపాటి వెంకట సాయి రాంరాజా తండ్రి శేషం రాజు	కురపాటి వెంకట సాయి రాంరాజా తండ్రి శేషం రాజు	1469.724	
			మొత్తం	1469.724			1469.724	
తాలుకా/ మండలం పేరు : కూసుమంచి							గ్రామం పేరు : నాయకన్‌గూడెం	
1	232/1	అసైన్‌మెంట్ పట్టా	మెట్ట	1871.671	నిమ్మల శ్రీనివాస్	నిమ్మల శ్రీనివాస్	1871.671	
2	232/1	అసైన్‌మెంట్ పట్టా	మెట్ట	784.078	తిప్పర్తి సైదులు తండ్రి కోటయ్య	తిప్పర్తి సైదులు తండ్రి కోటయ్య	784.078	
3	232/1	అసైన్‌మెంట్ పట్టా	మెట్ట	935.835	డొంక	డొంక	935.835	
			మొత్తం	3591.584			3591.584	
తాలుకా/ మండలం పేరు : కూసుమంచి							గ్రామం పేరు : నేలపట్ల	
1	86	ప్రైవేట్	మెట్ట	2167.744	మల్లెల వీరభద్రం తండ్రి కృష్ణయ్య	మల్లెల వీరభద్రం తండ్రి కృష్ణయ్య	2167.744	
2	507	ప్రైవేట్	మెట	202.343	పడిత్య భిక్షం తండ్రి వల్యా	పడిత్య భిక్షం తండ్రి వల్యా	202.343	
3	507	ప్రైవేట్	మెట్ట	556.443	బానోత్ భిక్షం తండ్రి రాందాస్	బానోత్ భిక్షం తండ్రి రాందాస్	556.443	
4	513	ప్రైవేట్	మెట్ట	365.389	బానోత్ భిక్షం తండ్రి రాందాస్	బానోత్ భిక్షం తండ్రి రాందాస్	365.389	
5	513	ప్రైవేట్	మెట్ట	1188.764	పడిత్య దీనా తండ్రి బోజ్యా	పడిత్య దీనా తండ్రి బోజ్యా	1188.764	
6	513	ప్రైవేట్	మెట్ట	1745.207	పడిత్యా లక్ష్మణ్ తండ్రి మునియా	పడిత్యా లక్ష్మణ్ తండ్రి మునియా	1745.207	
7	513	ప్రైవేట్	మెట్ట	75.879	పడిత్యా రమేష్ తండ్రి బోజ్యా	పడిత్య రమేష్ తండ్రి బోజ్యా	75.879	
8	513	ప్రైవేట్	మెట్ట	3262.778	బానోత్ లక్ష్మణ్ తండ్రి పద్రం	బానోత్ లక్ష్మణ్ తండ్రి పద్రం	3262.778	
9	513	ప్రైవేట్	మెట్ట	25.293	పడిత్యా వెంకటరాం తండ్రి గనియా	పడిత్య వెంకటరాం తండ్రి గనియా	25.293	
10	513	ప్రైవేట్	మెట్ట	859.957	పడిత్య హాం తండ్రి తేజ్యా	పడిత్య హాం తండ్రి తేజ్యా	859.957	
11	512	ప్రైవేట్	మెట్ట	733.493	బానోత్ బాలాజీ తండ్రి వల్యా	బానోత్ బాలాజీ తండ్రి వల్యా	733.493	
12	505	ప్రైవేట్	మెట్ట	708.200	బానోత్ వీరన్న తండ్రి హెమ్లా	బానోత్ వీరన్న తండ్రి హెమ్లా	708.200	
13	512	ప్రైవేట్	మెట్ట	1214.057	బానోత్ లక్ష్మి భర్త గాంధీ	బానోత్ లక్ష్మి భర్త గాంధీ	1214.057	
14	512	ప్రైవేట్	మెట్ట	116.964	బానోత్ రాములు తండ్రి వెంకట్రామ్	బానోత్ రాములు తండ్రి వెంకట్రామ్	116.964	
15	512	ప్రైవేట్	మెట్ట	2984.556	బానోత్ రాములు తండ్రి రామ్‌జ్యా	బానోత్ రాములు తండ్రి రామ్‌జ్యా	2984.556	
16	497	ప్రైవేట్	మెట్ట	354.100	పడిత్య సంజ్య తండ్రి ధర్మా	పడిత్య సంజ్య తండ్రి ధర్మా	354.100	
17	523	ప్రైవేట్	మెట్ట	354.100	పడిత్య రాంబాబు తండ్రి వెంకన్న	పడిత్య రాంబాబు తండ్రి వెంకన్న	354.100	
18	523	ప్రైవేట్	మెట్ట	328.807	పడిత్య రాందాస్ తండ్రి సైదులు	పడిత్య రాందాస్ తండ్రి సైదులు	328.807	
19	523	ప్రైవేట్	మెట్ట	25.293	పడిత్య సైదమ్మ భర్త నర్సింహా	పడిత్య సైదమ్మ భర్త నర్సింహా	25.293	
20	523	ప్రైవేట్	మెట్ట	317.849	పడిత్య రవి తండ్రి బుచ్చి	పడిత్య రవి తండ్రి బుచ్చి	317.849	
21	523	ప్రైవేట్	మెట్ట	354.100	పడిత్య సుజాత భర్త రవి	పడిత్య సుజాత భర్త రవి	354.100	
22	524	ప్రైవేట్	మెట్ట	379.393	పడిత్య కుమార్ తండ్రి బోడియా	పడిత్య కుమార్ తండ్రి బోడియా	379.393	
23	524	ప్రైవేట్	మెట్ట	354.100	పడిత్య శ్రీను తండ్రి రామచంద్రు	పడిత్య శ్రీను తండ్రి రామచంద్రు	354.100	
24	524	ప్రైవేట్	మెట్ట	784.078	పడిత్య హామ్ తండ్రి తపుర్యా	పడిత్య హామ్ తండ్రి తపుర్యా	784.078	
25	524	ప్రైవేట్	మెట్ట	413.361	పడిత్య రవి తండ్రి బుచ్చి	పడిత్య రవి తండ్రి బుచ్చి	413.361	
26	525	ప్రైవేట్	మెట్ట	1831.942	జర్పుల సత్యవతి భర్త రాము	జర్పుల సత్యవతి భర్త రాము	1831.942	
27	583	ప్రైవేట్	మెట్ట	252.929	బానోత్ సైదా తండ్రి రాము	బానోత్ సైదా తండ్రి రాము	252.929	
28	583	ప్రైవేట్	మెట్ట	1416.400	జర్పుల జబ్బర్‌లాల్ తండ్రి మంగత్య	జర్పుల జబ్బర్‌లాల్ తండ్రి మంగత్య	1416.400	
29	583	ప్రైవేట్	మెట్ట	2933.971	జర్పుల లచిరామ్ తండ్రి కెసియా	జర్పుల లచిరామ్ తండ్రి కెసియా	2933.971	
30	582	ప్రైవేట్	మెట్ట	708.200	జర్పుల లచిరామ్ తండ్రి కెసియా	జర్పుల లచిరామ్ తండ్రి కెసియా	708.200	
31	583	ప్రైవేట్	మెట్ట	961.128	జర్పుల సీతారాములు తండ్రి హామియా	జర్పుల సీతారాములు తండ్రి హామియా	961.128	
32	583	ప్రైవేట్	మెట్ట	126.464	జర్పుల విజయ భర్త మంగియా	జర్పుల విజయ భర్త మంగియా	126.464	
33	564	ప్రైవేట్	మెట్ట	3540.999	పడిత్య ఉమాదేవి భర్త రవికుమార్	పడిత్య ఉమాదేవి భర్త రవికుమార్	3540.999	
34	596	ప్రైవేట్	మెట్ట	588.200	పడిత్య బిచ్చు తండ్రి భాష్య	పడిత్య బిచ్చు తండ్రి భాష్య	588.200	
35	100	ప్రైవేట్	మెట్ట	910.543	పడిత్య వెంకటేశ్వర్లు తండ్రి భాష్య	పడిత్య వెంకటేశ్వర్లు తండ్రి భాష్య	910.543	
36	71	ప్రైవేట్	మెట్ట	854.858	పడిత్య వెంకటేశ్వర్లు తండ్రి భాష్య	పడిత్య వెంకటేశ్వర్లు తండ్రి భాష్య	854.858	
37	72	ప్రైవేట్	మెట్ట	2023.428	పడిత్య శ్రీను తండ్రి పచియా	పడిత్య శ్రీను తండ్రి పచియా	2023.428	
38	72	ప్రైవేట్	మెట్ట	183.786	పడిత్య శ్రీను తండ్రి బిచ్చు	పడిత్య శ్రీను తండ్రి బిచ్చు	183.786	
39	72	ప్రైవేట్	మెట్ట	126.464	పడిత్య హామ్ తండ్రి సక్రియా	పడిత్య హామ్ తండ్రి సక్రియా	126.464	
40	72	ప్రైవేట్	మెట్ట	75.879	మాలెల్ల రామయ్య తండ్రి దాసయ్య	మాలెల్ల రామయ్య తండ్రి దాసయ్య	75.879	
41	100	ప్రైవేట్	మెట్ట	202.343	పడిత్య సూర్య తండ్రి సేవ్యా	పడిత్య సూర్య తండ్రి సేవ్యా	202.343	
42	100	ప్రైవేట్	మెట్ట	151.757	పడిత్య చిన్నబాలు తండ్రి సక్రు	పడిత్య చిన్నబాలు తండ్రి సక్రు	151.757	
43	89	ప్రైవేట్	మెట్ట	1315.228	మల్లెల వీరభద్రం తండ్రి క్రిష్ణయ్య	మల్లెల వీరభద్రం తండ్రి క్రిష్ణయ్య	1315.228	
44	88	ప్రైవేట్	మెట్ట	1243.451	మల్లెల క్రిష్ణయ్య తండ్రి వెంకయ్య	మల్లెల క్రిష్ణయ్య తండ్రి వెంకయ్య	1243.451	
45	89	ప్రైవేట్	మెట్ట	240.311	మల్లెల క్రిష్ణయ్య తండ్రి వెంకయ్య	మల్లెల క్రిష్ణయ్య తండ్రి వెంకయ్య	240.311	
46	92	ప్రైవేట్	మెట్ట	4198.613	మల్లెల మన్మధరావు తండ్రి అప్పయ్య	మల్లెల మన్మధరావు తండ్రి అప్పయ్య	4198.613	
47	92	ప్రైవేట్	మెట్ట	915.173	మల్లెల రమేష్ తండ్రి వీరభద్రం	మల్లెల రమేష్ తండ్రి వీరభద్రం	915.173	
48	506	ప్రభుత్వ	మెట్ట	467.587	ఎస్సారెస్పి కెనాల్	ఎస్సారెస్పి కెనాల్	467.587	
49	583	ప్రైవేట్	మెట్ట	252.929	డొంక	డొంక	252.929	
50	72	ప్రైవేట్	మెట్ట	1163.471	వాగు	వాగు	1163.471	
			మొత్తం	46558.299			46558.299	
			సమగ్ర మొత్తం	79721.955			79721.955	

F.No.NHAI/PIU-KMM/DPR/LA/3A/2017/3D6

రాజేష్ గుప్త, డిప్యూటీ సెక్రెటరీ

కిమ్‌తో వచ్చే నెలలో ట్రంప్ భేటీ

కీలక అంశాలు చర్చకు



వాషింగ్టన్ : ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్‌తో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో తిరిగి సమావేశం అవుతారు. ఈ విషయాన్ని వైట్ హౌస్ వర్గాలు శనివారం తెలిపాయి. కిమ్ ఇంతకు ముందు మాటిచ్చినట్లుగా అణ్వాయుధాలను నిర్మూలించుకోవల్సి ఉంది. శక్తివంతమైన క్షిపణి కార్యక్రమాలను విరమించుకోవల్సి ఉంది. ఈ దిశలో ఉత్తర కొరియా అధినేతకు ట్రంప్ తమ వాదన విన్పిస్తారని వెల్లడించారు. గత ఏడిది జూన్ 12 వ తేదీన ఇరువురు నేతలు సింగపూర్‌లో తొలిసారిగా శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. అణ్వాయుధ నిర్మూలన, ఆంక్షల ఎత్తివేత దిశలో ఇది చారిత్రక భేటీగా నిలిచింది. అయితే సింగపూర్ సమ్మిట్ తరువాత అనుకున్న స్థాయిలో ఉత్తర కొరియా తన మాటను నిలబెట్టుకోవడం లేదని అమెరికా అధ్యక్షులు అసంతృప్తితో ఉన్నారు. దీనికి అనుగుణంగానే ఆంక్షలలో పట్టు సడలింపులకు దిగకుండా ఉన్నారు. ఈ దశలో ఇరువురు నేతల మధ్య తదుపరి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. అయితే ఫిబ్రవరి చివరిలో తిరిగి జరిగే భేటీ ఎక్కడుంటుందనేది ఇంకా గుర్తించలేదని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి.

షట్‌డౌన్‌పై నేడు ట్రంప్ కీలక ప్రకటన

అమెరికాలో నెలకొన్న షట్‌డౌన్, సంబంధిత సరిహద్దు అంశాలపై దేశాధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన వెలువరించనున్నారు. ఈ రెండు సంక్లిష్ట అంశాలపై తాను అమెరికన్లకు వివరణ ఇచ్చుకుంటానని ట్రంప్ శనివారం వెల్లడించారు. భారతీయ కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ట్రంప్ ప్రకటన వెలువడనుంది. మెక్సికో సరిహద్దుల మూసివేతకు ఉద్దేశించిన భారీ స్థాయి గోడ నిర్మాణానికి ట్రంప్ అమెరికా కాంగ్రెస్ నుంచి నిధులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇందుకు ప్రతిపక్షాలు సమ్మతించకపోవడంతో అప్పటి నుంచి దేశంలో పాక్షిక ఆర్థిక ప్రతిష్టంభన నెలకొంది. పలు కీలక విభాగాలకు వేతనాలు నిలిచిపొయ్యాయి. ఈ దశలో ఈ సుదీర్ఘ షట్‌డౌన్‌పై తాను కీలక ప్రకటన వెలువరిస్తానని ట్రంప్ చెప్పడం కీలకంగా మారింది. తన కీలక ప్రకటనను వైట్‌హౌస్ నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కూడా ట్రంప్ వివరించారు. దాదాపుగా నాలుగు వారాలుగా దేశంలోని వివిధ కీలక విభాగాల అధినేతలు, ప్రతిపక్ష డెమొక్రట్లతో పలువురు సెనెటర్లతో అనేక దఫాలుగా షట్‌డౌన్ ముగింపునకు సంప్రదింపులు సాగిస్తున్నారు. అయితే సవ్యమైన పరిష్కారం మాట అటుంచితే, అధికార ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయి సంఘర్షణనే వ్యక్తం అవుతూ వస్తోంది. కాంక్రీట్ వాల్ నిర్మాణమే దేశానికి రక్షణ అని ట్రంప్ చెపుతున్నారు. అక్రమ వలసదార్లను, డ్రగ్స్ స్మగ్లర్లను అరికట్టేందుకు ఇదే మార్గం అని తేల్చిచెప్పారు. అయితే ఇంతటి భారీ స్థాయి నిధుల మంజూరి అవసరం లేదని, కేవలం సరిహద్దుల మూసివేతతో సరిపోతుందని , కంచెతో పొయ్యేదానికి కాంక్రీట్ వాల్ ఎందుకు అని ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. ఈ దశలో ట్రంప్ ఈ కీలక పరిణామంపై ఎటువంటి స్పందనకు దిగుతారు? ఆయన ప్రకటన సమస్యను జటిలం చేస్తుందా? లేక పరిష్కరిస్తుందా? అనేది కీలకంగా మారింది.

షర్మిల కేసులో 10 వెబ్‌సైట్లకు నోటీసులు

ఆరుగురి అరెస్ట్

మన తెలంగాణ/హైదరాబాద్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షర్మిల కేసులో మరో 10 వెబ్‌సైట్లకు సైబర్ క్రైం పోలీసులు నోటీసులు జారీ చేయడంతో పాటు ఆరుగురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఫేక్ పోస్టులతో సంబంధం ఉన్న ఆరుగురికి అరెస్ట్ నోటీసులు జారీ చేశారు. 10 రోజుల్లోగా సమాచారం ఇవ్వాలని యూట్యూబ్ చానెళ్లకు గడువు విధించారు. ఛానెల్ యజమానులను పోలీసులు విచారిస్తున్నారు. వీడియోలింక్‌లకు కామెంట్లు పెట్టిన వారి వివరాలను సైతం సేకరిస్తున్నారు. వీడియో, ఆడియో రూపొందించిన వారిని పోలీసుల ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 23 మంది పేర్లు షర్మిల తన ఫిర్యాదులో పేర్కొన్నారని, ఇప్పటికే 23 యూ ట్యూబ్ లింక్‌లపై దర్యాపు చేపట్టామని పోలీసు అధికారులు వివరిస్తున్నారు.

దృష్టి సమస్యలపై ముగిసిన వర్క్‌షాప్

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, ఎంఐటి ఇండియా సంయుక్తంగా 'హ్యూమనిస్టిక్ కో డిజైన్ ఫర్ ది విజువల్లీ ఇంపెయిర్డ్' అనే అంశంపై మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని నిర్వహించిన వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఐటి అధ్యాపకులు, పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ కైలేకీనె, ఎల్ వి ప్రసాద్ సెంటర్ ఫర్ రిహాబిలిటేషన్ ఆఫ్ ది బ్లైండ్, విజవల్ ఇంపెయిర్డ్ విభాగాధిపతి డాక్టర్ బ్యూలా క్రిస్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దృష్టి సమస్యలున్న వారితో నేరుగా కలిసి పనిచేస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి వర్క్‌షాప్ ఉపకరించిందన్నారు. దృష్టి వైకల్యాలు, వైద్య చికిత్స తదితర సమస్యలను గుర్తించాడానికి వర్క్‌షాప్‌లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వర్క్‌షాప్‌లో నేత్ర సంరక్షణ, కంటికి శస్త్రచికిత్సలు, నేత్ర నిధి, చిన్నారుల కంటి దృష్టి పట్ల జాగ్రత్తలు లాంటి అనేక వినూత్న వైద్యానికి ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి నిలయంగా మారిందన్నారు. ఎల్ విప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 1987లో హైదరాబాద్‌లో స్థాపించారన్నారు. వైద్యసేవలతో పాటు పరిశోధన, దృష్టి పునరావాసం, గ్రామీణ, సామాజిక నేత్ర ఆరోగ్యం, నేత్రనిధి తదితర సేవలందిస్తోందన్నారు.

స్పీకర్ బాధ్యతలు

శుభ పరిణామం : రెడ్డి జనసంఘం



మనతెలంగాణ/హైదరాబాద్/గోషామహల్: గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కష్టాలు తెలిసిన రైతు బాంధవు డు, మాజీ వ్యవసాయ శాఖా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర శాస నసభ స్పీకర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామమని రెడ్డి జనసంఘం(అబిడ్స్) రాష్ట్ర ముఖ్య సలహాదా రు, జెఎన్‌టియు విశ్రాంత ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ కంచర్ల దశ రథ్‌రెడ్డి నేతృత్వంలో రెడ్డి జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు వేంరెడ్డి నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి పాండు రంగారె డ్డి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వామన్ రెడ్డి తదితరులు రాష్ట్ర శా సనసభ స్పీకర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఆయన నివాసం లో కలిసి పూలమాలలు, పుష్పగుచ్చాలు. శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రొఫెసర్ కంచర్ల దశరథ్ రెడ్డి, రెడ్డి జనసంఘ ం ప్రతినిధులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ రైతుల సమస్యలపై సంపూర్ణ అవగాహన గల రైతు బాంధవుడు పోచారం శ్రీనివాసఃరెడ్డిని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా నియమించినందుకు సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని పైర్లతో సస్యశ్యామలం చేసేందుకు విశేషమైన కృ షి చేసిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి అదే మాదిరిగా తెలంగాణ శాసనసభ స్పీకర్‌గానూ రాణించి దేశంలోని అత్యుత్తమ స్పీకర్‌లలో ఒకరిగా ఖ్యాతి గడించాలని వారు ఆ కాంక్షించారు.

మెట్రో నగరాల్లో నురగముప్పు

- రెండు సంవత్సరాలుగా అధ్యయనం చేస్తున్న నీరి
- నగరంలోని చెరువుల పరిస్థితిపై ఆందోళన
- శాశ్వత పరిష్కారం చూపాలని పర్యావరణ వేత్తల హెచ్చరిక



మనతెలంగాణ/హైదరాబాద్ : పారిశ్రామిక వ్యర్థాలతో పలు చెరువులు విషాన్ని చిమ్ముతున్నాయి. పరిశ్రమల నుంచి వచ్చిన నురగలతో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. పెద్ద ఎత్తున వచ్చి చేరుతున్న విష రసాయనాలు, పారిశ్రామిక, గృహ వ్యర్థాల వలన చెరువులు నురగలతో పొంగిపొర్లుతున్నాయి. ఒక్క హైదరాబాద్ మాత్రమే కాకుండా అన్ని మెట్రోపాలిటన్ నగరాల్లోనూ నురగముప్పు ఏదో ఒకస్థాయిలో ఉందని వారు పేర్కొంటున్నారు. చాలా రాష్ట్రాల్లో పలు సంస్థలు అధ్యయనం చేస్తున్నాయని, అక్కడి పద్ధతులను ఎప్పటికప్పుడు విశ్లేషించాల్సిన అవసరం ఉందని పర్యావరణ వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు చెరువుల్లో నురగపై కొన్ని తాత్కాలిక నివారణ పద్ధతులను అమలు చేస్తున్నప్పటికీ అలాంటి తాత్కాలిక చర్యలు ఎంతోకాలం కొనసాగించలేమని, దీనికి శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు చేపట్టాలని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు. సిఎస్ఐఆర్ అనుబంధ నేషనల్ ఎన్వీరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (నీరి) రెండు సంవత్సరాలుగా నగరంలోని పలు చెరువులపై అధ్యయనం చేపట్టింది. ఈ క్రమంలో నురగ నివారణ కార్యాచరణలో భాగంగా దీనిపై పలువురు నిపుణులతో గతంలో మేథోమధన సదస్సు కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బెంగళూరు, కోల్‌కత్తా, చెన్నై, ముంబై, ఢిల్లీ తదితర నగరాలకు చెందిన పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు నగరంలో ఉన్న చెరువులతోపాటు రాష్ట్రంలోని మరికొన్ని చెరువుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నురగలను అరికట్టడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఒక్క హైదరాబాద్ మాత్రమే కాకుండా..

నురుగను నివారించేందుకు చేపట్టవలసిన చర్యలపై పలు రకాలుగా అధ్యయనం చేయాలని నీరి ఇనిస్టిట్యూట్ నిర్ణయించింది. ఇప్పటివరకు యాంటీ ఫోమింగ్ ఏజెంట్‌లను వినియోగిస్తూ నురగను నియంత్రిస్తుండగా, కొన్నిచోట్ల నానో పార్టికల్స్ చెరువులపై చల్లుతున్నారు. ఇలాంటివి తాత్కాలికమేని ఎప్పటికై నా నురగలతో ఇబ్బందులు తప్పవని నిపుణులు పే ర్కొన్నారు. వరద నియంత్రణ, చెరువుల పరిరక్షణ మాత్రమే సరైన పరిష్కారమని వారు సూచించారు. న గరంలోని చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నప్పటికీ చాలా చెరువులు కలుషితమయ్యాయని 'నీ రి' చేసిన అధ్యయనంలో వెల్లడైంది. వరదనీటిని ఎక్కడికక్కడ భూమిలోకి ఇంకిపోయే విధంగా చర్య లు తీసుకుంటే తప్ప చెరువులను కాపాడలేమని ఈ అధ్యయనంలో పాల్గొన్నవారు తేల్చారు. వీరితో మిగతా రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కూడా ఏకీభవించారు.


చెరువుల్లో మురుగునీటి వ్యర్థాలు

వ్యర్థాలను చెరువుల్లోకి వదలకుండా అరికట్టడమే తక్షణ నివారణ మార్గమని, వరద నీటిని ఎక్కడికక్కడే భూమిలోకి ఇంకిపోయే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు నిపుణులు సూచించారు. గ్రేటర్ పరిధిలో సుమారు 185 చెరువులు ఉండగా, అందులో చాలా చెరువులు వ్యర్థాలతో నిండిపోయాయి. ఫార్మా సంస్థల నుంచి వచ్చే ప్రమాదకరమైన విష రసాయనాలతో చెరువులు పూర్తిగా కలుషితమయ్యాయని, అలాగే పరిశ్రమలు, ఇళ్ల నుంచి మురుగునీరు కూడా చెరువులకు ముప్పుగా పరిణమించందని వారు పేర్కొన్నారు. ఈ వ్యర్థాల మూలంగా వెల్లువెత్తుతున్న నురగ కొన్ని చెరువుల్లో ప్రమాదకర స్థాయికి చేరుకుందని 'నీరి' అధ్యయనంలో తేలింది. నగరంలోని ఇబ్రహీం చెరువు, ఆర్‌కె పురం చెరువు, హస్మత్‌పేట, నల్లచెరువు, కూకట్‌పల్లి చెరువుల నుంచి వ్యర్థాలకు సంబంధించిన నురగలు ఎక్కువగా వస్తున్నట్టు ఈ అధ్యయనం తేల్చింది. అత్యంత ప్రమాదకరమైన నురగ వల్ల బెలందూర్ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. విషపూరితమైన రసాయనాలతో కూడిన నురగ పొగలు కక్కుతూ ఇళ్లలోకి ప్రవహించిందని, దీనివలన చర్మవ్యాధులతోపాటు తలనొప్పి, దద్దుర్లు వంటి సమస్యలు తలెత్తాయని 'నీరి' పేర్కొంది. రోడ్లపైన నురగ కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం తలెత్తినట్టు తెలిపింది. వర్షం వచ్చినప్పుడు పోటెత్తే వరదనీటితోపాటు మురుగునీటి వ్యర్థాలు చెరువుల్లో పెద్ద ఎత్తున వచ్చి చేరుతున్నట్టు కూడా 'నీరి' తన అధ్యయనంలో గుర్తించింది. అలాంటి ముప్పే నగరంలోని చెరువుల వల్ల తలెత్తవచ్చని 'నీరి' హెచ్చరించింది.

సంకీర్ణం పేలుతుంది.. తప్పదు

కర్నాటక బిజెపి నేత యడ్యూరప్ప

బెంగళూరు : కర్నాటకలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఏ క్షణంలో అయినా అగ్నిపర్వతం పేలుతుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బిఎస్ యడ్యూరప్ప చెప్పారు. జెడిఎస్–కాంగ్రెస్ సంకీర్ణానికి నూకలు చెల్లినట్లేనని యడ్యూరప్ప తేల్చిచెప్పారు. సిఎల్‌పి సమావేశానికి కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. వారిపై కాంగ్రెస్ నాయకత్వానికి అదుపు లేదు. ఈ కోణంలో అధికార సంకీర్ణంలో అనేక స్థాయిలలో లుకలుకలు ఉన్నట్లు వెల్లడవుతోందని చెప్పారు. ఇటువంటి పలు పరిణామాలే సంకీర్ణంలో పేలుడుకు సంకేతాలుగా నిలుస్తాయని చెప్పారు. వచ్చే కొద్ది రోజులలోనే కర్నాటక పరిణామాలు కీలక మలుపు తిరుగుతాయని విశ్లేషించారు. తమ ఎమ్మెల్యేల బలం చెక్కుచెదరకుండా ఉందని తెలియచేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ శుక్రవారం సిఎల్‌పి సమావేశం ఏర్పాటు చేసింది. అయితే దీనికి నలుగురు ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. దీనితో ఎమ్మెల్యేలందరినీ రిసార్ట్‌కు తరలించారు. అసంతృప్తితో రగిలిపోతున్నందునే ఎమ్మెల్యేలు అలక వహించారు. సిఎల్‌పికి వెళ్లలేదు. దీనితోనే పార్టీలో నెలకొన్న అసంతృప్తిని తెలియచేస్తుందని యడ్యూరప్ప చెప్పారు. సిఎల్‌పి నేత సిద్ధరామయ్యలో ఇప్పుడు పట్టలేని అసహనం ఉందని, ఏమీ చేయలేని నిస్సహాయత కన్పిస్తోందని, ఈ విషయం ఆయన దురుసు మాటలతోనే తెలిసివస్తోందన్నారు. సిద్ధరామయ్య ధోరణి, ఎమ్మెల్యేలకు పంపించిన నోటీసుల్లోని అంశాలను బట్టి చూస్తే ఆయనను వెంటాడుతున్న భయం వెల్లడయిందని విశ్లేషించారు. ఎమ్మెల్యేలతో సత్సంబంధాలు ఉంటే , సామరస్య వాతావరణం నెలకొంటే ఈ విధంగా ఎందుకు జరుగుతుంది? క్రమశిక్షణా చర్యలకు దిగుతామని, ఫిరాయింపుల నిరోధక చట్టం మేరకు వ్యవహరిస్తామనే కటుతర పదజాలాలు ఎందుకు వాడుతారు? అని సిద్ధరామయ్యను యడ్యూ నిలదీశారు. కర్నాటకలో సిఎల్‌పి భేటీకి నలుగురు ఎమ్మెల్యేలు రమేష్ జర్కిహోలి, బి నాగేంద్ర, ఉమేష్ జాదవ్, మహేష్ కుమటహల్లి హాజరు కాలేదు. వీరికి సిఎల్‌పి నుంచి నోటీసులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో ఆపరేషన్ కమలం సాగుతోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ చెప్పడం అర్థం పర్థం లేని మాట అని విమర్శించారు.



కాంగ్రెస్ పార్టీనే దేశంలో ఆయారాం, గయారాం సంస్కృతికి తెరదీసిందని , అధికారం కోసం మూకుమ్మడిగా పార్టీల ఫిరాయింపుల ఘనత కాంగ్రెస్ దక్కించుకుందని చెప్పారు. 1967లో ఇందిరా గాంధీ హయాంలో మొదలైన వ్యవహారం ఇప్పటికీ ఆ పార్టీ సాగిస్తోందని విమర్శించారు. సిద్ధూ కానీ వేణు కానీ రాజకీయ గత చరిత్రను తిరగేసి మాట్లాడటం మంచిదని, హర్యానాలో గతంలో 36 మంది జనతా పార్టీ ఎమ్మెల్యేల సాయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకుందని, దీనిని ఏ సంస్కృతి అనాలని ప్రశ్నించారు. ఇంతకూ సిద్ధరామయ్య కూడా ఈ ఫిరాయింపుల పద్ధతిని పాటించే కాంగ్రెస్‌లో వచ్చి వాలాడని, ఇది ఆయన మర్చిపోయినా చరిత్రలో నిలిచి ఉంటుందన్నారు. బిజెపికి అధికారంపై ఆశ లేదని, ఇందుకోసం పాకులాటకు పోవడం లేదని, బిజెపికి 104 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని , రాష్ట్రంలో తమ పార్టీ అలత్యంత జాగరూకతతో నిర్మాణాత్మక బలీయ ప్రతిపక్షంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌కు 80 సీట్లు, జెడిఎస్‌కు 37 సీట్లు వచ్చాయని , వీరు అనైతిక పొత్తుతో అధికారం చలాయిస్తున్నారని విమర్శించారు.

తమ పార్టీ ఎమ్మెల్యేలంతా ఇప్పుడు గుర్గావ్‌లో ఒక రిసార్ట్‌లో బస చేసి ఉన్నారని, లోక్‌సభ ఎన్నికలలో బిజెపి పట్టు సాధించేందుకు వ్యూహరచన సాగుతోందని వివరించారు. బిజెపి ఎమ్మెల్యేలు చెక్కుచెదరకుండా ఉండటం, భవిష్యత్తు గురించి సమాలోచనలకు దిగడం కాంగ్రెస్‌కు కలవరం కల్గిస్తున్నట్లుగా ఉందని, కాంగ్రెస్ నేతలు తమ పార్టీ ఎమ్మెల్యేల సంఘటితం కోసం చూసుకుంటే మంచిదని హితవు పలికారు.

రియల్‌ఎస్టేట్ సంస్థపై రెరాకు ఫిర్యాదు

- తుర్కపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా 53 ఎకరాల్లో వెంచర్
- హెచ్‌ఎండిఏ ఫిర్యాదుతో చర్యలకు సిద్ధమైన రెరా అధికారులు

మన తెలంగాణ/హైదరాబాద్ : 'రెరా' చట్టం కింద రియల్‌ఎస్టేట్ సంస్థలపై ఫిర్యాదుల పర్వం ప్రారంభమైంది. తుర్కపల్లిలోని 53 ఎకరాల్లో నిబంధనలు ఉల్లఘించిన బిల్డర్ సంస్థపై 'రెరా'లో ఫిర్యాదు దాఖలైంది. ఈ సంస్థ 'రెరా' నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించడంతో దానిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. కొందరు రియల్టర్లు 'రెరా'కు దరఖాస్తు చేసుకుని ఫైల్ నంబర్ ఆధారంగా తమ అనుమతి లేకుండానే బ్రోచర్‌లలో లోగోను వినియోగిస్తున్నారని, అలాంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్‌ఎండిఏ హెచ్చరించిన రెండు రోజుల వ్యవధిలోనే ఈ ఫిర్యాదు దాఖలు కావడం గమనార్హం. ప్రజలను మోసం చేసే సంస్థలపై చర్యలు తీసుకునేలా మూడునెలల క్రితం 'రెరా' చట్టం అమల్లోకి వచ్చింది. కొనుగోలుదారుడితో పాటు అమ్మకందారులకూ మేలు కలిగేలా కేంద్ర ప్రభుత్వం రెరా చట్టాన్ని రూపొందించింది. 2017 జనవరి 1వ తేదీ తరువాత 500 చదరపు అడుగులు పైబడిన స్థలంలో, 8 ప్లాట్లకు మించి నిర్మించే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రెరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్న నిబంధన ఉంది. అలా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ప్రాజెక్టు విక్రయాలు చేపట్టడం, ప్రచారం చేయడం, ప్రకటనలు ఇవ్వకూడదని రెరా అథారిటీ పేర్కొంటుంది. అలా చేస్తే ఆ ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతం జరిమానాను విధించడం, కేసులు నమోదు చేసేలా రెరా చట్టాన్ని రూపొందించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని హెచ్‌ఎండిఏ తమ పరిధిలో అనుమతులు తీసుకోకుండా వెలసిన లేఔట్లు, భవన నిర్మాణాలను నియంత్రించడంలో భాగంగా తాము గుర్తించిన వివరాలను కూడా రెరాకు హెచ్‌ఎండిఏ అందించాలన్న నిబంధన ఉంది. దీంతోపాటు విస్తృతంగా తమకు హెచ్‌ఎండిఏ అనుమతి ఉందంటూ ప్రచారం చేసుకుంటూ ప్లాట్లను విక్రయిస్తున్నారు.

అండమాన్ సముద్ర ప్రాంతాల్లో అల్పపీడన ద్రోణి

- పెరగనున్న చలిగాలులు
- ఉదయం, రాత్రి సమయాల్లో పొగమంచుతో జాగ్రత్తగా ఉండాలి
- వాతావరణ శాఖ అధికారుల హెచ్చరిక



మనతెలంగాణ/హైదరాబాద్ : ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకొని ఉన్న దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతాల్లో అల్పపీడన ద్రోణి ఏర్పడిందని వాతావరణ శాఖ అధికారులు తెలియచేశారు. దీనివలన రానున్న రెండురోజులు చలి గాలులు పెరిగే అవకాశముందని, దీంతోపాటు రానున్న రెండురోజులు ఉదయం, రాత్రి సమయంలో పొగమంచు ఎక్కువగా ఏర్పడుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉత్తర దిశ, ఈశాన్య దిశ నుంచి గాలులు వీస్తున్నాయని అధికారులు తెలిపారు. రాగల మూడు రోజుల్లో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కోస్తా ఆంధ్రాలో కూడా ఉదయం, రాత్రి సమయాల్లో పొగమంచు కురిసే అవకాశం ఉన్నట్టు అధికారులు తెలిపారు. రాయలసీమలో ఉదయం సమయంలో పొగమంచు ఏర్పడడంతో పాటు పొడి వాతావరణం నెలకొంటుందని, కొన్ని ప్రాంతాల్లో ఉదయం, రాత్రి సమయాల్లో పొగమంచు భారీగా ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

అవసరాలు తీర్చుకుందాం ఇలా..

- ఎగుమతులకు చెక్ పెట్టేలా కూరగాయలు, పండ్లతోటల సాగు
- ఉత్పత్తి పెంపుపై ప్రభుత్వానికి ఉద్యానశాఖ నివేదిక
- 6.34 లక్షల మెట్రిక్ టన్నుల కూరగాయల లోటు
- 2.13 లక్షల ఎకరాలకు పెంచేందుకు ప్రణాళికలు



మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్ర అవసరాలకు సరిపడా కూరగాయలు, పండ్ల ఉత్పత్తి జరగడం లేదు. దీంతో ఎక్కడ ఏ కూరగాయలకు, పండ్ల తోటల పెంపకానికి అవకాశం ఉందో ఆ ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం పెంచడం ద్వారా గ్యాప్‌ను పూడ్చవచ్చని ఉద్యాన శాఖ గుర్తించింది. ఈ మేరకు ఒక నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపింది. దీని ప్రకారం అందువల్ల ప్రస్తుతం ఉన్న కూరగాయల సాగు అదనంగా 2.13 లక్షల ఎకరాలకు పెరగాలని సూచించింది. మన తెలంగాణలో ఏడాదికి 22.28 లక్షల మెట్రిక్ టన్నుల కూరగాయలు అవసరం ఉంది. అయితే కేవలం 15.94 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సాగు విస్తీర్ణం ఆధారంగా ఉత్పత్తి అవుతున్నాయి. ఈ లెక్కన 6.34 లక్షల మెట్రిక్ టన్నుల కొరత వేధిస్తుంది. వీటిని ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. రాష్ట్రంలో ప్రధానంగా 20 రకాల కూరగాయలు వినియోగంలో ఉన్నాయి. ఇందులో పచ్చిమిర్చి, కాకరకాయ, బీరకాయ, సోరకాయ, దోసకాయ, బీన్స్, క్యాప్సికం, బంగాళాదుంప, చేమగడ్డ, క్యారట్, కందగడ్డ, ఆకు కూరకూరలు, ఉల్లిగడ్డలు సహా 14 రకాల కూరగాయలకు అవసరాలకు సరిపడా ఉత్పత్తి కావడం లేదు. అసలు సాగు కూడా చాలా తక్కువ మొత్తంలో ఉంది. అదే టమాట, వంకాయ, బెండ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ముల్లంగి వంటి ఆరు రకాలు మాత్రం అవసరానికి మించి ఉత్పత్తి అవుతున్నాయి. వీటి వినియోగం 7.99 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ఉత్పత్తి ఏకంగా 8.66 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. అదనంగా 66,760 మెట్రిక్ టన్నులు అదనంగా ఉత్పత్తి అవుతున్నాయి. అయితే మిగిలిన 14 రకాల కూరగాయలు 14.29 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా, ఉత్పత్తి 7.28 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. సగం అంటే 7.01 లక్షల మెట్రిక్ టన్నుల కొరత వేధిస్తుంది.

పండ్ల తోటలు 38 వేల ఎకరాలకు పెంపు

రాష్ట్రంలో వినియోగానికి తగినట్లుగా పండ్ల ఉత్పత్తి కూడా లేదు. ఇందుకోసం అదనంగా 38 వేల ఎకరాల్లో పండ్లతోటలు సాగు చేయాలని ఉద్యాన శాఖ ప్రతిపాదించింది. రాష్ట్రంలో జామ, ద్రాక్ష, యాపిల్, కర్బూజ, నేరేడు, అరటి, ఫైన్ ఆపిల్, దానిమ్మ అవసరాని కంటే 4.46 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఉన్నట్లు గుర్తించారు. దానిమ్మ 49 వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా, కేవలం 11 వేల మెట్రిక్ టన్నులు, జామ 23 వేల మెట్రిక్ టన్నులకు, 13 వేల మెట్రిక్ టన్నులే పండుతోంది. ద్రాక్ష 27 వేల మెట్రిక్ టన్నులు, 3 వేల మెట్రిక్ టన్నులే పండుతున్నాయి. ఇక అరటి పండ్లు 3.39 లక్షల మెట్రిక్ టన్నులుగాను 73 వేల మెట్రిక్ టన్నులే ఉత్పత్తి అవుతున్నాయి. దీంతో వినియోగానికి సరిపోను పండ్ల ఉత్పత్తికి వివిధ పండ్ల తోటలను 38 వేల ఎకరాల్లో సాగు పెంచాల్సి ఉందని ఉద్యాన శాఖ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇక పుచ్చకాయ, సపోటా, కమలా, బత్తాయి, మామిడి, బొప్పాయి పండ్ల ఉత్పత్తి అవసరానికి మించి అధికంగా ఉంది. 9.43 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా ఉత్పత్తి అవుతున్నాయి. రాష్ట్ర ప్రజలు మామిడి 60 వేల మెట్రిక్ టన్నులు తింటుండగా, 4.82 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతోంది బొప్పాయి 3 వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా, రాష్ట్రంలో 51 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతుంది. అదనంగా ఉత్పత్తి అవుతున్న పండ్లను ఎగుమతి చేసే యోచనలో ఉన్నారు.

జ్వెరెవ్
సెరెనా ముందంజ
ఆస్ట్రేలియా ఓపెన్





ప్రిక్వార్టర్స్‌లో హాలెప్, జకోవిచ్

జ్వెరెవ్ ముందుకు

మరోవైపు పురుషుల సింగిల్స్‌లో నాలుగో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. శనివారం జరిగిన మూడో రౌండ్‌లో జ్వెరెవ్ 6–3, 6–3, 6–1 తేడాతో ఆస్ట్రేలియా ఆటగాడు అలెక్స్ బోల్ట్‌ను చిత్తు చేశాడు. ఇంతకుముందు జరిగిన రెండు మ్యాచుల్లోనూ అతి కష్టం మీద విజయం సాధించిన జ్వెరెవ్ ఈసారి మాత్రం అలవోకగా గెలుపొందాడు. ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన జ్వెరెవ్ సునాయాసంగా మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇక, టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ కూడా మూడో రౌండ్‌లో విజయం సాధించాడు. కెనడా ఆటగాడు డెనిస్‌తో జరిగిన మ్యాచ్‌లో జకోవిచ్ 6–3, 6–4, 4–6, 6–0తో జయభేరి మోగించాడు. తొలి రెండు సెట్లను అలవోకగా గెలుచుకున్న జకోవిచ్‌కు మూడో సెట్‌లో చుక్కెదురైంది. అయితే నాలుగో సెట్‌లో ప్ర త్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుం డా ఆడిన జకోవిచ్ మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇతర పోటీల్లో బొర్నా కొరిక్, నిషికోరిలు విజయం సాధించి నాలుగో రౌండ్‌కు చేరుకున్నారు.



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్‌లు సిమోనా హలెప్ (రుమేనియా), నొవాక్ జకోవిచ్ (సెర్బియా)లు ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. మరోవైపు నాలుగో సీడ్ అలెగ్జాండర్ జ్వరెవ్, 8వ సీడ్ నిషికోరి (జపాన్), 11వ సీడ్ బొర్నా కొరిక్ (క్రోయేషియా)లు కూడా మూడో రౌండ్‌లో విజయం సాధించారు. మహిళల సింగిల్స్‌లో మాజీ చాంపియన్ సెరెనా విలియమ్స్, ఏడో సీడ్ కరోలియా ప్లిస్కోవా, అమెరికా స్టార్ మాడిసన్ కీస్, 18వ సీడ్ గాబ్రియన్ ముగురుజా (స్పెయిన్)లు నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. అమెరికా వెటరన్ క్రీడాకారిణి వీనస్ విలియమ్స్, చైనా స్టార్ వాంగ్ జి యాంగ్‌లు మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.



హలెప్ అలవోకగా

అగ్రశ్రేణి క్రీడాకారిణి హలెప్ మూడో రౌండ్‌లో పెద్దగా శ్రమించకనే విజయాన్ని అందుకుంది. ఇంతకుముందు జరిగిన మ్యాచుల్లో విజయం కోసం తీవ్రంగా పోరాడిన హలెప్ ఈసారి మాత్రం అలవోకగా విజయం సాధించింది. అమెరికా వెటరన్ క్రీడాకారిణి వీనస్ విలియమ్స్‌తో జరిగిన పోరులో హలెప్ 6–2, 6–3తో జయభేరి మోగించింది. ప్రారంభం నుంచే చెలరేగి ఆడిన హలెప్ ఏదశలోనూ ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇవ్వలేదు. మరోవైపు మాజీ విజేత, సెరెనా విలియమ్స్ కూడా మూడో రౌండ్‌లో సునాయాసంగా గెలుపొందింది. ఉక్రెయిన్ క్రీడాకారిణి దయానాతో జరిగిన పోరులో సెరెనా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తన మార్క్ షాట్లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. చివరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకున్న సెరెనా 6–2, 6–1తో మ్యాచ్‌ను సొంతం చేసుకుని ప్రిక్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. మరో పోటీలో ముగురుజా విజయం సాధించింది. స్విట్జర్లాండ్ స్టార్ టైమియాతో జరిగిన పోరులో ముగురుజా 7–6, 6–2తో జయకేతనం ఎగుర వేసింది. తొలి సెట్‌లో ముగురుజాకు ప్రత్యర్థి నుంచి తీవ్ర పోటీ ఎదురైంది. టైబ్రేకర్ వరకు వెళ్లిన పోరులో ముగురుజా విజయం సాధించింది. ఇక, రెండో సెట్‌లో మాత్రం ముగురుజాకు ఎదురే లేకుండా పోయింది. చివరి వరకు చెలరేగి ఆడిన గాబ్రియన్ అలవోకగా సెట్‌ను గెలిచి నాలుగో రౌండ్‌కు చేరుకుంది. కాగా, అమెరికా ఆశాకిరణం మాడిసన్ కీస్ కూడా మూడో రౌండ్‌లో విజయం సాధించింది.

బెల్జియం క్రీడాకారిణి ఎలిసె మార్టెన్స్‌తో జరిగిన పోరులో కీస్ 6–3, 6–2తో జయకేతనం ఎగుర వేసింది. ప్రారంభం నుంచే చెలరేగి ఆడిన కీస్ ఏదశలోనూ మార్టెన్స్‌ను కోలుకోనివ్వలేదు. కాగా, ఏడో సీడ్ ప్లిస్కోవా మాత్రం మూడో రౌండ్‌లో కష్టపడి విజయం సాధించింది.

ఇటలీ క్రీడాకారిణి కామిల గియోర్గితో జరిగిన పోరులో ప్లిస్కోవా 6–4, 3–6, 6–2తో జయభేరి మోగించింది. మరో పోటీలో 13వ సీడ్ సెవస్తొవా అనస్తాజియా (లాత్వియా) జయకేతనం ఎగుర వేసింది. ఏకపక్షంగా సాగిన పోరులో సెవస్తొవా 6–3, 6–3తో చైనా స్టార్ వాంగ్ జియాంగ్‌ను ఓడించింది.



మెల్‌బోర్న్‌లో టెన్నిస్ దిగ్గజం ఫెదరర్‌తో కోహ్లి దంపతులు

కోహ్లి సేనపై అనుష్క పొగడ్తలు

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గడ్డపై చారిత్రక విజయం సాధించిన టీమిండియాపై దేశ వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా కోహ్లి సేనను పొగడ్తలతో ముంచెత్తారు. ఇక, బాలీవుడ్ స్టార్, టీమిండియా కెప్టెన్ కోహ్లి సతీమణి అనుష్క శర్మ కూడా భారత క్రికెట్ జట్టుపై ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు కోహ్లిని ఉద్దేశించి అనుష్క చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది మై లవ్ అంటూ అనుష్క భర్తను ప్రత్యేకంగా అభినందిస్తూ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మరుపురాని, అద్భుతమైన పర్యటన ఇది..భారత జట్టు చారిత్రక విజయాన్ని ప్రత్యక్షంగా చూసినందుకు ఎంతో ఆనందంగా ఉంది. జట్టులోని ప్రతి ఒక్కరికి అభినందనలు అంటూ అనుష్క కామెంట్ చేసింది. కాగా, టీమిండియా విజయంపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత, మాజీ క్రికెటర్లతో పాటు వేలాది మంది అభిమానులు కూడా అభినందన సందేశాలు పోస్ట్ చేస్తున్నారు. అంతేగాక విదేశీ క్రికెటర్లు సయితం టీమిండియా చారిత్రక విజయంపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

సెమీస్‌లోనే సైనా ఔట్



మలేసియా మాస్టర్స్ టోర్నీ

కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో భారత స్టార్ సైనా నెహ్వాల్ పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో సైనా ఓటమి పాలైంది. చిరకాల ప్రత్యర్థి కరోలినా మారిన్ (స్పెయిన్)తో జరిగినసెమీస్‌లో సైనాకు చుక్కెదురైంది. ఏకపక్షంగా సాగిన పోరులో మారిన్ 21–16, 21–13 తేడాతో సైనాను చిత్తు చేసింది. సెమీస్ చేరే క్రమంలో నజోమి ఒకుహరను ఓడించిన సైనా ఈసారి మాత్రం మారిన్ ధాటికి ఎదురు నిలువలేక పోయింది. ప్రారంభం నుంచే దూకుడును ప్రదర్శించిన మారిన్ అలవోకగా మ్యాచ్‌ను సొంతం చేసుకుని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆట ప్రారంభంలో సైనా కాస్త బాగానే ఆడింది. కానీ, మారిన్ తర్వాత పుంజుకుంది. సైనాకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ లక్ష్యం దిశగా అడుగులు వేసింది. ఇదే క్రమంలో ఎలాంటి ప్రతిఘటన లేకుండానే తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో అయితే మరింత చెలరేగి పోయింది. తీవ్ర ఒత్తిడికి గురైన సైనా వరుస తప్పిదాలకు పాల్పడింది. దీన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో సఫలమైన మారిన్ అలవోకగా రెండో గేమ్‌ను దక్కించుకుంది. మరోవైపు ఈ ఏడాది జరిగిన తొలి టోర్నీలో టైటిల్ సొంతం చేసుకోవాలని భావించిన భారత స్టార్ సైనాకు చేదు అనుభవమే మిగిలింది. సైనా ఓటమితో మలేసియా టోర్నీలో భారత పోరాటానికి తెరపడింది. ఇంతకుముందే పురుషుల సింగిల్స్, మహిళల డబుల్స్‌లో భారత్‌కు ఓటమి ఎదురైన విషయం తెలిసిందే.

వారిపై నిషేధం ఎత్తేయండి

పాలకుల కమిటీకి బిసిసిఐ లేఖ

న్యూఢిల్లీ: రానున్న న్యూజిలాండ్ పర్యటనను దృష్టిలో పెట్టుకుని యువ క్రికెటర్లు లోకేశ్ రాహుల్, హార్దిక్ పాండ్యలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుడు సికె ఖన్నా పాలకుల కమిటీని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం పాలకుల కమిటీకి లేఖను రాశారు. రాహుల్, హార్దిక్‌లు ఇప్పటికే తమ వ్యాఖ్యలపై పశ్చాతాపంతో కుమిలి పోతున్నారని, భవిష్యత్తు దృష్ట్యా వారిపై విధించిన నిషేధాన్ని ఎత్తి వేయడమే మంచిదని ఖన్నా అభిప్రాయపడ్డారు. హార్దిక్, రాహుల్‌లు వ్యవహరించిన తీరు సరిగా లేదనే విషయాన్ని తాము కూడా అంగీకరిస్తున్నామని, అయితే దీనిపై వారిద్దరూ ఇప్పటికే బేషరతుగా క్షమాపణాలు కోరారని ఖన్నా ఆ లేఖలో వివరించారు. తెలిసి తెలియక వారిద్దరూ పెద్ద పొరపాటే చేశారని, కానీ వారి భవిష్యత్తును పరిగణలోకి తీసుకుని క్షమించడమే మంచిదని సూచించారు. అంతేగాక త్వరలోనే ప్రతిష్టాత్మకమైన వన్డే ప్రపంచకప్ జరుగనుండడం, క్లిష్టమైన కివీస్‌టూర్ నేపథ్యంలో ఇద్దరి సేవలు జట్టుకు చాలా కీలకమన్నారు. దీంతో వీరిపై విధించిన సస్పెన్షన్‌ను సాధ్యమైనంత త్వరగా ఎత్తి వేయాలని ఖన్నా ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.





కీసర స్వామి సన్నిధిలో పివి సింధు

మన తెలంగాణ/కీసర : ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ పతక విజేత పివి సింధు శనివారం కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ఆలయానికి విచ్చేసిన సింధు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సెమీస్‌లో విదర్భ, సౌరాష్ట్ర

నాగ్‌పూర్: రంజీ ట్రోఫీలో విదర్భ, సౌరాష్ట్ర జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. నాగ్‌పూర్ వేదికగా జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఆతిథ్య విదర్భ జట్టు ఇన్నింగ్స్ 115 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్‌ను చిత్తు చేసింది. లక్నోలో జరిగిన మరో క్వార్టర్ ఫైనల్లో సౌరాష్ట్ర ఆరు వికెట్ల తేడాతో ఉత్తరప్రదేశ్‌ను ఓడించింది. కర్ణాటక, కేరళ జట్లు ఇంతకు ముందే సెమీస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విదర్భ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఉత్తరాఖండ్ తొలి ఇన్నింగ్స్‌లో 355 పరుగులు చేసింది. జవాబుగా మొదటి ఇన్నింగ్స్ చేపట్టిన విదర్భ 629 పరుగుల భారీ స్కోరు సాధించింది. సీనియర్ ఆటగాడు వసీం జాఫర్ (206) డబుల్ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు.

ఆదిత్య (102), సంజయ్ (141) సెంచరీలతో తమవంతు పాత్ర పోషించారు. తర్వాత రెండో ఇన్నింగ్స్ చేపట్టిన ఉత్తరాఖండ్ 159 పరుగులకే కుప్పకూలింది. విదర్భ బౌలర్లు ఉమేశ్ యాదవ్, ఆదిత్య సర్వాతె ఐదేసి వికెట్లు తీసి ప్రత్యర్థి ఇన్నింగ్స్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేశారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మరో మ్యాచ్‌లో సౌరాష్ట్ర ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 372 పరుగుల భారీ లక్ష్యాన్ని సౌరాష్ట్ర కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. హార్దిక్ దేశాయ్ (115) సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. వికెట్ కీపర్ పటేల్ (72), షెల్డన్ జాక్సన్ 73 (నాటౌట్), చటేశ్వర్ పుజారా 67 (నాటౌట్) తమవంతు సహకారం అందించారు.





పుణెలో జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ టెన్నిస్ విభాగంలో పతకాలు సాధించిన క్రీడాకారిణిలు



ఖేలో ఇండియాలో భాగంగా జరిగిన ఓ కబడ్డీ మ్యాచ్‌లో హోరాహోరీ

మన తెలంగాణ
హైదరాబాద్
ఆదివారం 20, జనవరి 2019
www.manatelangana.news

విశాల

పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ ఆరోగ్యం పూర్తిగా మెరుగు పడలేదని కోట్‌లఖ్‌పతి జైలులో ఆయనకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ప్రత్యేక మెడికల్ బోర్డు తెలిపింది. ఆయనకు మరిన్ని పరీక్షలు నిర్వహించాల్సి ఉందని పేర్కొంది. షరీఫ్‌కు బుధవారం అన్ని పరీక్షలు నిర్వహించినట్లు కార్డియాలజీ నిపుణుల బృందం తెలిపింది.

మీ నేత ఎవరో చెప్పండి

ప్రతిపక్షాల ర్యాలీపై బిజెపి చురకలు



న్యూఢిల్లీ: కోల్‌కతాలో శనివారం తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ఆధ్వర్యంలో జరిగిన ప్రతిపక్ష ఐక్యతా ర్యాలీని బిజెపి తేలిగ్గా కొట్టి వేస్తూ, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలనుంచి తమకు ఎలాంటి ముప్పు లేదని వ్యాఖ్యానించింది.' నరేంద్ర మోడీ ప్రభుత్వం పని తీరును ప్రజలు చేశారు. ఎన్నికల తర్వాత పూర్తి మెజారిటీతో మేమే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం' అని బిజెపి ప్రతినిధి రాజీవ్ ప్రతాప్ రూడీ ఇక్కడ విలేఖరుల సమావేశంలో అన్నారు. కోల్‌కతా ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ 'వాళ్ల నేత ఎవరు? అది కేవలం మోడీ వ్యతిరేక ప్రయత్నం మాత్రమే. ప్రజలకు వాళ్లేమిటో తెలుసు' అని అన్నారు. బిజెపి తిరుగుబాటు నేత శత్రుఘ్న సిన్హా కోల్‌కతా ర్యాలీకి హాజరవడం గురించి విలేఖరులు ప్రశ్నించగా ఆయన ఒక అవకాశవాది అని రూడీ వ్యాఖ్యానించారు.

శబరిమలలో ఇద్దరు మహిళలు వెనక్కి

శబరిమల: శబరిమలలో అయ్యప్ప దర్శనానికి కొండ ఎక్కేందుకు యత్నించిన 30 ఏళ్లకు పైబడిన ఇద్దరు మహిళలను పోలీసులు శనివారం తిరిగి వెనక్కి పంపారు. ఉదయం 5 గంటలకు కన్నూరుకు చెందిన రేష్మా నిషాంత్, షనీలా సజేష్‌లు నీలకల్ బేస్ క్యాంప్‌కు చేరుకున్నారని పోలీసులు తెలిపారు. 41 రోజుల తపస్సు అనంతరం తాము ఆలయానికి వచ్చినట్లు వారు పేర్కొన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో భద్రతా కారణాలను ముందే తెలిపామన్నారు. వారితోపాటు కలిసి వచ్చిన మరో ఆరుగురిని వెనక్కి పంపినట్లు పోలీసులు తెలిపారు. జనవరి 16న ఆ ఇద్దరు మహిళలు అయ్యప్ప ఆలయంలో పూజలకు యత్నించగా భక్తులు ఆందోళనకు దిగడంతో పోలీససులు వెనక్కి పంపారు.

స్కూళ్లలో సినిమా పాటలు వద్దు!

కర్నాటక ప్రభుత్వం ఆదేశం

బెంగళూరు: కర్నాటక ప్రభుత్వం తీసుకున్న ఓ తాజా నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బెంగళూరులోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తమ పాఠశాల వార్షికోత్సవాలలో సినిమా పాటలపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదని రాష్ట్ర ప్రాథమిక, మాధ్యమిక విద్యా శాఖ ఆదేశించింది. పాఠశాల విద్యార్థులు సినిమా పాటలకు నృత్యాలు చేయడం, వాటిని స్టేజీ మీద పాడటం సబబు కాదని విద్యా శాఖ భావిస్తోంది. అంతకన్నా దేశ చరిత్ర, దేశభక్తి, చారిత్రక వైభవం, సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులను జానపద గీతాలు, నృత్యాలు, నాటకలు, ఇతర కళారూపాల పట్ల ప్రోత్సహించాలని విద్యా శాఖ పాఠశాలలకు ఆదేశాలు జారీచేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త నిబంధన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వర్తించనున్నది.

జకీర్ నాయక్ ఆస్తుల అటాచ్



న్యూఢిల్లీ: వివాదాస్పద ఇస్లాం మత ప్రబోధకుడు జకీర్ నాయక్‌కు చెందిన దాదాపు రూ.16.40 కోట్ల విలువైన స్థిర ఆస్తులను శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అటాచ్ చేసింది. అక్రమ నగదు చలామణి చట్టం (పిఎంఎల్‌ఎ) కింద ముంబయి, పూణెలలో ఆయన పేరుతో నమోదైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తాత్కాలిక ఉత్తర్వుల్లో ఇడి పేర్కొంది. ముంబయిలోని ఫాతిమా హైట్స్, ఆఫియా హైట్స్, భండూప్ ప్రాంతంలో అనామక పేరుతో ప్రాజెక్టు, పూణెలో ఎంగ్రేసియా పేరుతో మరో ప్రాజెక్టును గుర్తించినట్లు తెలిపింది. ప్రస్తుతం మలేషియాలో ఉంటున్న జకీర్‌కు వ్యతిరేకంగా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపింది.

ఫుడ్ ఆర్డర్ చేస్తే ప్లాస్టిక్ వచ్చింది!

ముంబయి: జొమాటో మళ్లీ చిక్కుల్లో పడింది. మొబైల్ యాప్ ద్వారా ఒక రెస్టారెంట్‌లో ఫుడ్ ఆర్డర్ ఇచ్చిన ఒక వ్యక్తికి ఫుడ్ ప్యాకెట్లో ఆహారానికి బదులు ప్లాస్టిక్ ముక్కలు వచ్చాయి. ఈ సంఘటన మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగింది. సచిన్ జాంధారే అనే వ్యక్తి జొమాటో మొబైల్ యాప్ ద్వారా ఫుడ్ ఆర్డర్ ఇచ్చారు. ఆహారం తింటుంటే గట్టిగా ఉందని తన కుమార్తె చెబితే తాను పరిశీలించానని, అయితే అది ఆహారం కాదు.. పెద్ద ప్లాస్టిక్ ముక్క లని తేలిందని అతను చెప్పాడు. వెంటనే ఈ విషయాన్ని ఆహారాన్ని సరఫరా చేసిన రెస్టారెంట్ యజమానికి సచిన్ ఫిర్యాదు చేయగా తమ తప్పేమీ లేదంటూ అతను తప్పించుకునే ప్రయత్నం చేశాడు. జొమాటోకు చెందిన డెలివరీ రైడరే ఈ పని చేసి ఉంటాడని, అతనే దాన్ని మార్చి ఉంటాడని రెస్టారెంట్ యజమాని చెబుతున్నాడు. అంతేకాదు దీనిపై ఆ జొమాటో రైడర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కూడా అతను చెప్పాడు.

పెరిగిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లాభాలు

న్యూఢిల్లీ: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ శనివారం 2018 అక్టోబర్– డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే సంస్థ నికర లాభం 20.31 శాతం పెరిగినట్లు తెలిపింది. గత త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం రూ. 5585.85 కోట్లు వచ్చినట్లు తెలిపింది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 4642.60 కోట్ల లాభం వచ్చిందని తెలిపింది. ఈ సారి నికర వడ్డీ ఆదాయం పెరగడంతో లాభాలు పెరిగాయని తెలిపింది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం రూ.10,314 కోట్లుగా నమోదు కాగా, ఈ సారి 21.9 శాతం పెరిగి రూ. 12,576.75 కోట్లుగా నమోదయినట్లు బ్యాంక్ తెలిపింది. ఇతర ఆదాయం సైతం 27.2 శాతం పెరిగి రూ.4921 కోట్లుగా ఉందని తెలిపింది.

ఇంధన పైప్‌లైన్‌లో పేలుడు, 21 మంది మృతి

మెక్సికోసిటీ: మెక్సికోలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఇంధన పైప్ లైన్ పేలి 21 మంది మృతి చెందారు. 71 మందికి పైగా గాయపడారని అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి హిండల్గో రాష్ట్రంలోని త్లాహులిల్ ప్రాంతంలో పైప్‌లైన్ నుంచి లీకైన గ్యాసోలిన్‌ను క్యాన్లు, బకెట్లలో స్థానికులు అక్రమంగా తీసుకెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది. బాధితుల హాహాకారాలు, సహాయం కోసం అరుపుల దృశ్యాలు ఘటనా అనంతరం తీసిన వీడియోలో కనిపించాయి. ఇటీవల ఇంధన చోరీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండగా ఈ విషాదం చోటు చేసుకుంది. మెక్సికో అధ్యక్షుడు అండ్రెస్ మన్యూయెల్ లోపెజ్ ఒబ్రాడర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. అంతకు ముందు ఆయన మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలుపుతూ ట్వీట్ చేశారు.



కోల్‌కతాలో ర్యాలీ అనంతరం తన నివాసంలో వివిధ పార్టీల నేతలకు స్వయంగా వడ్డిస్తున్న పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ



మోడీ హఠావో

- మోడీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యం
- నినదించిన ప్రతిపక్ష నేతలు
- కేంద్రంలో ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- బెంగాల్‌లో మీ ఆటలు సాగవని గర్జించిన మమత
- కోల్‌కతా ర్యాలీకి హాజరయిన డజనుకుపైగా విపక్ష నేతలు, బిజెపి ఎంపి శత్రుఘ్న సిన్హా, యశ్వంత్, అరుణ్ శౌరి
- ర్యాలీ విజయవంతం కావాలంటూ సందేశం పంపిన సోనియా



కోల్‌కతా: దేశ ప్రజలు కోరుకున్నందునే విపక్షాలన్నీ ఒక్కటయ్యాయని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. సమష్టి నాయకత్వం ప్రస్తుత తరుణంలో దేశానికి అవసరమని అన్నారు. విపక్షాల ఐక్యతను చూసి బిజెపి బెంబేలెత్తుతోందని, కేంద్ర ప్రభుత్వం ఇక రోజులు లెక్క పెట్టుకోవచ్చని మమత గర్జించారు. టిఎంసి ఆధ్వర్యంలో శనివారం ఇక్కడి బ్రిగేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన బ్రహ్మాండమైన ర్యాలీలో చివర్లో ప్రసంగించిన మమత మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చారిత్రక అనివార్యత దృష్ట్యా కోల్‌కతాలో తామంతా సమావేశమైనామన్నారు.' విపక్ష నేత ఎవరని మీరు ప్రశ్నిస్తున్నారు. వేదికపై చాలా మంది నేతలున్నారు. మీకు కనిపించడం లేదా? మీ పార్టీలా కాదు.. మాకు చాలా మంది నేతలున్నారు' అని బిజెపినుద్దేశించి అన్నారు. కూటమిలో ప్రతి ఒక్కరూ కింగ్‌లేనని అన్నారు. మోడీ ప్రభుత్వంలో 'అచ్ఛేదిన్' ఎండమావే అయిందన్నారు. మంచి రోజులు ఎక్కడొచ్చాయని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్‌లో బిజెపి ఆటలిక సాగవని స్పష్టం చేశారు. బిజెపికి విపక్ష నేతలంటే గౌరవంలేదని, తమ మాట వినని నేతలను వేధించడమే వారి పనని అన్నారు. కేజ్రీవాల్, చంద్రబాబు, అఖిలేష్, మాయావతి ఇలా ఎంతో మంది నేతలను వేధించిన చరిత్ర వారిదన్నారు. ఆ పార్టీ విభజన రాజకీయాలను దేశప్రజలు ఇక ఎంతమాత్రం నమ్మరని అన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతతత్వ విధానాలతో ఆ పార్టీ ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి పశ్చిమ బెంగాల్‌లో రెండు సీట్లు వచ్చాయని ఈ సారి అవి కూడా రావని అన్నారు. రాబోయే రోజుల్లో టిఎంసి ఎలాంటి ర్యాలీలు నిర్వహిస్తుందో వేచి చూడండని సవాలు విసిరారు. 'యుపిలో మీరు బిజెపిని మట్టి కరిపించండి, పశ్చిమ బెంగాల్‌లో మేము ఆ పని చేస్తాం' అని సమాజ్‌వాదీ నేత అఖిలేష్ యాదవ్‌నుద్దేశించి అన్నారు.

కాగా, ఈ మెగా ర్యాలీలో దేశం నలుమూలలనుంచి వచ్చిన డజనుకు పైగా విపక్షాలకు చెందిన దాదాపు 20 మంది నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఆ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ర్యాలీకి రాకపోయినప్పటికీ పార్టీ తరపున సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే, అభిషేక్ మను సింఘ్వీలు పాల్గొన్నారు. ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియా పంపిన సందేశాన్ని ఖర్గే చదివి వినిపించారు. బిఎస్‌పి అధినేత్రి మాయావతి కూడా ర్యాలీకి దూరంగా ఉన్నప్పటికీ ఆమె తరపున పార్టీ సీనియర్ నేత సతీశ్ చంద్ర మిశ్రా ర్యాలీలో పాల్గొన్నారు. మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ. ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, సోషలిస్టు నాయకుడు శరద్‌యాదవ్, ఆర్‌జెడి తరపున తేజశ్వి యాదవ్, మాజీ కేంద్ర మంత్రులు యశ్వంత్ సిన్హా, అరుణ్‌శౌరీ, బిజెపి అసంతృప్త నేత శత్రుఘ్నసిన్హాలతో పాటుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి కుమారస్వామి తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. కోల్‌కతా ర్యాలీ విజయవంతమైన దృ ష్ట్యా మేలో జరిగే లోక్‌సభ ఎన్నికలలోగా మరిన్ని ఐక్యతా ర్యాలీలను నిర్వహిం చాలని కూడా ర్యాలీ అనంతరం సమావేశమైన నేతలు నిర్ణయించారు. త్వరలోనే ఢిల్లీ, ఎపిలోని అమరావతిలో ఇలాంటి ర్యాలీలు నిర్వహిస్తారు.

విభేదాలను పక్కన పెట్టి బిజెపిపై పోరాడాలి : దేవెగౌడ

సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్నందును విపక్షాలు తమ విభేదాలను మరిచి బిజెపిపై సంఘటితంగా పోరాడడానికి ఒక్కటి కావాలని మాజీ ప్రధాని, జెడి (ఎస్) అధినేత హెచ్‌డి దేవెగౌడ పిలుపునిచ్చారు. బిజెపి ఓ వైపు అవినీతిని అంతం చేయడం గురించి మాట్లాడుతూ మరో వైపు తమ రాష్ట్రంలో ఎమ్మెల్యేల కొనుగోలుకు బేరసారాలు సాగిస్తోందని కర్నాటక ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి ఆరోపించారు.

పాక్ చేయలేనిది మోడీ, షాలు చేశారు: కేజ్రీవాల్

బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే దేశం ముక్కలు చెక్కలవుతుందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఘాటుగా విమర్శించారు. 'భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి ఈ 70 ఏళ్లలో పాక్ చేయలేని పనిని అయిదేళ్లలోనే మోడీ, షాలు చేశారు. వారు ఒక మత వర్గం వారిని మరో మత వర్గంగా మార్చివేశారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని ముక్కలు చేస్తారు. అందుకే బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి విభజన రాజకీయాలనుంచి దేశాన్ని రక్షించండి' అని ఆయన అన్నారు. బిజెపి దేశాన్ని విభజించాలని కోరుకుంటుంటే ప్రతిపక్షాలుగా తామంతా ఏకం చేయాలని అనుకుంటున్నామని తెలుగుదేశం పార్టీ అధినేత, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బెంగాలీలో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. స్వాతంత్ర్య సంగ్రామానికి పశ్చిమ బెంగాల్ దశ, దిశను చూపించిందన్నారు. విపక్షాల ఐక్యతకు గొప్ప వేదికను అందించారంటూ తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీని అభినందించారు. మతవాద పోకడలనుంచి దేశాన్ని కాపాడడానికి సాగుతున్న పోరాటమిదని డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ అన్నారు. రానున్న ఎన్నికల కోసం తాము ఈ దేశ ప్రజలతో పొత్తులు పెట్టుకుంటుంటే నరేంద్ర మోడీ సిబిఐ, ఇడిలాంటి సంస్థలతో పొత్తులు పెట్టుకుంటున్నారని యుపి మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు. ప్రధాని పదవికి ప్రతిపక్షాల్లో చాలా మంది పోటీ దారులున్నారని బిజెపి నేతలు అంటున్నారని, అయితే ఎవరు ప్రధాని కావాలో ప్రజలే నిర్ణయిస్తారని తాము అంటున్నామని ఆయన అన్నారు. దళిత వ్యతిరేక, మైనారిటీ వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రక్రియ యుపిలో ఎస్‌పి–బిఎస్‌పి పొత్తుతో మొదలయిందని మాయావతి ప్రతినిధిగా ర్యాలీలో ప్రసంగించిన బిఎస్‌పి సీనియర్ నాయకుడు పతీశ్ చంద్ర మిశ్రా అన్నారు. దేశాన్ని ఛిన్నాభిన్నం చేసి పాలించాలనేది బిజెపి వ్యూహంగా కనిపిస్తోందని కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా అన్నారు. కేంద్ర మాజీ మంత్రి అరుణ్ శౌరీ మాట్లాడుతూ బిజెపి ఒంటెద్దు పోకడలకు పెద్ద నోట్ల రద్దే నిదర్శనమన్నారు.

ఇవిఎంలు చోర్ మిషన్లు: ఫరూక్ అబ్దుల్లా

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఇవిఎంలు) చోర్ మిషన్లని, ఎన్నికలు సజావుగా సాగాలంటే తిరిగి బ్యాలెట్ విధానం రావలసిన అగత్యం ఉందని నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలను కులం, మతం అధారంగా విభజించి పాలిస్తోందని ఆరోపించారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని లోక్‌జనశక్తి పార్టీ అధ్యక్షుడు శరద్ యాదవ్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడితే తామంతా దొంగలకు వ్యతిరేకంగా పోరాడుతున్నామని గుజరాత్ పాటిదార్ల ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్ అన్నారు. దేశం తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని , నాలుగున్నరేళ్ల మోడీ పాలనలో పేదలు, మైనార్టీలు, దళితులు దోపిడీకి గురవుతున్నారని అదే రాష్ట్రానికి చెందిన దళిత నాయకుడు జిగ్నేశ్ మేవానీ అన్నారు.

సోనియా సందేశాన్ని వినిపించిన ఖర్గే

గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఈ ఉద్యోగాలు ఎక్కడికి పోయాయని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. విపక్షాల ర్యాలీలో యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సందేశాన్ని ఆయన చదివి వినిపించారు. దేశ వ్యవసాయ రంగంలో సంక్షోభం పెరుగుతోందని, యువత, నిరుద్యోగుల్లో నిస్పృహ నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆర్థికంగా దేశ ప్రజలు చితికి పోయారని, సమాజంలో విద్వేష పూరితం వాతావరణం నెలకొందన్నారు. లౌకిక స్ఫూర్తిని కాపాడుకుంటూ మతతత్వ శక్తులను తరిమి కొట్టాల్సిన తరుణం ఆసన్నమైవదన్నారు.

వివరణ ఇస్తారా? దొంగనిపించుకుంటారా? : శత్రుఘ్న సిన్హా

విపక్షాల ఐక్యతా ర్యాలీలో ప్రసంగించిన బిజెపి అసమ్మతి నాయకుడు శత్రుఘ్న సిన్హా ప్రధాని మోడీపై తన విమర్శనాస్త్రాలను కొనసాగించారు. రాఫెల్ ఒప్పందంపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చేంత వరకు ప్రధాని మోడీని ప్రజలు దొంగ అని అంటూనే ఉంటారన్నారు.126 జెట్ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసి కేవలం 36 విమానాల కొనుగోలుకు ఎందుకు ఒప్పందం కుదుర్చుకున్నారో ప్రధాని వివరణ ఇవ్వాలన్నారు. కొత్త డీల్‌లో 41 శాతం ధర పెంచినట్లు హిందూ పత్రికలో వచ్చిన కథనాన్ని ఆయన ప్రస్తావించారు.

ఎల్‌అండ్‌టి బైబ్యాక్‌కు సెబి బ్రేక్

ముంబయి: ఇంజనీరింగ్ దిగ్గజం ఎల్‌అండ్‌టికి సెబిలో చుక్కెదురైంది. రూ.9000 కోట్ల విలువైన షేర్లను బైబ్యాక్ చేయాలన్న ఎల్‌అండ్‌టి నిర్ణయానికి అనుమతిచ్చేందుకు సెబి నిరాకరించింది. ఈ విషయాన్ని ఎల్‌అండ్‌టి స్టాక్ ఎక్స్‌చేంజికి ఇచ్చిన సమాచారంలో తెలియజేసింది. బైబ్యాక్ ఆఫర్ సెబి, కంపెనీ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా లేకపోవడమే దీనికి కారణమని అధికారులు అంటున్నారు. ఎల్‌అండ్‌టి మొత్తం 6.1 కోట్ల షేర్లను బైబ్యాక్ చేయాలనుకుంది. ఒక్కో షేర్‌కు రూ.1475 చెల్లించాలని నిర్ణయించింది. ఈ లెక్కన బైబ్యాక్ విలువ రూ.9000 కోట్లుగా లెక్క కట్టింది. అక్టోబర్ 15 నాటికి కంపెనీ షేర్లు కలిగి ఉన్న వారు ఈ బైబ్యాక్‌కు అర్హులని పేర్కొంది. కానీ ఇప్పుడు సెబి కంపెనీ నిర్ణయానికి బ్రేకులు వేసింది.

జార్జి బుష్ షట్‌డౌన్ పిజ్జాలు

వాషింగ్టన్ : అమెరికాలో సగటు షట్‌డౌన్ ఘాటు పిజ్జాలతో వెల్లడైంది. షట్‌డౌన్‌తో జీతాలు అందకుండా పోయినా సేవలు అందిస్తున్న తమ భద్రతా సిబ్బందికి మాజీ అధ్యక్షులు జార్జి బుష్ పిజ్జాలు అందించారు. షట్‌డౌన్‌తో వేతనాలు అందకపోయినా ఈ సీక్రెట్ సర్వీస్ వారు విధులు నిర్వర్తిస్తున్నారని, ఇది తనను కదిలించిందని జూనియర్ బుష్ తెలిపారు. తన నివాసం వద్ద ఉండే భద్రతా సిబ్బందికి బుష్ పిజ్జాల కవర్లు అందించారు. దీనికి సంబంధించిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో తళుక్కుమన్నాయి. తాను భార్య లౌరాతో కలిసి సిబ్బందికి పిజ్జాలు ఇచ్చినట్లు ఇంత కంటే తాము ఈ దశలో ఏమి చేయగలమని కామెంట్ చేశారు. తమ వద్ద ఉండే సీక్రెట్ సర్వీసెస్ వారు దేశంలోని వేలాది మంది ఉద్యోగులు షట్‌డౌన్ దెబ్బతో జీతాలు దక్కకపోయినా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇది నిజంగా చాలా గ్రేట్ అయితే ఇదే సమయంలో పరిస్థితి తీవ్రత పిటిగా అన్పిస్తోందన్నారు. దేశం కోసం వేలాది మంది దమ్మిడి రాకపోయినా కర్తవ్య పాలనలో ఉన్నారు. ఇప్పటికైనా మన నేతలలో చలనం రావల్సి ఉంది. వారు రాజకీయాలను పక్కకు పెట్టి కలిసికట్టుగా వ్యవహరించి ఈ షట్‌డౌన్ నివారణకు చర్యలు తీసుకోవల్సి ఉందని ఈ మాజీ అధ్యక్షులు సూచించారు. జార్జి బుష్ ఫ్లోరిడాలోని తమ నివాసంలో సిబ్బందికి ఆత్మీయంగా పిజ్జాలు వరుసగా అందిస్తున్న దృశ్యాలను నెట్‌లో పెట్టినట్లు బుష్ అధికార ప్రతినిధి ఫ్రెడ్డీ ఫోర్డు తెలిపారు. అమెరికా చరిత్రలో అత్యంత సుదీర్ఘ స్థాయి షట్‌డౌన్ ఇప్పుడు కొనసాగుతోంది. మెక్సికో వాల్ నిర్మాణ వివాదం దేశాన్ని సంక్షోభపు దిశకు నెట్టింది.



అది ప్రజా వ్యతిరేక కూటమి

- లూటీని అడ్డుకున్నందుకే అంతా ఏకమవుతున్నారు
- బెంగాల్‌లో బిజెపికున్నది ఒక్క ఎంఎల్‌ఎనే.. ఎందుకంత భయం?
- కోల్‌కతాలో విపక్షాల ఐక్యతా ర్యాలీపై నిప్పులు చెరిగిన మోడీ



సిల్వస్సా: విపక్షాల ప్రతిపాద మహాకూటమిపై ప్రధాని నరేంద్ర మోడీ నిప్పులు చెరిగారు. లూటీ చేసేవాళ్లను ఎవరెవరినైతే అడ్డుకున్నానో వాళ్లంతా కలిసి ఏర్పాటు చేస్తున్నదే మహాకూటమి అన్నారు. అది మోడీకి వ్యతిరేకంగా నిర్మితమవుతున్నది కాదని, ప్రజలకు వ్యతిరేకంగా తయారవుతున్నది అని దుయ్యబట్టారు. శనివారంనాడు దాద్రా నాగర్ హవేలీలోని సిల్వస్సాలో వైద్య కళాశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. కోల్‌కతాలో జరుగుతున్న ప్రతిపక్షాల ర్యాలీపైనే ప్రధానంగా తన విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. పశ్చిమ బెంగాల్‌లో బిజెపికి ఉన్నది ఒక్క ఎంఎల్‌ఎ మాత్రమేనని, ఆ ఒక్కరిని చూసి ఆమె ఎందుకంత జంకుతున్నారో అర్థం కావడంలేదని సిఎం మమతా బెనర్జీని ఉద్దేశించి మోడీ వ్యాఖ్యానించారు. ఒక్కడు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. వచ్చే ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బిజెపి ఎక్కడ అధికారాన్ని చేజిక్కించుకుంటుందోనన్న భయంతో ప్రతిపక్షాలన్నీ కట్టకట్టుకుని మమతా బెనర్జీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్‌కు కాపుకాస్తున్నాయన్నారు. కొందరి అవినీతిని అడ్డుకుంటున్నందుకు అలాంటి వాళ్లకు తనపై కోపంగా ఉన్నారని, ఇప్పుడే వాళ్లంతా ఒక్కచోట చేరుతున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులకు, తనకు మధ్య తేడా ఏమిటంటే వారు(ప్రతిపక్షాలు) స్వీయ రక్షణ కోసం తంటాలు పడుతున్నారని, తాను మాత్రం తన సమయమంతా దేశ ప్రయోజనాల కోసం పాటుపడుతున్నానని మోడీ చెప్పుకొచ్చారు."ఈ మహా కూటమి నాకు మాత్రమే వ్యతిరేకం కాదు..యావత్ దేశ ప్రజలకు కూడా. అందరూ ఇంకా చేతులు కలపక ముందే అధికారంలో ఎవరి వాటా ఎంతో అప్పుడే బేరాలు కుదుర్చుకుంటున్నారు" అంటూ మోడీ ఎద్దేవా చేశారు. ఎన్నికలప్పుడు వివిధ పార్టీల నేతలను హతమార్చుతున్నవారు ఇప్పుడు అదే చోట ప్రజాస్వామ్యం గురించ వల్లె వేస్తున్నారని మండిపడ్డారు.

తల్లిని కలిసిన ప్రధాని

సూరత్: మూడు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ శనివారం గాంధీనగర్‌లో తన తల్లి హీరాబెన్ మోడీని కలుసుకున్నారు. సాధారణంగా తన జన్మదినం నాడు తల్లిని కలిసి ఆశీస్సులు అందుకునే నరేంద్ర మోడీ ఈసారి వైబ్రెంట్ గుజరాత్ సదస్సు కోసం సూరత్ వచ్చిన సందర్భంగా ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లే ముందు తన తల్లిని కలుసుకున్నారు. తల్లికి పాదాభివందనం చేసిన మోడీ ఆమె ఆశీస్సులు అందుకున్నారు.

అనుమతి లేకుండా కన్హయ్య బృందంపై చార్జిషీటా?!

ఢిల్లీ పోలీసులపై కోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: న్యాయ శాఖ అనుమతి లేకుండా జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం (జెఎన్‌యుఎస్‌యు) మాజీ అధ్యక్షుడు కన్హయ్య కుమార్, మరో తొమ్మిది మంది ఇతరులపై దేశ ద్రోహం కేసుకు సంబంధించి చార్జిషీట్ దాఖలు చేసినందుకు ఢిల్లీ పోలీసులను ఢిల్లీకి చెందిన కోర్టు ఒకటి శనివారం తీవ్రంగా మందలించింది. న్యాయ శాఖ అనుమతి లేకుండా చార్జిషీట్ ఎలా దాఖలు చేస్తారని ఢిల్లీ పోలీసులను న్యాయస్థానం ప్రశ్నించింది. అయితే, న్యాయ శాఖ నుంచి అనుమతి పొందడానికి తమకు 10 రోజులు వ్యవధి కావాలని ఢిల్లీ పోలీసులు కోరడంతో కేసు విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి కోర్టు ఖరారు చేసింది. దాదాపు మూడేళ్ల క్రితం కన్హయ కుమార్, మరి కొందరు భారతదేశ వ్యతిరేక నినాదాలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై ఈ నెల 14న ఢిల్లీ పోలీసులు వారిపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. 2016 ఫిబ్రవరిలో యూనివర్సిటీ క్యాంపస్‌లో ఒక ఊరేగింపు నిర్వహిస్తూ కన్హయ కుమార్ మరి కొందరితో కలసి దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి దేశద్రోహానికి పాల్పడ్డాడని పోలీసులు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించి 1200 పేజీల చార్జిషీట్‌ను మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కు సమర్పించారు.

Printed and Published by **Tumu Mohan Rao** on behalf of Moveon Media Private Limited, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037 Medchel-Malkajgiri District, TELANGANA and Published from H.No.1-1-60/7A, 4th floor Beacon towers, street no.13, Jawaharnagar, near RTC X Roads Hyderabad-500020 Telangana state, Editor : **Anjaiah Polisetty**, RNI No. TELTEL/2012/42234. Email Id. editor@manatelangana.org. Phone No.040-27655666